

"పుట్టుకతోనో... ప్రమాదంలోనో అవయవాలు కోల్పోయినందుకు దిగులు పడొద్దు. ఆత్మస్థైర్యం ఉంటే ఏదైనా సాధించొచ్చు." ఈ సందేశాన్ని నలుమూలల చాటిచెప్పేందుకు వీరు సంసిద్ధులయ్యారు. సరిహద్దు భద్రతాదళాల్లో పనిచేస్తూ విధి నిర్వహణలో కాళ్లు, చేతులు కోల్పోయిన వీరు మెహతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు నుంచి తిరుపతికి 'ఇన్ఫినిటీ సైకిల్ రైడ్' పేరుతో సైకిల్ యాత్ర చేపట్టారు. కృత్రిమ కాళ్లతో రోజుకు 30 కిలోమీటర్లు సైకిల్ తొక్కుతూ శనివారం కావలికి చేరుకున్నారు. ఆ వివరాలు

9 లో..

దివ్యాంగులం అయితేనేం...


హైదరాబాద్ నుంచి తిరుపతి దాకా సైకిల్ యాత్ర

మరణించినా చిరంజీవులుగా..

- అవయవదానమే... ప్రాణదానం
- ఇప్పటికే 17 మంది స్ఫూర్తిదాతలుగా
- జిల్లాలో పెరుగుతున్న చైతన్యం
- ముందుకొస్తున్న దాతలు
- కిడ్నీల మార్పిడిలో జిల్లా అగ్రస్థానం

8

• నేడు అవయవదాన దినోత్సవం



ఆంధ్రజ్యోతి

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


andhrajyothy.com

• ఆదివారం 13 ఆగస్టు 2017 | 16 పేజీలు

దృఢంగా అనుకుంటే

ఏదైనా సాధ్యమే!

CELEBRITY



"మనిషి ఏదనుకున్నా.. కచ్చితంగా సాధించగలడు. అయితే అనుకునేది మనసుతో అనుకోవాలి.. ఎంత బలంగా మన కోరిక మనసులో నాటుకుంటుందో.. అదేస్థాయిలో సత్ఫలితాలు అందుకోవచ్చు.. విజయం కోసం అందరం కలలు కంటాం. కానీ చాలా కొద్దిమంది మాత్రమే విజయం కోసం తపిస్తారు.. అలా తపించిన వారే విజేతలవుతారు.. ఇందుకు నేనే ప్రత్యక్ష ఉదాహరణ.." అని ఆత్మకూరు ఆర్డీవో తిప్పారెడ్డి బాపిరెడ్డి అన్నారు. తహసీల్దారు, ఆర్డీవోగా రైతుల సమస్యల పరిష్కారంలో ఎనలేని సంతృప్తి పొందానంటున్న ఆయన విధుల్లో నికచ్చిగా ఉంటానంటున్నారు. ప్రజలను తిప్పుకోవడం, వేధించడం వృత్తిధర్మం కాదనీ, ఏ సమయంలోనైనా తనను కలిసి సమస్యలు విన్నవించుకోవచ్చని చెప్పారు. ఈ వారం 'సెలబ్రిటీ' అయిన బాపిరెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

- కష్టాన్ని ఇష్టపడితే.. అభీష్టం సిద్ధిస్తుంది!
- ఆత్మవిశ్వాసమే ఆశావహుల ఆభరణం
- ప్రజాసేవ చేయాలన్న కన్నవారి ఆశ నెరవేర్చా
- ఇప్పటిదాకా 12 అవార్డులు అందుకున్నా
- విధుల్లో నిక్కచ్చిగా ఉంటా..
- ప్రజలను తిప్పుకోవడం వృత్తిధర్మం కాదు!
- ఆత్మకూరు ఆర్డీవో బాపిరెడ్డి

2 లో..



పుష్పాభిషేకం

పెంచలకోనలో లక్ష్మీనృసింహుడికి వేడుకగా పుష్పయాగం జరిగింది. శనివారం స్వామి, అమ్మవార్లకు లక్ష తులసీ దళార్చన, లక్ష కుంకుమార్చన, విశేష పూజలు జరిగాయి. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ఉత్సర్లను అభిషేకించారు.

బుకీల నుంచి కీలక సమాచారం

• నేతల జాబితా సిద్ధం

16

నాడి పట్టాల్సిన చేతులతోనే..!

ఆ వైద్యుడి.. రూటే సపరేటు

మహిళల పట్ల అసభ్యకర ప్రవర్తన

ఆది నుంచి వివాదాస్పదంగా ఠాగూర్

గర్భిణిపై అత్యాచారయత్నం

బాధితురాలి ఫిర్యాదుతో అరెస్టు

- వివరాలు 6లో

అవినీతి నిరోధానికి ఆధునిక సాంకేతికత!

లంచగొండులపై ఉక్కుపాదం

అక్రమాస్తులు ప్రభుత్వానికి స్వాధీనం

డిసెంబరు కల్లా కొత్త భవనం

ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఠాకూర్



7



ఇష్టానికి వీల్లేదు..

- ఉచిత ఇసుకపై స్పష్టమైన ఆదేశాలు
- ప్రాంతాన్ని బట్టి ధర నిర్ణయం
- నిల్వ చేసినా, అధిక రేటుకు విక్రయించినా కేసులే
- సరిహద్దులు దాటిస్తే కఠిన చర్యలు
- రూ.2లక్షల జరిమానా, రెండేళ్ల జైలు
- పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో కమిటీ
- మండల స్థాయిలోనూ నిఘా

14

సెలబ్రిటీ

ఏదైనా సాధ్యమే!

మనసులో దృఢంగా అనుకుంటే

- ఆత్మవిశ్వాసమే ఆశావాహుల ఆభరణం
- ప్రజాసేవ చేయాలన్న కన్నవారి ఆశ నెరవేర్చా
- ఆత్మకూరు ఆర్డీవో బాపిరెడ్డి

"ప్రజలకు సేవ చేయాలన్న నా చిన్ననాటి ఆకాంక్షే నా ఉన్నతికి ఎంతో దోహదపడింది. అమ్మానాన్న కోరిక తీర్చేందుకు ఎంతగానో శ్రమించా. డిగ్రీ పూర్తయ్యే అవకముందే సివిల్ సర్వీస్ పరీక్షల్లో విజయం సాధించాలని కలలుగన్నా. సివిల్స్ పరీక్షల్లో ఏముంటుందో కూడా తెలియదు. ఎట్టకేలకు డిగ్రీ పూర్తయింది. ఇక నాకు మెరుపులాంటి ఒక ఆలోచన తట్టింది. పీజీ పూర్తి చేస్తే ఉన్నత చదువు అందిపుచ్చుకోవడంతో పాటు గ్రూప్-1 పరీక్షల తీరుతెన్నులు తెలుస్తాయని ఆ దిశగా దృష్టి సారించా. ఎట్టకేలకు పూర్తి చేసి కాంపిటేటివ్ పరీక్షకు సిద్ధమయ్యా. ప్రజలకు సేవ చేయాలనే నా ఆకాంక్షలో భాగంగా మొదటిసారిగా డిప్యూటీ తహసీల్దార్‌నయ్యా. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ అంచెలంచెలుగా ఆర్డీవో స్థాయికి ఎదిగా. ప్రజలకు సేవ చేయాలనే నా చిన్ననాటి ఆకాంక్షను, నా తల్లిదండ్రుల కోరికను తీర్చుకున్నాను. ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంది. నా చిన్ననాటి రోజులు ఇప్పటికీ మరువలేనివి.

- ఆత్మకూరు



ఏపీ లోకాయుక్త జస్టిస్ సుభాష్‌రెడ్డి నుంచి ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు అందుకుంటూ..

● విద్యాభ్యాసం..

నా విద్యాభ్యాసం మొదట మిషనరీ స్కూల్‌లో ప్రారంభమైంది. ఇంటర్ విద్య గుంటూరు హిందూకాలేజిలో చదివాను. మొదటి నుంచి మిషనరీ స్కూల్‌లో చదవడం వల్ల ప్రశాంత వాతావరణంలో విద్య కొనసాగింది. ప్రజాసేవ చేయాలన్న ఆకాంక్ష ఆ వాతావరణంలో మరింత పునికిపుచ్చుకున్నా. అనంతరం డిగ్రీ (బీఏ) అదే కాలేజీలో (1987) పూర్తి చేశా. తదనంతరం నాగార్జున యూనివర్సిటీలో ఎంఏ చదివాను. 1994లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాను.

● తల్లిదండ్రుల కోర్కె నెరవేర్చా..

ఉన్నత చదువులు చదివి... ప్రజలకు సేవ చేసే ఉద్యోగం చేయాలన్న నా తల్లిదండ్రుల కోర్కె నెరవేర్చా. 1995లో డిప్యూటీ తహసీల్దారుగా గుంటూరు జిల్లా నకిరేకల్లులో మొదటిసారి బాధ్యతలు చేపట్టా. ఆ తర్వాత సత్తెనపల్లి, పత్తిపాడు, నరసారావుపేట, గుంటూరు, ఒంగోలులో తహసీల్దారుగా పని చేశాను.

● కందుకూరు ఆర్డీవోగా..

2011-12లో పదోన్నతిపై కందుకూరులో ఆర్డీవోగా నియమితులయ్యాను. 2014-15లో ఒంగోలులో మైక్రోఇరిగేషన్ పీడీగా పని చేయడంతో పాటు 2015-17లో ఒంగోల్ జడ్పీ సీఈవోగా విధులు నిర్వహించాను. ఈ తర్వాత ఈ ఏడాది మే 20వ తేదీన ఆత్మకూరు ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టాను.

కుటుంబ నేపథ్యం..

మాది గుంటూరు జిల్లా ఫిరంగపురం మండలంలోని రేపూడి గ్రామం. నాన్న టి.లక్ష్మీరెడ్డి, అమ్మ వెంకటరమణమ్మలకు తొలి సంతానం నేను. నాకు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఎంఏ పూర్తయిన తర్వాత రెండేళ్లపాటు ఒంగోలులోని మాగంటి జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశా. 1992లో ప్రకాశం జిల్లా కె.ఉప్పలపాడుకు చెందిన సుధాతో నా వివాహమైంది. మా కుమార్తె మౌనిక యుఎస్ఏలో ఎంఎస్ చదువుతోంది. కుమారుడు శ్రీనివాస్ డిగ్రీ పూర్తి చేసి ఢిల్లీలో సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడు.

● బాల్య స్మృతులు

నా చదువు మిషనరీ స్కూల్‌లో ప్రారంభం కావడంతో ఇతరులకు సేవ చేయాలనే సేవాగుణం ఏర్పడింది. వేసవి సెలవులు వస్తే బంధువుల ఇళ్లకు వెళ్లడం, అక్కడ కుటుంబసభ్యయలందరితో కలిసి సంతోషంగా గడపడం, స్నేహితులతో ఆడిన ఆటలు మరువలేనివి. బాల్య స్మృతులు ఎప్పుడు నెమరేసుకున్న తియ్యని అనుభూతులే.



భార్య, ఇద్దరు పిల్లలతో బాపిరెడ్డి

● అందుకున్న అవార్డులు

ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 12 అవార్డులు అందుకున్నా. 1985లో ఉత్తమ డిప్యూటీ తహసీల్దారుగా మొదటి అవార్డును అందుకున్నది మొదలు ప్రతి ఏడాది ఒక ఉత్తమ అవార్డును అందుకుంటూనే ఉన్నా. 2015లో ఉత్తమ ఎన్నికల అధికారిగా గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నాను. ఏపీ లోకాయుక్తా జస్టిస్ సుభాష్‌రెడ్డి చేతుల మీదుగా మరోసారి ఉత్తమ ఎన్నికల అధికారి అవార్డును తీసుకున్నాను.



● రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఎనలేని తృప్తి

తహసీల్దారుగా, ఆర్డీవోగా రైతుల సమస్యల పరిష్కారంలో ఎనలేని సంతృప్తి పొందాను. కింది స్థాయిలో ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలను ప్రత్యక్షంగా పరిశీలించి వాస్తవాలు ఉంటే ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవడం నా అభిమతం. ఉద్యోగపరంగా నికచ్చిగా ఉంటాను. ప్రజలను తిప్పుకోవడం, వేధించడం వృత్తిధర్మం కాదు. ప్రజల వినతులను పరిశీలించి చేయదగిన పని అయితే వెంటనే చేసి పంపుతాను. ఎవరైనా ఏ సమయంలోనైనా నన్ను కలిసి సమస్యలు విన్నవించుకోవచ్చు. రెవెన్యూలో అవినీతి ప్రక్షాళనకు నావంతు పాత్ర పోషిస్తున్నాను. పుస్తకాలు చదవడం, ప్రజలకు సేవ చేయడం, కుటుంబాన్ని సంతోషంగా ఉంచడమంటే నాకెంతో ఇష్టం."

ఉద్యోగ వర్గం

ఏకీకృత సర్వీసు రూల్స్‌లో కలపరాదు

● మున్సిపల్ టీచర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు సురేష్‌బాబు



"మున్సిపల్ ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసు రూల్స్‌లో భాగస్వామ్యులను చేయడం తగదు. జడ్పీ పాఠశాలల ఉపాధ్యాయులు లబ్ధి పొందేందుకే జడ్పీ ఉపాధ్యాయ సంఘాలు మున్సిపల్ ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసు రూల్స్‌లో భాగస్వామ్యులను చేయాలని కోరుతున్నాయి. ఇది అమలైతే మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారు. నగర ప్రాంతాల నుంచి అడవి ప్రాంతాలకు ఉపాధ్యాయులు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. దీనికి అంగీకరించేది లేదు."

- నెల్లూరు (క్యాంపస్)

ఆధ్యాత్మికం

యేసుక్రీస్తు గొప్ప ఆజ్ఞ అదే....

● పాస్టర్ రెవ. డేవిడ్‌రాజు



"అందరినీ రక్షించాలన్న లక్ష్యంతో దేవుని సేవచేయాలి. యేసుక్రీస్తు ఈ లోకానికి ఇచ్చిన గొప్ప ఆజ్ఞ ఇదే. చిరుప్రాయం నుంచే దైవ ప్రేరణతో సేవకు అంకితమైన పలువురు ఆ దిశగానే పయనిస్తున్నారు. యేసు క్రీస్తు ఇచ్చిన గొప్ప ఆజ్ఞను పాటించేలా "నేను మీకు ఏఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:20) అనే మూల సూత్రంతో పనిచేయాలి. లోకంలో ఎవరూ నశించిపోకుండా ప్రతి ఒక్కరూ రక్షించబడాలన్నదే క్రీస్తు జనన, మరణ, పురనరుత్థానంలోని అసలు సత్యం. ఈ సత్యం అందరూ గ్రహించాలి. యేసు క్రీస్తును నిజ రక్షకునిగా అంగీకరించాలి. ఇదే బైబిల్ సిద్ధాంతం. ఇది మతప్రచారంగా దుష్ప్రచారం జరుగుతోంది. మతం కాదు. రక్షణ మార్గం మాత్రమే ఇందులో ఉంది. మనిషి జీవితంలో మరణం. మరణం తరువాత నిత్యజీవం. ఇవి గుర్తుచేస్తూ పరలోకంలోనే నిత్యజీవితం ఉండాలి. నరులెవరూ నరకంలో పడకుండా దేవుని ఎరగాలంటూ సువార్త ప్రకటిస్తున్నాం.. ఇదే మాపై ఉన్న సువార్త భారం.."

- నాయుడుపేట



ఎడమ చేతితో రాస్తున్న విద్యార్థులు

నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

మనలో కొంతమంది ఎడమచేతితో రాస్తుంటారు. అసలు ఇలా ఎందుకు జరుగుతుంది. వీరి ప్రత్యేకత ఏమిటి? తెలుసుకుందాం. ఎడమ చేతివాటం రైటర్స్ క్లబ్ 1990లో ఏర్పాటయ్యింది. ఎడమ చేతివాటం వారి గురించి పరిశోధనలు చేసేందుకు, ఎడమచేతి వాటం వస్తువుల్ని అభివృద్ధి చేసేందుకు అది ఏర్పాటయ్యింది.ఈ క్లబ్ 1992 ఆగస్టు 13వ తేదీన ఎడమచేతి వాటంవారి దినోత్సవం(లెఫ్ట్ హ్యాండర్స్ డే) జరిపింది. అందరూ అమంగళంగా భావించే ఎడమచేయి గురించి పండుగ చేసుకోవటం వారి ఉద్దేశం. అలాగే ఎడమ చేతివాటం వారికి ఉండే సౌకర్యాలు, అసౌకర్యకరమైన వాటి గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలని వారు భావించారు.ఈ దినోత్సవాన్ని అందరూ వినోదంగా జరుపుకునేలా చూస్తారు.కుడి చేతివాటం ఉన్న కుంటుంబ సభ్యుల ముందే తామెంత నేర్పుగా ఎడమచేతితో చేయగలమని వారు చేసి చూపుతారు.



ఎడమ చేత్తో రాస్తున్న రవితేజ

ఫొటోలు: ప్రసాద్

గతేడాది ఎంపికైన వారికే ప్రాధాన్యం

అంబేద్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

ఇంటర్వ్యూ...



చైర్మన్‌గా ఉండే కమిటీ ఎంపిక చేస్తుంది. లబ్ధిదారులు దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. ఎవరికైనా, ఎటువంటి సందేహాలు ఉన్నా కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించవచ్చు.

? గతేడాది రుణాలకు ఎంపికైన వారు ఈ ఏడాది కూడా కమిటీల ఎదుట హాజరు కావాలా...

! 2016-17 సంవత్సరానికి సంబంధించి రుణాల కోసం దరఖాస్తు చేసుకుని జన్మభూమి కమిటీల ద్వారా ఎంపికై రుణాలు పొందని వారు ఈ దఫా మరలా కమిటీల ఎదుట హాజరుకానవసరం లేదు. గతేడాది బ్యాంకుల లక్ష్యాలు పూర్తయిన కారణంగా రుణాల మంజూరులో వారి పేర్లను బ్యాంకర్లు పరిశీలనలోకి తీసుకోలేదు. ఈ ఏడాది రుణాల గ్రౌండింగ్‌లో వారికి తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

? గతేడాది కొన్ని బ్యాంకుల్లో సబ్సిడీ మిగిలిందని, మరికొన్ని బ్యాంకుల్లో సబ్సిడీ తగ్గిందనే వార్తలు వినిపిస్తున్నాయి. మీరేమంటారు.

! ఇప్పటి వరకు జిల్లాకు వచ్చిన లక్ష్యాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు బ్యాంకుల వారీగా విభజించడం జరిగింది. ఆయా బ్యాంకులకు ఉన్న లబ్ధిదారులను పరిగణలోకి తీసుకోకుండా ప్రతి మండలంలోని అన్ని బ్యాంకులకు సమానంగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. ఉదాహరణకు ప్రతి బ్యాంకుకు 20 యూనిట్లు లక్ష్యంకాగా కొన్ని బ్యాంకులను పది మంది లబ్ధిదారులే ఎంపిక చేసుకోవడం, మరికొన్ని బ్యాంకులను 30 మంది లబ్ధిదారులు ఎంపిక చేసుకోవడం జరిగింది. దీంతో సబ్సిడీ సమస్య ఉత్పన్నమైంది. ఈ నేపథ్యంలో, ఇకపై లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న బ్యాంకులను బట్టి లక్ష్యాలు ఇవ్వడం జరుగుతుంది. దీనివల్ల సబ్సిడీ వృథా కాకుండా ఉంటుంది.

? లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్ల హాజరు తప్పనిసరా...

! మున్సిపాలిటీలు, మండలాల్లో జరిగే లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు తప్పక హాజరు కావాలి. ఒకవేళ ఏదైనా కారణంతో బ్యాంకరు హాజరు కాకుంటే అక్కడ ఎంపికలను వాయిదా వేయాల్సి ఉంటుంది.

? దళారులతో పనిలేకుండా రుణాలు పొందడం ఎలా...

! ప్రభుత్వం నూతన ఓబీఎంఎంఎస్ విధానాన్ని అమలు చేసిన తరువాత బ్యాంకు లింకేజీ రుణాల ఎంపిక మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలోనే జరుగుతోంది. కమిటీలు ఆమోదించిన జాబితానే నేరుగా బ్యాంకులకు వెళ్లి, వారి నుంచి వచ్చే జాబితాను ఆన్‌లైన్ ద్వారా కలెక్టర్ ఆమోదంతో ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది. రుణాల మంజూరులో ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారుల పాత్ర ఉండదు. ఇక నాన్ బ్యాంక్ లింకేజీ రుణాల లబ్ధిదారులను జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా ఉండే కమిటీ ఎంపిక చేస్తుంది.

? ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక ఎప్పుడు...

! 2016-17 సంవత్సరానికి సంబంధించి ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ రుణాల లబ్ధిదారుల జాబితా జిల్లా కమిటీ ఆమోదం లేకుండా ప్రచురించారు. దీనిని కలెక్టర్ రద్దు చేశారు. ఈ నెల మూడో వారంలో కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ఎంపిక తేదీలు త్వరలోనే ప్రకటిస్తాం.

- నెల్లూరు (వేదాయపాళెం)



విశేష అలంకారంలో శ్రీవార్లు

కోనలో కనుల పండువగా
లక్ష తులసీ దళార్చన, లక్ష కుంకుమార్చన

రాపూరు: కొండా కోనా మారోమారు పెంచల, గోవింద నామస్మరణలతో మార్మోగింది. పెంచలకోన క్షేత్రంలో శ్రావణి పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం లక్ష తులసీ దళార్చన, లక్ష కుంకుమార్చన, విశేష పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో కనులపండువగా నిర్వహించారు. ఇక్కడి భారీ మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దంపతులు సంప్రదాయ దుస్తుల్లో కంకణధారులై పూజల్లో పాల్గొన్నారు. తొలుత దేవేరులతో శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీవారిని పల్లకిపై ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. అక్కడ ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతిప్రదమైన తులసీ దళాలతో లక్ష తులసీ దళార్చన, ఆదిలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేశారు. అలాగే స్వామి, ఆదిలక్ష్మి వార్లకు పుష్పయాగం నిర్వహించారు. అంతకుముందు కంకణాలను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సతీమణి సింధు ఆలయ కమిటీ చైర్మన్ తానంకి నానాజీ, సతీమణి ప్రతిమ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నుంచి ప్రత్యేక మండపానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ట్రస్టీలు పీర్ల సోమయ్య, రావి సత్యనారాయణ, వరదబండి హరనాథ్‌రెడ్డి, పాయసం గోపాల్, సాగి నరసింహులు నాయుడు, దీపంగి చిన్నయ్య, సన్నవనేని వేణుగోపాల్‌నాయుడు, గండ్లూరు సీతారామయ్య, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



తులసీ దళార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణ తదితరులు

సాంకేతికతతో అవినీతిని అడ్డుకుంటాం

- అక్రమార్జనపై ఉక్కుపాదం
- ఆస్తులు ప్రభుత్వానికి స్వాధీనం
- డిసెంబరులో కొత్త భవనం
- ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఠాకూర్



కార్యాలయంలో మాట్లాడుతున్న ఏసీబీ డీజీపీ ఠాగూర్

నెల్లూరు (క్రైం) : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునికేసుల ఛేదనకు ఉపయోగించి అవినీతికి అడ్డుకుంటామని అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ ఆర్పీ ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఏసీబీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసీబీ పనితీరు మెరుగ్గా ఉందని, ఎన్నో కీలకమైన కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 19 లంచం కేసులు, 27 అక్రమాస్తుల కేసులు నమోదు చేశారని అవినీతిపై ఉక్కుపాదం మోపుతామన్న హెచ్చరికలు చేయడమే కాకుండా, పలువురి అక్రమాలను బహిర్గతం చేశారన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలంటే అవినీతి రహిత సేవలతోనే సాధ్యమవుతుందన్నారు. పౌరసేవలందించాల్సిన అధికారులే అవినీతికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. వీరిపై ఏసీబీ డేగకన్ను ఉంటుందని, ఎవరినీ విడిచిపెట్టేది లేదన్నారు. అక్రమాస్తులన్నింటినీ న్యాయస్థానం అనుమతితో ప్రభుత్వానికి స్వాధీనం చేస్తామన్నారు.

శాశ్వత భవన వసతి

ఏసీబీకి ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎక్కడా సొంత భవనాలు లేవని, ప్రభుత్వం వీటి నిర్మాణాలకు ఆదేశాలిచ్చిందన్నారు. ఇందులో భాగంగానే 13 జిల్లాల్లో ఈ భవనాల నిర్మాణాలు వేగవంతమయ్యాయన్నారు. ఒక్కో భవనానికి 1.5 కోట్ల నిధులు కేటాయించారని, ఈ నిధులతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సోలార్ వ్యవస్థను కార్యాలయాల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. కొన్ని ప్రాంతాల్లో భవనాలు పూర్తయి ప్రారంభోత్సవాని సిద్ధమయ్యాయని, మిగిలిన ప్రాంతాల్లో కూడా భవనాలు పూర్తిచేసి వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని జిల్లాల్లో సొంత భవనాల నుంచి ఏసీబీ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నెల్లూరులో ఏసీబీకి బట్వాడిపాళెం కూడలిలో ఉన్న స్థలంలో శాశ్వత భవ నిర్మాణం ప్రారంభమైందన్నారు. దీనికి డిసెంబరుకు పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది కొరతను త్వరలోనే అధిగమిస్తామని, జాబితాను సిద్ధం చేస్తున్నామన్నారు. ఏసీబీ అధికారులు, సిబ్బంది వృత్తిలో రాజీపడకుండా అక్రమార్కులపై దృష్టిపెట్టి ప్రజలకు అవినీతి రహిత సమాజాన్ని అందించాలన్నారు. ప్రజలు కూడా ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ రామకృష్ణతో కలిసి ఏసీబీ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ ఆహ్వానం మేరకు శిబిర కార్యాలయానికి వెళ్లి ఆయనతో జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ టీ గంగాధర్, డీఎస్పీ పరమేశ్వరరెడ్డి, సీఐలు శివకుమార్‌రెడ్డి, శ్రీహరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య



అంకయ్య మృత దేహం

మనుబోలు: మండలంలోని కట్టువపల్లి గ్రామానికి చెందిన ఇళ్ల అంకయ్య(20) శనివారం గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్నాడు. రొయ్యల గుంతల వద్ద అంకయ్య, కుటుంబసభ్యులు కాపలాదారులుగా ఉంటున్నారు. అంకయ్యకు మద్యం అలవాటు ఉంది. మద్యం సేవించి వచ్చినప్పుడల్లా తల్లిదండ్రులతో గొడవపడుతుండేవాడు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కటింగ్ చేసుకునేందుకు డబ్బులు కావాలని తల్లిని అడిగి రూ.200 తీసుకున్నాడు. ఈ నగదుతో మధ్యాహ్నం పూటుగా మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవపడ్డాడు. దీంతో అంకయ్యను తల్లిదండ్రులు మందలించి పనులకు వెళ్లారు. మందలించారన్న నెపంతో మద్యం మత్తులో ఉన్న అంకయ్య ఇంట్లో ఉన్న గుళికలు మింగాడు. కడుపులో మంట వేయడంతో కేకలు వేయసాగాడు. కేకలు విన్న తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం 108లో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అంకయ్య మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



శీనయ్యకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

మనుబోలు : పిల్లలకు యుక్త వయసు రాకుండానే బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని, కఠిన చర్యలు తప్పవని జిల్లా చైల్డ్ లైన్ సెంటర్ అధికారి మదన్‌మిత్రా అన్నారు. మండలంలోని కొమ్మలపూడి దళితవాడకు చెందిన శీనయ్య, దుర్గమ్మల కుమార్తె(15)కు ఈ నెల 16న వివాహం చేయనున్నారని గ్రామం నుంచి సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన చైల్డ్ లైన్ సెంటర్ అధికారులు పోలీసు, ఐసీడీఎస్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు శనివారం గ్రామంలోని శీనయ్య ఇంటికి చేరుకుని బాల్యవివాహాలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయో అవగాహన కల్పించారు. ఈ సమయంలో బాలిక లేకపోవడంతో 16వ తేదీ మరల వస్తామని, బాలికను ఇంట్లో అందుబాటులో ఉంచాలని శీనయ్యకు సూచించారు. బాల్యవివాహాలు చేయరాదని హెచ్చరిస్తున్నా దళిత, గిరిజన కాలనీల్లో మార్పు రావడం లేదని, నిబంధనలు అతిక్రమించి వివాహాలు చేయదలచితే అడ్డుకుంటామని సీడీపీవో ఉదయలక్ష్మి అన్నారు.



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మంచినీటిలో పెరిగే దోమల లార్వా ద్వారా దోమల ఉత్పత్తి పెరుగుతుంది. గ్రామాల్లో లార్వా సర్వే చేయించి పైరిత్రం మందును పిచికారి చేయిస్తూ వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. పులి దోమ ద్వారా చికున్ గున్యా, డెంగ్యూ జ్వరాలు వస్తాయి. ఇడ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వారంలో ఒర రోజు డ్రైడే పాటించాలి.

- సురేష్‌బాబు, సర్వాయపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి

గ్రామాల్లో ప్రబలుతున్న విషజ్వరాలు

- **లోపించిన పారిశుధ్యం**
- **సీజనల్ వ్యాధులతో ప్రజల బెంబేలు**
- **పట్టించుకోని అధికారులు**

కావలిరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో కురిసే తొలకరి వర్షంతో పారశుధ్యం లోపించడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. పారిశుధ్య మెరుగుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్త కుప్పలు, మురుగునీరు నిల్వాలు ఉండడంతో వర్షాకాలం రోగాలకు నిలయంగా మారుతుందని ఇప్పటికి విషజ్వరాలు ప్రబలుతుండడంతో గ్రామీణ ప్రాంతప్రజలు హడలిపోతున్నారు. రూరల్ మండలంలోని 18 పంచాయతీల్లో 73 గ్రామాలు ఉన్నాయి. మండలంలోని 18, 124 నివాస గృహాల్లో 67,888 జనాభా నివసిస్తున్నారు. పట్టణంలోని ఏరియా వైద్యశాలతో పాటు తుమ్మలపెంట, సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలు వైద్యసేవలు పొందుతున్నారు. మురుగునీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో ఇడ్ల పరిసరాల్లో నిల్వ ఉంచే మురుగునీరుతో పాటు పారిశుధ్య లోపంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ఉత్పన్నమవుతున్నాయి. దీనికితోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరత ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు విషజ్వరాలతో మంచం పడుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా పాఠశాలలు, తాగునీరు లభ్యమయ్యే చేతిపంపులు బోర్ల వద్ద నీరు నిల్వ ఉండడతో పాటు వాటి పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలు, పేడ దిబ్బలు ఉండడమే విషజ్వరాల రాకకు కారణమవుతున్నాయి. గ్రామాల్లో చెత్త నిల్వ లేకుండా చేయడానికి ప్రభుత్వం నాడెప్ తొట్టెలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల వంటి పథకాలు ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ స్థానిక నాయకులు, అధికారులు వాటి నిర్మాణాలు, నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో ఆ పథకాలు అరకొరగా ముందుకు సాగుతున్నాయి. మండలంలో కొనదిన్నె, కొత్తపల్లి, మోర్లవారిపాలెం తదితర గ్రామాల్లో నీటి తొట్టెల్లో లార్వా పెరగడంతో ఆయా గ్రామాల ప్రజలు విషజ్వరాలబారిన పడి చికిత్స పొందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాల్సి ఉంది.



సిరిపురం, ఆముదాలదిన్నె, చెంచుగానిపాలెంలో రోడ్డుపై నిలిచిన మురుగు



కొనదిన్నె పాఠశాల చుట్టూ పేరుకుపోయిన పేడదిబ్బలు, చెత్తకుప్పలు

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ముందస్తుగా వైద్యశిబిరాలు ఏర్పాట్లు చేసినట్లు అయితే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

- కమతం ప్రసాద్, తాళ్ళపాలెం



మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి

అనేక గ్రామాల్లో ఇళ్లలోని మురుగు నీరు వెళ్లేందుకు కాలువ వసతులు లేకపోవడంతో ఇళ్ల ముందు గుంటలు ఏర్పాటు చేసుకుని నీరు నిల్వ చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో కూడ దోమల ఉత్పత్తి ద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

- వెంకటేశ్వర్లు, నడింపల్లి



రెండు ట్రాక్టర్ల స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

కొండాపురం: ఎటువంటి పత్రాలు లేకుండా నడుపుతున్న రెండు ట్రాక్టర్లను కొండాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం కొండాపురం-కలిగిరి రోడ్డుపె వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాక్టర్లను నడుపుతున్న డ్రైవర్లకు లైసెన్సలతో పాటు ట్రాక్టర్లకు పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు.

మొరాయించిన బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్



ఖాళీగా ఉన్న ఇంటర్ నెట్ సెంటర్

కలిగిరి: మండలంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పనిచేయక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఎక్కువ శాతం మంది బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పైనే ఆధారపడి ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆన్‌లైన్ సర్వీసులు అందుబాటులో ఉండటం లేదు. ఈ కారణంతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పనులు జరగడం లేదు. వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి వచ్చిన వినియోగదారులు మండల కేంద్రంలో పడిగాపులు కాయాల్సి వస్తుందని వాపోతున్నారు. నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించడంపై బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సర్వీసు పట్ల ప్రజల నుంచి వ్యతిరేఖ భావం వ్యక్తమవుతుంది. ఈ విషయంపై పట్టించుకోవాల్సిన అధికారులు కూడా ఉండకపోవడంపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆరాధ్యదైవం శ్రీకృష్ణుడు



ఆలయంలోని శ్రీకృష్ణుడి విగ్రహం

కావలి(క్రైం): కావలి పట్టణం పాతవూరు కుక్కలగుంట బాడవ సమీపంలో 15 ఏళ్ల క్రితం నిర్మించిన శ్రీకృష్ణమందిరం దినదిన ప్రవర్ధమానం చెందుతోంది. భక్తులు కోర్కెలు తీరుతుండటంతో ఆలయానికి వచ్చే వారి పెరుగుతోంది. ఆలయంలో నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఏటా ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ఉదయం 7గంటలకు అభిషేకాలు, 10గంటలకు గోమాతపూజ చేస్తారు. సాయంత్రం ఉట్టికొడతారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు. పాతవూరు ప్రాంతంలోని బొంతా శ్రీనివాసులు చిన్న కృష్ణుడి బొమ్మను ఉంచి పూజలు చేయడం ప్రారంభించారు. స్థానికులు అందించిన సహాయసహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. దాతలు, స్థానికుల సహకారంతో ఆలయాన్ని ఇంకా అభివృద్ధిలోకి తెస్తామని ఆయన తెలిపారు.

సంతాన కృష్ణమూర్తి ఆలయంలో పూజలు

బిట్రగుంట: బోగోలు మండలం బిలకూటక్షేత్రంలోని సంతాన కృష్ణమూర్తి ఆలయంలో శనివారం కృష్ణాష్టమి సందర్భంగా పూజలు జరిగాయి. యాదవపాలెంలో కృష్ణాలయంలో ఆదివారం సామూహిక పూజలు, ఉట్టి కొట్టే కార్యక్రమం ఉంటుందని యాదవ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు.

నాటక రంగాన్ని బతికించుకుందాం

- **రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు**
- **ఘనంగా నవ్యాంధ్ర నాటకోత్సవం**



పొన్నాల రామసుబ్బారెడ్డిని సత్కరిస్తున్న బీఎంఆర్ తదితరులు

కావలిటౌన్: నాటక రంగాన్ని ప్రతిఒక్కరూ బతికించుకుందామని రాజధాని నిర్మాణ కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర, టీవీ రంగ అభివృద్ధి సంస్థ, బాలసుబ్రహ్మణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ(భామా) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి కావలి పట్టణ కారోనేషన్ రీడింగ్ రూం ఆవరణలో నవ్యాంధ్ర నాటకోత్సవాలు నిర్వహించారు. భామా అధ్యక్షుడు లేబాకుల సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఎంఆర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి నాటకోత్సవాలు ప్రారంభించారు. విశిష్ఠ అతిథిగా పాల్గొన్న ప్రముఖ నాటకరంగ ప్రముఖులు పొన్నాల రామసుబ్బారెడ్డిని బీఎంఆర్ తదితరులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. బీఎంఆర్ మాట్లాడుతూ నాటకరంగానికి పూర్వ వైభవం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.72 కోట్ల బడ్జెట్‌తో ప్రత్యేక అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ నాటక, సినీ రంగానికి కీర్తి కిరీటం వంటివారని ఎన్టీఆర్ పేరుతో నాటకరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సన్మాన గ్రహీత పొన్నాల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ 1943లో మొట్టమొదటిసారిగా కృష్ణుడు పాత్రలో నటించానని 2006 తిరుపతిలో రామదాసు చివరి నాటక ప్రదర్శన అన్నారు. ఇప్పటికీ పద్యాలు పాడగలనని పద్యాలు పాడి ప్రేక్షకులను మైమరిపించారు. ఒంగోలు వారి భరోసా, శ్రీకాకుళం వారి తేనెటీగలు పగబడతాయి, విజయవాడ వారి కాంట్రవర్సీ నాటికలు ప్రదర్శించారు. ప్రముఖ ప్రాసప్రావీణ్యులు అన్నదాత మణి తనదైన శైలీలో ప్రేక్షకులను ఊర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ, ఏఎంసీ చైర్మన్‌లు పి.అలేఖ్య, మలిశెట్టి వెంకటేశ్వర్లు, నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్, టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరి, కౌన్సిలర్ పులి రజని, బామా సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ముత్తుకూరు: మండలంలోని రొయ్యలపాళెంలో మహాలక్ష్మమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆలయ శంఖుస్థాపన కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్టు పీఆర్ హెడ్ వేణుగోపాల్ పాల్గొన్నారు. అర్చకులు వేదమంత్రాల నడుమ హోమం జరిపారు.

మాతమ్మకు పాల పొంగళ్లు



పూజలు చేస్తున్న భక్తులు

జలదంకి: జలదంకి అరుంధతీయ వాడలో శనివారం శ్రీశ్రీశ్రీ మాతమ్మ తల్లి ఆలయంలో మహిళా భక్తులు పాలపొంగళ్లు పెట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా బీకె అగ్రహారం కోలాట కళాకారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు భక్తులను అలరించాయి. రాజరాజేశ్వరి అమ్మవారి అష్టాన పీఠాధిపతి అంకబాబు శాస్త్రోక్తంగా పూజలు జరిపి అర్చనలు చేశారు. గ్రామ పెద్దలు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, ఇస్కా బ్రహ్మారెడ్డి తమ వంతు ఆర్థిక సహాయం అందించారు. నిర్వాహకరాలు సిహెచ్ రంగభాయి వారికి ధన్యవాదాలు తెలిపారు. మాతమ్మ తల్లి ఆలయం జీర్ణోద్ధరణకు భక్తులు, గ్రామ పెద్దలు విరాళాలు అందించి సహకరించాలని కోరారు.

నలందలో తల్లిదండ్రులకు క్రీడా పోటీలు

కావలిటౌన్: స్థానిక గాయత్రినగర్‌లోని నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించారు. చైర్మన్ ఎండీ మజహర్ మాట్లాడుతూ నిత్యం మానసిక ఒత్తిడిలో ఉండే తల్లిదండ్రులు క్రీడా పోటీలలో పాల్గొంటే మానసిక ఉల్లాసంకలుగుతుదనే ఉద్దేశంతో పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎండీ వశీం, ప్రిన్సిపల్ వి.శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు


బాలిక తల్లిదండ్రులతో అధికారులు

బిట్రగుంట: బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీలోని గిరిజన కాలనీకి చెందిన దేవరకొండ చిన పెంచలయ్య కూతురు ఏప్రిల్‌కు 14 సంవత్సరాలు నిండాయి. కావలి రూరల్ మండలం రుద్రకోటకు చెందిన పాలకీర్తి మోహన్‌రావు కుమారుడు రమేష్‌కు ఈ నెల 16న వివాహం జరగనున్నట్లు సమాచారం తెలియడంతో శుక్రవారం ఏనుగుల బావి గిరిజన కాలనీలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తల చేత మొదట విచారణ జరిపి పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాత జిల్లా చైల్డ్ వెల్‌ఫైర్ అధికారి విత్రా, స్థానిక సర్పంచ్ ఏలూరి శేషయ్య, తిప్ప పోలీసులు బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని సూచించారు.

వేళాంగిణి మాతకు ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న పాదయాత్ర భక్తులు

బోగోలు: బోగోలు మేజర్ పంచాయతీ అరవపాలెంలో ఉన్న వేళాంగిణిమాతకు శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానికి పాదయాత్రతో వచ్చి దర్శించుకొని పూజలు జరిపించారు. పాదయాత్ర సందర్భంగా పాతబిట్రగుంట చైల్డ్ హోమ్‌లోని పిల్లలకు, ముంగమూరు జాతీయ రహదారిపక్కన గల భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీలోని హెచ్ఐవి రోగులకు, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం బోగోలులో పాదయాత్ర ప్రారంభించి ఆగస్టు 29న నాగపట్నం చేరుకుంటామన్నారు. అక్కడ జరిగే జెండా ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు.

సంక్షేమ పథకాల పట్టికలు ఏర్పాటు చేయాలి

కావలిరూరల్: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్టికలు ఏర్పాటు చేయాలని టీడీపీ కావలి మండల ప్రధాన కార్యదర్శి ప్రళయకావేరి భాస్కర్ కోరారు. ప్రకాశం జిల్లా కందుకూరులో శనివారం జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాన్నారు. అనంతరం గుంటూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సాంబశివరావు, కందుకూరు జెడ్పీటీసీ శ్రీకాంత్ చౌదరి శిక్షణకు హాజరైన నాయకులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తుమ్మలపెంట, అన్నగారిపాలెం, మన్నంగిదిన్నె, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్లంగారి పార్వతయ్య, మాచేపల్లి వెంకటరావు, చెంచంగారి శీను, ప్రధాన కార్యదర్శులు సురేష్, పులి రమణయ్య, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

సోమశిల ఉత్తర కాలువ నీటితోనే
రాళ్లపాడు ఆయకట్టు స్థిరీకరణ

కొండాపురం: సోమశిల ఉత్తర కాలువ ద్వారా రాళ్లపాడు రిజర్వాయర్‌కు నీరు అందితేనే ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రావుల అంకయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని సోమశిల ఉత్తరకాలువను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రంలోని కరవు ప్రాంతాలలో తమ పార్టీ సభ్యులు పర్యటించే కార్యక్రమంలో భాగంగా సోమశిల ఉత్తర కాలువను పరిశీలించామన్నారు. గత నాలుగేళ్ల నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ కింద సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టు భూమి పంటలు పండకుండా రైతులు అల్లాడుతున్నారు. పంటలు పండక తిండి గింజలను ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలుచేయాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా పశుగ్రాసం లేక వాటిపోషణ భారమవడంతో ఏమీ చేయలేని రైతులు పశువులను కబేళాలకు అమ్ముకుంటున్నారు. వర్షాలు లేక, సోమశిల నుంచి రిజర్వాయర్‌కు కలుపుతున్న ఉతరకాలువ పనులు పూర్తికాక ఆయకట్టు పంటలు పండడం లేదన్నారు. కాలువ తవ్వకం ద్వారా భూములు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు రైతులకు అందచేయాలని, అలాగే కరవు పింఛను అందచేయాలన్నారు. అంతేగాక సదరు రైతులకు బ్యాంకుల్లో ఉన్న రుణాలు రద్దుచేసి కొత్తగా రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కాలువ ద్వారా వెళ్లే నీటిని ఉన్న భూములకు సాగు కోసం చింతలదేవి గ్రామ రైతులు ఉపయోగించుకునేలా ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.


సోమశిల ఉత్తర కాలువను పరిశీలిస్తున్న నాయకులు

సోమశిల నుంచి 3 టీఎంసీల నీరు ఉత్తర కాలువ ద్వారా నీరు రిజర్వాయరకుకు తరలించేందుకు అనుమతులను ప్రభుత్వం గతంలోనే విడుదల చేసిందన్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీలు రాష్ట్రంలో పర్యటనలు ముగించి తయారుచేసిన నివేదికతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డిని కలసి రైతులకు న్యాయం చేసే విధంగా చేస్తామన్నారు. అనంతరం చింతలదేవి పశుక్షేత్రంలోని కామదేను జాతీయ పునరుత్పత్తి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ రైతు సంఘ రాష్ట్రసమితి సభ్యుడు షాన్‌వాజ్, జిల్లా కార్యవర్గసభ్యులు దామా అంకయ్య, డేగ సత్యనారాయణ, షేక్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

జేబీ సిబ్బంది దీక్షకు జనసేన సేవాదళ్ మద్దతు

కావలిటౌన్: జేబీ కళాశాల బోధనేతర సిబ్బంది చేస్తున్న నిరసన దీక్షకు జనసేన సేవాదళ్ మద్దతు పలికింది. శనివారానికి దీక్ష 34వ రోజుకు చేరుకుంది. జనసేన సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పీ టోనీ కార్యకర్తలతో కలసి శిబిరానికి వచ్చారు. సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతితక్కువ వేతనాలతో సుదీర్ఘకాలం వెట్టిచాకిరి చేయించుకొని అర్థాంతరంగా విధులనుంచి తొలగించడం అప్రజాస్వామికమన్నారు. యాజమాన్యం సిబ్బంది పట్ల కనికరం చూపించకుండా దాటవేత వైఖరి అవలంబించడం అన్యాయమన్నారు. సమస్యను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి విద్యాశాఖ మంత్రులతో మాట్లాడించి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చేలా కృషి చేస్తామన్నారు. సిబ్బందికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘం కావలి నాయకులు సిద్ధు, మణికంఠ, నరేంద్ర,సాజిద్, చందు, న్యాయ పోరాట కమిటీ నాయకులు భాస్కర్, పెంచలయ్య, సి.హెచ్ శారద, చేవూరి వరప్రసాద్, ఘనీ బాష, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జనసేన సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు టోని

బెల్టు దుకాణాలపై పోలీసుల దాడులు

కావలి: కావలి ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం బెల్టుషాపులపై దాడులు నిర్వహించి 66 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు కావలి సీఐ ఎస్ రామారావు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు, నెల్లూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్‌ఫోర్స్ బృందాలు కలిసి ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కావలి శివారు ప్రాంతంలోని బుడమగుంట కాలనీలో మద్యం విక్రయిస్తున్న పంది శ్రీహరి వద్ద 9 సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కలిగిరి మండలం కుమ్మర కొండూరులో మద్యం అమ్ముతున్న మొలకా మాల్యాద్రి అలియాస్ చింతపండు మాలకొండయ్య నుంచి 45, అదే గ్రామంలో చెన్నారెడ్డి జయరామిరెడ్డి నుంచి 12 మద్యం సీసాల చొప్పున స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. వారికి మద్యం సరఫరా చేసిన మద్యం షాపుల యజమానులను గుర్తించేందుకు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వాహకులకు కౌన్సిలింగ్ చేశారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్, సిబ్బంది రవీంద్ర, ఎస్‌కే మహబూబ్ బాషా, డీ. సురేష్, ఎం రాజాజీ, కే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం


రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయులు

కావలిటౌన్: ఎస్టీఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం యూటీఎఫ్ ప్రాంతీయ మండలశాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా ఎస్టీఎఫ్ఐ జెండాను యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఎస్‌కె సాల్‌జాన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యారంగ, ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీఎఫ్ఐ చేసిన కృషిని ఉపాధ్యాయులు మరువరాదన్నారు. జిల్లా కార్యదర్శి చలపతిశర్మ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ స్కూళ్ల చట్టాన్ని ప్రభుత్వం ముందుకు తెచ్చిందని, దానివల్ల ప్రభుత్వ విద్యారంగం, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రెడ్‌క్రాస్ రక్తనిధి భవనంలో రక్తదానం చేశారు. కార్యక్రమాలలో యూటీఎఫ్ నాయకులు మాధవరావు, టీ శీనివాసరావు, చాంద్‌బాషా, తిరుమలరావు, రఫి, రాజేంద్ర హనుమంతరావు, వెంకటేశ్వర్లు ఆనందబాబు పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ



ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు

● కాట్రాజు, మైక్రో ఇరిగేషన్ ఏరియా కో-ఆర్డినేటర్

?: డ్రిప్ పరికరాలపై ప్రభుత్వం ఏఏ వర్గాలకు ఎంతమేర రాయితీ కల్పిస్తుంది...

!: డ్రిప్ పరికరాలపై ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, బీసీ, ఓసీలకు 90 శాతం రాయితీ అందిస్తుంది.

?: డ్రిప్ పరికరాలు కోసం రైతు ఏ విధంగా దరఖాస్తు చేయాలి..

!: రైతు పట్టాదారు పాసుపుస్తకం, లేదా డీఫారం పట్టా, అడంగల్, 1బీలతోపాటు బ్యాంకు ఖాతా పుస్తకంతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

?: డ్రిప్ విధానంలో ఎక్కువ పొలం కలిగిన రైతుల విషయంలో రాయితీ ఏవిధంగా ఉంటుంది...

!: ఐదు ఎకరాలలోపు రైతులకు 90 శాతం, 5-10 ఎకరాల రైతులకు 70 శాతం. 10 ఎకరాలు పైబడిన రైతులకు 50 శాతం రాయితీ ఉంటుంది.

?: డ్రిప్ విధానంలో రైతుకు ఉపయోగపడే అంశమేమిటీ..

!: డ్రిప్ విధానంలో సాగు చేస్తున్న రైతులు ఫెర్టిగేషన్ విధానం ద్వారా ఎరువులను నేరుగా పంటలకు అందించవచ్చు.

- కలిగిరి

బైక్‌ను ఢీకొన్న లారీ

● యువకుడి మృతి



ప్రమాదానికి కారణమైన లారీ, పుల్లయ్య మృతదేహం

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం నేతాజీనగర్ వద్ద శనివారం సాయంత్రం మోటారు సైకిల్‌ను లారీ ఢీకొన్న ఘటనలో నన్నూరు పుల్లయ్య(24) దుర్మరణం చెందాడు. ఓజిలి మండలం గుర్రంకొండ గ్రామానికి చెందిన పుల్లయ్య సూళ్లూరుపేట నుంచి స్వగ్రామానికి తన మోటారు సైకిల్‌పై బయలుదేరాడు. నేతాజీనగర్ వద్దకు వచ్చేసరికి రహదారిపై అకస్మాత్తుగా ఆటో ఆగడంతో వెనుకనే వస్తున్న పుల్లయ్య ఆటోను క్రాస్ చేస్తున్న క్రమంలో వేగంగా వచ్చిన ఓ లారీ మోటారు సైకిల్‌ను ఢీ కొట్టింది. దీంతో ఘటనా స్థలంలోనే పుల్లయ్య దుర్మరణం చెందాడు. లారీ అతివేగంగా రావడంతోనే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. నిరుపేద అయిన పుల్లయ్య ఎక్స్‌కవేటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ తన తల్లిదండ్రులు కాంతమ్మ, వెంకటయ్యను పోషించుకుంటున్నాడు. రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ప్రమాద ఘటనా స్థలాన్ని దొరవారిసత్రం ఎస్సై కోటిరెడ్డి పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీడ్రైవర్ పరారు కాగా లారీని స్వాధీనం చేసుకున్నారు.

గుట్టు రట్టయ్యేనా..!

● రూ.16.67 కోట్ల ఉపాధి పనులపై ఆడిట్

● గ్రామాల్లో పర్యటిస్తున్న సామాజిక తనిఖీ బృంద సభ్యులు ● 19న బహిరంగ ప్రజావేదిక



రోడ్డు పనులు చేస్తున్న యంత్రం

సీతారామపురం: ఉపాధి హామీ పథకం తీరు యంత్రాలకే పనులన్న చందంగా మారింది. అధికార పక్షం, ప్రతిపక్షమన్న తేడా లేకుండా అన్ని పార్టీలకు చెందిన వారు దళారులుగా మారి, అధికారులను, సిబ్బందిని ప్రలోభాలకు గురి చేస్తూ లక్ష్యాలకు గండి కొడుతున్నారు. దీంతో కూలీలకు ఉపాధి కల్పించాల్సిన పథకంలో యంత్రాలకు పని కల్పిస్తూ, వారి పేరుతో మస్టర్లు వేసుకుని అంతోఇంతో ముట్టజెబుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని చోట్ల పనులు చేయకుండా.. పాత పనులకే మళ్లీ బిల్లులు చేయించుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు అధికారులూ పుష్కలంగా అండదండలందించారని అంటున్నారు.



చెక్‌డ్యాం పూడికతీత పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్

ఉదయగిరి నియోజకవర్గంలో మారుమూలన ఉన్న సీతారామపురం మండలంలో మార్చి 2016 నుంచి జూన్ 2017 వరకు రూ.16.67 కోట్ల విలువైన 22 రకాలకు చెందిన 4,991 పనులు జరిగాయి. వీటిలో అయ్యవారిపల్లిలో రూ.80,92,639లు, బాలాయపల్లిలో రూ.13,068,791లు, బసినేనిపల్లిలో రూ.3,03,90,791లు, చిన్నాగంపల్లిలో రూ.91,64,235లు, దేవమ్మచెరువులో రూ.57,14,759లు, పోలంగారిపల్లిలో రూ.35,66,013లు, దేవిశెట్టిపల్లిలో రూ.21,12,720లు, గుండుపల్లిలో రూ.51,94,903లు, జయపురంలో రూ.31,68,431లు, మారంరెడ్డిపల్లిలో రూ.1,83,62,686లు, నెమళ్ళదిన్నెలో రూ.89,91,011లు, పబ్బులేటిపల్లిలో రూ.11,315,930లు, సీతారామపురంలో రూ.4,18,12,973లు, సింగారెడ్డిపల్లిలో రూ.67,05,569ల విలువైన ఉపాధి పనులు చేశారు. అందులో రూ.7,01,39,052ల వరకు మెటీరియల్‌కు, రూ.9,75,22,399లు వరకు కూలీలకు చెల్లించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.ఈ పనులను ఏడో విడత సోషల్ ఆడిట్ బృందం తనిఖీ చేస్తోంది వీటిలో మార్చి నుంచి జూన్ వరకు జరిగిన రూ.4,94,69,272లు పనులకు సంబంధించిన రికార్డులు లేవని , సీతారామపురం, చిన్నాగంపల్లి, సింగారెడ్డిపల్లికు సంబంధించి రూ.1,06,16,309లు మేరకు రికార్డులు ఇవ్వాల్సి ఉందని ఎస్ఆర్‌పీ నారాయణ రావు తెలిపారు.

గతంలో ఇక్కడ ఈసీగా, దుత్తలూరులో ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తూ కోట్లాది రూపాయల దుర్విని యోగం ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురైన వెంకటేశ్వరరెడ్డి హయాంలోనే ఇక్కడ అక్రమాలు చోటుచేసుకున్నాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రతిపాదనల దశ నుంచి పనుల పూర్తయ్యేవరకు ప్రతి విభాగానికి ఓ రేటు నిర్ణయించి లక్షలాది రూపాయల ఉపాధి సొమ్ము దిగమింగారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈనెల 19న జరిగే బహిరంగ ప్రజావేదికలో ఉపాధి అవినీతి గుట్టు ఏ మేరకు రట్టవుతుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఆ వైద్యుడి.. రూటే సపరేటు

పొదలకూరు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ రూటే సపరేట్. విధులు, వైద్యం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా వైద్యశాలకు వచ్చే మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● వైద్యంలో నిర్లక్ష్యం

● మహిళల పట్ల అసభ్యకరం

● ఆది నుంచి వివాదాస్పదంగా ఠాగూర్





పొదలకూరు ప్రభుత్వ వైద్యశాల (అంతర్‌చిత్రంలో) వివాదాస్పదంగా మారిన డాక్టర్ ఠాగూర్

గతంలో అతడిపై పలు ఆరోపణలున్నప్పటికీ ఈ వైద్యుడి సామాజిక వర్గానికే చెందిన ఆ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి అతడికి వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా గైనకాలజిస్ట్‌గా పనిచేస్తున్న ఠాగూర్ వ్యవహారశైలి వివాదాస్పదంగానే ఉంది. గడిచిన ఏడాదిగా ఇక్కడ వైద్యసేవలు సక్రమంగా అందడం లేదని ప్రజలు నేరుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. ఆస్పత్రిలో నలుగురు వైద్యులు ఉన్నా సాయంత్రం 4 గంటలు దాటితే ఎవరూ అందుబాటులో ఉండటం లేదు. దీంతో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడిని 108 వాహనంలో వైద్యశాలకు తీసుకొచ్చారు. ఆ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సకాలంలో వైద్యం అందక ఆ యువకుడు మృతి చెందాడంటూ మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన సొంత నిధులతో వైద్యశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయించి జులై 16వ తేదీన ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఆ కార్యక్రమంలో ఒక్క డాక్టరు కూడా పాల్గొనలేదు. అక్కడికి వచ్చిన ప్రజలు ఇక్కడి వైద్యశాల పనితీరు సక్రమంగా లేదని, డాక్టర్ ఠాగూర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంత్రికి కూడా ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఈ వైద్యశాల పనితీరు మెరుగుపరచాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వరసుందరం, డీసీహెచ్‌వో సుబ్బారావు పలుమార్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టి వైద్యుల పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అయినా వైద్యుల తీరులో మార్పు రాలేదు. ఈ క్రమంలో జులై 26వ తేదీన కలెక్టర్ ఈ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ చేసిన పలు తీర్మానాలను అమలు చేయడంలో ఈ వైద్యశాల పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ ఠాగూర్ విఫలమైనట్లు గుర్తించారు. వైద్యశాల అభివృద్ధి నిధులు కూడా ఖర్చుచేయకపోవడాన్ని బట్టి ఈ డాక్టర్ అడ్మిస్ట్రేషన్‌కు పనికిరారని నిర్ధారించినట్లు తెలిసింది. ఈ వైద్యశాల పర్యవేక్షణాధికారిగా పనిచేస్తున్న ఠాగూర్ వెకిలి చేష్టలు, నిర్లక్ష్యధోరణి, అతని పనితీరులో ఎలాంటి మార్పు కనిపించలేదు. అన్ని వసతులతో ఏర్పాటైన నూతన వైద్యశాల భవనాన్ని ప్రారంభించిన తరువాత గర్భిణులు ఎక్కువ సంఖ్యలో రాసాగారు. అయితే గైనకాలజిస్ట్ డాక్టర్ ఠాగూర్ స్కానింగ్, వైద్య పరీక్షల పేరుతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడనే సమాచారం ప్రచారం కావడంతో ప్రస్తుతం వైద్యశాలకు వచ్చే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వైద్యపరీక్షల కోసం వచ్చిన ఓ గిరిజన మహిళ పట్ల కూడా డాక్టర్ ఠాగూర్ అత్యాచారానికి ప్రయత్నించారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ జగత్‌సింగ్ అతడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ డాక్టర్ ఠాగూర్ బాధితురాలిపై కావాలనే అసభ్యకరంగా ప్రవర్తించినట్లు తమ విచారణలో తేలిందన్నారు.

తడలో రెండు డెంగ్యూ కేసులు

తడ : తడలో రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. తడపంచాయతీకి చెందిన చిన్నారులు సూర్యప్రకాష్, ఓ పాపకు తీవ్రమైన జ్వరం వస్తుండటంతో మూడు రోజుల క్రితం చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు అందించారు. ఈ క్రమంలో గురువారం పాపకు డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయింది. సూర్య ప్రకాష్‌కు శనివారం డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లుగా అక్కడ డాక్టర్లు నిర్ధారించారు. అయితే ప్రస్తుతం వీరి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలుస్తోంది. అయితే తడ, తడకండ్రిగ పంచాయతీలలో కొద్ది రోజులుగా జ్వరం కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి. వీరంతా సూళ్లూరుపేట, చెన్నై, ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.

స్తంభం విరిగిపడి లైన్‌మన్ మృతి

ఉదయగిరి: దాసరిపల్లి పంచాయతీ ఎర్రబల్లిగుంట గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగిపడి జూనియర్ లైన్‌మన్ మృతి చెందాడు. మర్రిపాడు మండలం తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన వీరాంజనేయులు (35) ఎర్రబల్లిగుంట గ్రామంలో జూనియర్ లైన్‌మన్‌గా పని చేస్తున్నాడు. శనివారం విద్యుత్ స్తంభం ఎక్కి లైన్ జంపర్లు సరి చేస్తుండగా విరిగిపోయింది. అతను కింద పడగా స్తంభం అతనిపై పడింది. దీంతో తీవ్రంగా గాయపడిన వీరాంజనేయులును 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిసింది.

యువతి మెడలో గొలుసు చోరీ

నెల్లూరు (క్రైం) : కళాశాల నుంచి ఇంటికి నడిచి వెళుతున్న యువతి మెడ నుంచి గుర్తు తెలియని వ్యక్తి బంగారు గొలుసు లాక్కెళ్లాడు. సావిత్రినగర్ 2వ వీధిలో ఉంటున్న పుష్పాంజలి అనే విద్యార్థిని రావూస్ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఎప్పటిలాగానే శుక్రవారం సాయంత్రం కూడా ఆమె కళాశాలనుంచి తిరిగి ఇంటికి నడిచి వెళుతోంది. పుట్టవీధి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి అడ్రస్ అడుగుతూ ఆమె మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు లాక్కెళ్లాడు. బాధితురాలు కుటుంబ సభ్యులకు విషయం తెలిపింది. శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంపుతానని బెదిరించారు

ఓ స్థల వివాదంలో అడ్డువస్తానని తనను బెదిరించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. చంద్రమౌళినగర్ 9వ వీధిలో ఉంటున్న ఆవుల మేరీకి, ఆవుల సుహాసినిల మధ్య ఆటో నగర్ స్థలం విషయమై విభేదాలున్నాయి. సుహాసిని, ఆమె కుటుంబ సభ్యులు కలిసి ఈ నెల 10వ తేదీన మేరీ ఇంటికి వెళ్లి ఈ స్థలాన్ని మాకు అప్పగించి వెళ్లకుంటే నీ భర్తను, అతని సోదరుడిని హతమారుస్తామని బెదిరించి వెళ్లారు. తిరిగి 11వ తేదీన మేరీ భర్త సుధాకర్ వేదాయపాళెం కూడలిలో ఉండగా సుహాసిని చిన్నకుమారుడు అతని వద్దకు వచ్చి మరో ఐదు రోజుల్లో ఆ స్థలం విడిచి వెళ్లకపోతే మీ అంతుచూస్తానని బెదిరించాడు. దీంతో బాధితురాలు శుక్రవారం రాత్రి ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ANDHRA JYOTHI — THE ANDHRA JYOTHI WAY CLASSIFIEDS

Services · Finance · Education · Health · Real Estate · Wanted

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

PLOT FOR SALE

2,25,000 లకే నూడా పరిధిలో NH-5 కి ప్రక్కన స్కూలుకి, ఫామ్‌హౌస్‌లకు, ఇంటికి ప్లాట్స్ కలవు. ప్రతి ప్లాట్‌పై 10 గ్రా. గోల్డ్ ఆఫర్. సం.ప్ర. సెల్ : 96527 42567. AJR - 399529

PLOT FOR SALE

రిటైర్డ్ ఎంప్లాయిస్, డాక్టర్స్ NRI లకు 25% డిస్కౌంట్‌తో NUDA లో NH-5 కాలేజీలు, స్కూల్ ప్రక్కన, ఫామ్‌హౌస్‌లకు ఇళ్లకు అనువైన ప్లాట్లు కలవు. సం.ప్ర. సెల్:83095 88817. AJR - 399530

PLOT FOR SALE

1,50 వేలకే 16 1/2 అం.ప్లాట్ ఇంటర్నేషనల్ స్టేడియం నగరవనం, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో ప్లాట్స్ కలవు. ప్రతి ప్లాట్‌పై వాషింగ్ మిషన్ గిఫ్ట్ EMI సౌకర్యం. సం.ప్ర. సెల్ :9491502699. AJR - 399531

షాపు అద్దెకు ఇవ్వబడును

వ్యాపారమునకు అనుకూలముగ 400 చదరపు అడుగుల గల హాల్ అద్దెకు ఇవ్వబడును. రామలింగాపురం, మెయిన్ రోడ్డు, నెల్లూరు-3. సంప్ర :ఆయుర్వేద వైద్యశాల డా.కొసూరు రాజయ్య, సెల్ : 8106446541. AJR - 386317

ప్లాట్లు కొనబడును

కొత్తూరు వద్దగల వసుధ, విజయలక్ష్మి, పోలీస్ కాలనీ మరియు ఇస్కాన్ సిటీ కావేరి, కొండాయపాళెం ప్రాంతంలోని కనుపర్తిపాడు వసుధ, విజయలక్ష్మి, ఆర్.కె., పడారుపల్లిలోని అన్ని లేఅవుట్ లోని ప్లాట్లు కొనబడును. సంప్ర: 9989063239. AJR - 399517

PLOT FOR SALE

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో (నుడా) పూర్తి డెవలప్‌మెంట్‌తో గేటెడ్ కమ్యూనిటీ DTCP ప్లాట్స్, 80% బ్యాంక్ లోన్, వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్స్, ఔట్ రింగ్ రోడ్డు ప్రక్కన అనుకూలమైన ధరలో లభించును. సం.ప్ర.:8008615946. AJR-399524

PLOT FOR SALE

అంకణం 35,000/-లకే నెల్లూరు కార్పొరేషన్‌లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు, 20 అడుగులలో త్రాగునీరు, తారురోడ్లతో DTCP ప్లాట్లు, 75% బ్యాంక్ లోను కలదు. సం.ప్ర.:9966737316. AJR-375095

ప్లాట్లు అమ్మబడును

అం.. 30,000/-లకే నెల్లూరు, కాకుటూరు, Eicher షోరూమ్ దగ్గర, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లాట్లు అమ్మబడును. సం.ప్ర. సెల్ : 77992 01651. AJR-386433

రియల్ ఎస్టేట్

➡ CRDA పరిధిలో గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్రః 9848110359, 9160604648 AJG-400460

PLOTS FOR SALE

నెల్లూరు టౌన్‌లో 1) హరనాథపురం పీపుల్ పార్క్ దగ్గర 40 అంకణములు 2) ఇస్కాన్ సిటీ A) 'సి' బ్లాక్‌లో 50 అంకణములు B) 100 అంకణములు. 3) ఇందిరా అవెన్యూలో 55 అంకణములు. 4) కావేరి అవెన్యూలో 265 అంకణములు 5) బాలాజీనగర్‌లో 133 అంకణములు అమ్మబడును. సెల్ : 77997 71046. AJR-6776

స్థలము అమ్మబడును

నెల్లూరు మినిబైపాస్ రోడ్డులో అన్నమయ్య సర్కిల్‌కు 1 కి.మీ దూరంలో గొలగముడి రోడ్డు ఆనుకొని కావేరి అవెన్యూలో 17 అంకణముల ప్లాటులో 10 అం. అమ్మబడును. సం.ప్ర. సెల్ : 94417 95345. AJR-386318

FLOT FOR SALE

నెల్లూరు ఫత్తేఖాన్‌పేట రోడ్డు నందు 1550 Sft తూర్పు ఫేసింగ్ త్రిబుల్ బెడ్‌రూం అమ్మబడును. కారు పార్కింగ్ GST ట్యాక్స్ ఫ్రీ. సం.ప్ర. సెల్ : 98852 11480. AJR-386044

PLOT FOR SALE

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నవాబుపేట నుండి 6 కి.మీ. దూరంలో వెంటనే ఇళ్ళు కట్టుకొనుటకు అనువైన DTCP ప్లాట్లు అంకణం 35వేలకే. అమ్మబడును. సం.ప్ర.:76618 53505. AJR-375100

HOUSE FOR SALE

నెల్లూరు మూలాపేట శివగిరి కాలనీ 3వ వీధిలో 33 1/3 అం.ల స్థలంలో 43 అం.ల అధునాతన కట్టబడి. 2 ఫ్లోర్స్ తూర్పు ఫేస్, ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. సం.ప్ర. 93471 51540. AJR -456

PLOT FOR SALE

నెల్లూరు నుండి 4వ మైలు (మైపాడురోడ్)లో ఇళ్ళకు దగ్గర్లో వెంటనే ఇల్లుకట్టుకొనుటకు అనువైన ప్లాట్లు బ్యాంక్ లోనుతో అంకణం 34వేలు. సం.ప్ర.:99851 85689. AJR-375099

PLOT FOR SALE

ప్లాట్ కే. 2,50వేలు మాత్రమే, నెల్లూరు టౌన్‌కి 10కి.మీలో హైస్కూల్, బ్యాంక్స్, ఇళ్ళ మధ్యన 24గం.ల రవాణా సౌకర్యంతో కలవు. ప్రతి ప్లాట్ బుక్ పై బ్యాంకాక్ టూర్. సం.ప్ర.:8886888843. AJR-399532

ఇల్లు అమ్మబడును

గూడూరులోని ఇందిరానగర్ నందు మధ్యరోడ్డు తేటుధర్రో 80అంకణములలో 14 అంకణములలో ఇల్లు, 3 అంకణములలో రేకుల ఇల్లు మొత్తం కలిపి 40లక్షలు పలుకుచేసే దానిని 32 లక్షలకే అమ్మబడును మరియు లోను సౌకర్యం కలదు. సం.ప్ర.: 7093522060, 7013052147. AJR-375200

ఆర్కెస్ట్రా

సరిగమ ఆర్కెస్ట్రా : సంతపేట నెల్లూరు. ఆర్గనైజర్ : డి.నవీన్‌ప్రకాష్ B.Com. సం.ప్ర.: సెల్ : 9441246063, 7661886064. AJR -375092

శ్రీ చెంగాళమ్మతల్లి జ్యోతిష్యాలయం

ప్రేమ, పెళ్ళి, చదువు, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, ఆరోగ్యం, రాజకీయ సమస్యలు లక్ష్మీ శాంతి, గృహశాంతి, నరఘోష వాస్తు దోషం ఏమున్నటి సమస్యలైనా ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. కొండాయపాళెం గేటు. సం.ప్ర : S లక్ష్మణరాజు 98494 75006. AJR - 277346

శ్రీ రాజరాజేశ్వరి జ్యోతిష్యాలయం

ప్రేమ, పెళ్ళి, ఉద్యోగం, చదువు, వ్యాపారం, ఆరోగ్యం, రాజకీయ సమస్యలు, కుటుంబసమస్యలు, లక్ష్మి శాంతి, గృహశాంతి, నరఘోష వాస్తు దోషం ఏమున్నటి సమస్యలైనా ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సం.ప్ర : గురూజీ, ఫైకోర్టు సెంటర్, పొదలకూరు రోడ్డు 9963728166. AJR - 277348

ఓం శక్తి ప్రశ్నమ్

కీర్తి, పేరు ప్రతిష్టలకు భంగం కలుగుట, అప్పులు చేయుట, తీర్చలేక పోవుట, కోర్టు సమస్యలు, పిల్లలకు పెళ్ళిల్లు చేయలేకపోవటం, అకాల మృత్యుదోషములు, భార్యభర్తల మధ్య గొడవ, ప్రేమ, ఉద్యోగం లాంటి మీ సమస్యల పరిష్కారము కొరకు వెంటనే సం.ప్ర. 70974 44947 AJR -37

క్యాండిల్స్

శ్రీనివాస క్యాండిల్స్ వారి అచ్చులు, మైనం లభించును. రోజుకు 700/- వరకు సంపాదించుకొనే అవకాశము కలదు. కోవూరు. సెల్: 79971 35959. AJR-386430

శ్రీవారి క్యాండిల్స్

శ్రీవారి క్యాండిల్స్ మైనపు వత్తుల తయారుచేసి రోజుకు 1000/- దాకా సంపాదించుకోవచ్చు. అమ్మ, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ 100/- రూ. సంప్ర : 83743 75503, 97005 78299, తిరుపతి. AJT - 5119

శ్రీ సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం

☞ జరిగింది, జరగబోయేది, జరుగుతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర. రాజు కోయదొర, సిరిమల్లె షాప్ ప్రక్కన, నెల్లూరు. సెల్ : 99599 23006 AJB-0008

SPOT ADMISSIONS

University Campus regular courses. B.Tech (Mining & Cement Technology), D-Pharmacy, LLB, Bed, Med, Bped, Mped, M.A. Edu., M.Phil, Phd, Agricultural in Diploma, BSC, MSC. Contact Maruthi Academy, Cell : TPT- 90320 30146/147, NLR- 90320 30145/147. AJT - 393259

అమలోద్భవి క్రైస్తవ పెళ్ళిపందిరి

క్రైస్తవ అబ్బాయిలకు - అమ్మాయిలకు మరియు కన్వర్టు వారికి పెండ్లి సంబంధములు కుదుర్చుట మా ప్రత్యేకత. ఆర్. విజయకుమార్, సంప్ర : 099089 76245, 094411 26982. AJT - 393303

సింహపురి మోటార్స్

మా మల్టీ కార్ గ్యారేజ్ నందు పని చేయుటకు అనుభవంకలిగిన పురుషులు మెకానిక్-2, ఎలక్ట్రీషియన్స్ & A.C-1, పెయింటర్స్-2, స్పేర్స్-2, ఆఫీస్ స్టాఫ్ కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడీ-1 కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం.ప్ర.: 7207207003. AJR -399554

పర్సనల్ లోన్స్

గవర్నమెంట్ ప్రైవేట్ ఉద్యోగస్తులకు మరియు డాక్టర్లుకు పర్సనల్ లోన్సు ఇవ్వబడును. కావలసినవారు సం.ప్ర.:PVRR ASSOCIATES సెల్: 9618423121, 9030002001. AJR -386313

శ్రీదత్తసాయి మ్యారేజ్ లింక్స్

హిందువులకు మాత్రమే వధువు, వరుల పూర్తి వివరములతో సంప్రదించవలెను. రిజిస్ట్రేషన్ ఫీజ్ లేదు. సం.ప్ర : కె.చంద్రబాబు, నెల్లూరు. సెల్:8977340504. AJR -399556

SBI LIFE

స్టేట్ బ్యాంక్ గ్రూపు మండలాలు గ్రామాల వారీగా ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : 10th పాస్‌కార్డు ఉండవలెను. జీతం : 15వేలు. మహిళలకు, రిటైర్డ్ పర్సన్స్ & RMP డాక్టర్స్ P/F సం.ప్ర : 99856 91232. AJR-386136

మూలికా వైద్యం

☞ అంగస్తంభన లేకపోవడం, సెక్సులో ఎక్కువ సేపు చేయలేక పోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు అద్భుతమైన వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును. సెల్: 84650 56299 AJB-392241

HIV పాజిటివ్

మా యొక్క పురాతనమైన, వనమూలికల మందుతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా 40 రోజులలో HIV వైరస్ పూర్తిగా తగ్గించి CD4 కౌంట్ పెంచబడును. ఫోన్ : 73063 48980. AJT - 389880

WANTED

ప్రముఖ Govt. Reg. గల APEX కంపెనీ నందు బ్రాంచి మేనేజర్‌గా పర్మినెంట్‌గా పనిచేయుటకు 10th- డిగ్రీ P/F అయిన యువకులకు ఉచిత శిక్షణ. శిక్షణకాలంలో 6500 స్టైఫండ్ + రూమ్స్, తర్వాత మా సంస్థలోనే పర్మినెంట్ చేసి 18000 జీతం, సంప్ర: 9121379515. AJC-397145

WANTED

➡ రైతు బిడ్డలకు శుభవార్త ! తమ ఊరిలోనే ఉంటూ W.H.O సర్టిఫైడ్ ఆర్గానిక్ (గ్రో బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత : 8వ తరగతి ఆపైన. జీతం : 8000 నుండి 16000/-. (+TA, DA) ఫోన్ : 7799266243 AJG-400655

WANTED

● ప్రైవేట్ బ్యాంకు నందు పనిచేయుటకు అకౌంట్స్ క్యాషియర్స్, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, డేటా ఎంట్రీ సెక్యూరిటీ గార్డ్స్ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం రూం+మీల్స్ ఫ్రీ. Q:10th-డిగ్రీ Age 18-42 ఫోన్: 9700273952 AJH-11506

ఉద్యోగావకాశాలు

➡ Good chance for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648 AJG-400461

STAFF WANTED

మా ఆఫీసులో పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్-1 (Salary: 8 K) లేడీ సిస్టమ్ ఆపరేటర్స్-2 (10K) ట్రైనింగ్ : సం.ప్ర : 10 AM - 5 PM Whatsapp No: 9700402102. AJR-041

WANTED

Lady Receptionist, Agents, Executives, LIC Agents, Rtd. Persons, Office Boy, Site Incharge - Salary + Commission. Contact : 96426 32296. AJR- 375096

WORK FROM HOME

Daily 2-3 hours Earn Extra income Be your own boss. Contact : 9440069234, 7981575779. AJR- 399533

WANTED BUSINESS INVESTORS

అద్భుత అవకాశం- మీ పెట్టుబడి Safety గా Year/ 6 Months Int Pay చేస్తూ 5 సం.లు Double 21/2 Y 50% లోన్ సౌకర్యము కలదు. మీ Principle Amount Pay Back Minimum 5,000/- to 2,00,000/- సం.ప్ర. సెల్ : 9642632296. AJR-375097

హిందూ పత్రిక కొరకు

గూడూరు, గూడూరు పరిసర ప్రాంతాలలో HINDU (హిందూ) పేపర్ కావలసిన వారు సం.ప్ర.: 9493999499, 7287038377. AJR -375199

కావేరినది పుష్కరాల యాత్ర

రామేశ్వరం 14-09-2017. 5 రోజులు. 12 క్షేత్రములు. 5,600/-. షిర్డీ యాత్ర-8రోజులు. కాశీ యాత్ర- 14రోజులు. సం.ప్ర.: శ్రీ సరస్వతి ట్రావెల్స్. సెల్ : 9949417238, 9949797907. AJR -277341

కావేరి పుష్కరాల బస్సు యాత్ర

మా స్పెషల్ బస్ యాత్ర తే.11-09-2017ది. 8రోజులు. టి.కి. రూ.7,550/-.రామేశ్వరం, మున్నార్, అల్లెప్పీ, కొచ్చిన్, త్రివేండ్రమ్, శ్రీరంగం. 3రోజులు. 21-09-17 టి.కి. రూ.3,200/- సం.ప్ర.: బొబ్బల శేషయ్య, సెల్ : 9866527640. AJR -431

కావేరి పుష్కర యాత్రలు

తేది.15-09-17 తమిళనాడు 4రోజులు 3,800/-. తేది.21-09-17 కర్ణాటక 4రోజులు 4,800/-. సం.ప్ర.: జీనాశివ సెల్ : 9394715052, 7780705344. AJR -386319

సర్వీసెస్

పశువుల దాణా

➡ అత్యధిక పాల దిగుబడి కోసం, చేపలు త్వరగా పెరుగుటకు కోసం, హై ప్రోటీన్, హై ఫ్యాట్ కలిగిన రాఘవేంద్ర ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్, చేబ్రోలు, గుంటూరు జిల్లా వారి ఉత్పత్తిగింజల చెక్కనే వాడండి. ఫోన్ : 9246524659 AJG-387981

BUSINESS OFFER

● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11695

CHANGE OF NAME

I Mrs. PADITHAM DHANASRI (Old Name), W/o Padidam chenchala Rao, R/o D.No. 18-458, Padmasali Street, Venkatagiri (P&M), Nellore Dt., A.P. Here by declared that I have changed my name as PADIDAM DHANASRI (New Name), My Passport No. B1754223, Issue Dt.:8-3-2000, Hyderabad.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

పంద్రాగస్టుకు శకటాల రూపకల్పనలో అధికారులు

● ప్రధానాంశంగా పథకాల ప్రగతి

నెల్లూరు (కలెక్టరేట్) : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు స్వాతంత్ర్యదినోత్సవ శకటాల రూపకల్పనలో నిమగ్నమయ్యాయి. వివిధ ప్రభుత్వ పథకాలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద చేపట్టిన పనులు, ఎస్సీ, ఎస్టీ బీసీ, కాపు కులాలకు రుణాలు, శిక్షణ కార్యక్రమాలు తదితర అంశాలను శకటాలపై ప్రదర్శిస్తారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పొదుపు గ్రూపులకు రుణ మాఫీ, పెట్టుబడి నిధి పంపిణీ, చంద్రన్న బీమా, బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ, సబ్‌ప్లాన్ నిధుల పనులు, జీవనోపాధి కల్పన, మొక్కల పెంపకం తదితర అంశాలను శకటాల రూపంలో చూపుతారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఉపాధిహామీ అమలు, పంట కుంటలు, నీరు-చెట్టు తదితర అంశాలను, సంక్షేమశాఖలు రుణాల పంపిణీ, శిక్షణ కార్యక్రమాల అమలు, లబ్ధిదారుల పురోభివృద్ధి ప్రదర్శనపై కసరత్తు చేస్తున్నారు. ఈసారి శకటాల ప్రదర్శనలో జీవనోపాధి కల్పన ప్రధానాంశం కానుంది. ఏఏ పద్ధతుల్లో జీవనోపాధి కల్పన చేస్తారో ప్రభుత్వశాఖలు వివరిస్తాయి. ఈ శకటాల రూపకల్పన గురించి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఆగష్టు 15న ఉత్తమ శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తారు.

మహిళాలోకానికి మచ్చ తెస్తున్న రోజా



రోజా మాస్క్ వేసుకున్న మహిళకు గాజులు తొడుగుతున్న నిర్మల

● మహిళ రిజర్వేషన్లపై ప్రభావం
● మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి నిర్మల
● గాంధీ బొమ్మ వద్ద వినూత్న నిరసన

నెల్లూరు (వేదాయపాళెం) : వైసీపీ ఎమ్మెల్యే రోజా మాటలు, చేష్టలు మహిళా లోకానికి మచ్చతెచ్చేలా ఉన్నాయని మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి నిర్మల పేర్కొన్నారు. మంత్రులు సోమిరెడ్డి, అఖిల ప్రియ పై రోజా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రోజా మాస్క్ ధరించిన మహిళకు పూలు, గాజులు వేసి రోజా ఒక మహిళ అని గుర్తు చేసేవిధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి అఖిల ప్రియ చుడీదార్ ధరించడంపై రోజా వ్యాఖ్యలు దారుణమన్నారు. మంత్రి సోమిరెడ్డి రైతుల సమస్యలు విడిచి నంద్యాలలో ఉన్నారనడం రోజా అజ్ఞానానికి నిదర్శనమన్నారు. నంద్యాలలోని పచ్చటి పొలాల్లో మదం పట్టిన ఏనుగులు సంచరిస్తుంటే వాటిని తరిమి కొట్టడానికి మంత్రి సోమిరెడ్డి అక్కడ ఉన్నారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తెస్తున్నామని, రోజా చేస్తున్న వ్యాఖ్యలు ప్రభావం మహిళా రిజర్వేషన్‌పై పడే ఆవకాశం ఉందన్నారు. ఇక నైనా రోజా నోరు అదుపులో పెట్టుకోకుంటే మహిళలు రాష్ట్రం నుంచి తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, భాగ్యమ్మ, నవీనా, రజిని, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎందరో సామాజిక సేవ చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. గొప్ప వారుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అందరిలో చిరస్థాయిగా ఉండిపోతున్నారు. కొందరు మరణించాక కూడా అలాంటి చిరంజీవులుగా నిలిచిపోతున్నారు. ప్రాణదాతలుగా మిగులుతున్నారు. తాము మరణించినా మరికొందరికి పునర్జన్మనిస్తున్నారు. అవయవదానం చేస్తూ కీర్తింపబడుతున్నారు. బ్రెయిన్‌డెత్ అయిన వారి అవయవాలను కుటుంబ సభ్యుల సహకారంతో పలువురికి అమర్చి ప్రాణాలను పోస్తున్న వైనం మనం చూస్తూనే ఉన్నాం. ఇటీవల అనేక మంది అవయవదానానికి ముందుకు వస్తున్నారు. తమ మరణానంతరం అవయవాల దానానికి అంగీకారపత్రాలు రాసిస్తున్నారు. ఈ చైతన్యం ప్రజల్లో రానురానూ పెరుగుతోంది. నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

- నెల్లూరు (వైద్యం)



శస్త్రచికిత్స ద్వారా అవయవాలు సేకరిస్తున్న వైద్యులు

- అవయవదానమే... ప్రాణదానం
- జిల్లాలో పెరుగుతున్న చైతన్యం
- నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

మరణించినా చిరంజీవులుగా..

తాము మరణించినా మరొకరికి ప్రాణం పోయాలన్న చైతన్యం కలుగుతోంది. గతంతో పోల్చితే అవయవ దానానికి ముందుకు వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మానవుడి శరీరంలో గుండె, కిడ్నీలు, లివర్, కళ్లు వంటి ప్రధాన అవయవాలు. ఇవి దెబ్బతినడంతో ఎంతోమంది మృత్యువాత పడుతున్నారు. ఆర్థికంగా ఉన్నా రోగులకైనా అలాంటి అవయవాలు లభించక ప్రాణాలు విడుస్తున్నారు. అలాంటి వారి పాలిట అవయవదాతలు ప్రాణదాతలవుతున్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన కేసుల్లో కుటుంబ సభ్యుల సహకారంతో తీసుకునేవి కొన్ని అయితే, అంగీకార పత్రాల ద్వారా లభించేవి మరి కొన్ని. నేత్రాలు, కిడ్నీలు, లివర్‌లను కొంత కాలం భద్రపరచి రోగులకు అమర్చే అవకాశం ఉంది. గుండె మాత్రం వెంటిలేటర్‌పై చివరి దశలో ఉన్న రోగి బంధువుల అనుమతితో అవసరమైన బాధితుడికి అమర్చాలి. జిల్లాలో శరీర అవయవాల నిల్వ (మల్టీపుల్ ఆర్గాన్) కేంద్రం అందుబాటులో లేదు. హైదరాబాద్ కేంద్రంగా మోహన్ ఫౌండేషన్ మాత్రమే ఈ పని చేస్తోంది. నెల్లూరులో బొల్లినేని(కిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అవయవాల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఒక కార్యాచరణను రూపొందించింది.

అవయవ దానంపై విస్తృత ప్రచారం



జిల్లా వ్యాప్తంగా అవయవ దానంపై ఆసుపత్రి తరపున విస్తృత ప్రచారం చేపడుతున్నాం. ఇప్పటికే నగరంలో అనేక కార్యక్రమాలు చేపట్టాం. ప్రజల్లో ఈ అవయవదానంపై చైతన్య రావాల్సిన అవసరం ఉంది. మొదటి సారిగా అసుపత్రిలో బ్రెయిన్‌డెత్ కేసుకు సంబంధించి గుండెను జాగ్రత్తగా సేకరించి విజయవంతంగా చెన్నై పోర్టీస్ ఆసుపత్రికి తరలించి రికార్డు సృష్టించాం. మానవతా దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి బ్రెయిన్ డెత్ కేసులకు సంబంధించి అవయవదానం చేసేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

- గిరి నాయుడు, బొల్లినేని (కిమ్స్) ఆసుపత్రి ఈడీ

● వ్యాధిగ్రస్థులెందరో..

జిల్లాలో కిడ్నీ, గుండె, లివర్, నేత్ర వ్యాధిగ్రస్థులు వేల సంఖ్యలో ఉన్నారు. వీరిలో 5వేల మందికి ఆయా అవయవాలు అవసరం. వాటిని సకాలంలో అమరిస్తే వారు ప్రాణాపాయం నుంచి బయటపడ వచ్చు. జిల్లాలో కిడ్నీ వ్యాధిగ్రస్థులు 60 వేల మంది ఉన్నట్టు అంచనా. వీరిలో రెండు కిడ్నీలూ చెడిపోయి ఏటా 2500 మంది వరకు మృత్యువాత పడుతున్నారు. వీరికి చట్ట ప్రకారం కుటుంబ సభ్యులు ఓ కిడ్నీ దానం చేసినా బతికే అవకాశం ఉంది. చైతన్యం లేకపోవడంతో 20 నుంచి 30శాతం మంది మాత్రమే అందుకు అంగీకరిస్తున్నారు.

సగం లివర్ ఇస్తే మార్పిడి



లివర్ మార్పిడి విధానం ఐదేళ్లుగా అందుబాటులో ఉంది. రక్త సంబంధీకులు సగం లివర్ ఇస్తే చాలు. చెడిపోయిన లివర్ స్థానే ఈ లివర్‌ను అమరిస్తే మూడు వారాల్లో లివర్ పెరిగి సాధారణ స్థాయికి వస్తుంది. ఈ శస్త్ర చికిత్స గ్లోబల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంది. నారాయణ ఆసుపత్రిలో అవయవదానానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. బ్రెయిన్ డెత్ అయిన కేసులను గుర్తించి వారి అవయవాల ద్వారా మరొకరికి ప్రాణ దానం చేసేలా ప్రోత్సహిస్తున్నాం.

- డాక్టర్ శ్రీరామ్‌సతీష్ , సూపరిండెంటెంట్, నారాయణ ఆసుపత్రి

అవయవ దాతలు వీరే...

- నెల్లూరు నగరానికి చెందిన సీపీఎం నాయకులు రాధాకృష్ణమూర్తి 2014 డిసెంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. బ్రెయిన్‌డెడ్ అయింది. ఆయన సతీమణి రమమ్మ, కుటుంబ సభ్యుల అనుమతితో ఆయన అవయవాలను నారాయణ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి దానం చేశారు. వైద్యులు ఆయన లివర్, కిడ్నీలు, నేత్రాలను సేకరించారు. లివర్‌ను, ఒక కిడ్నీని గ్లోబల్ ఆసుపత్రికి, మరో కిడ్నీని నారాయణ ఆసుప్రతికి దానం చేశారు. నేత్రాలను మోడరన్ ఐ ఆసుపత్రి సేకరించింది.
- కోవూరుకు చెందిన అడపాల మస్తానయ్య 2015 మేలో రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లిపోయారు. 'నారాయణ' ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెత్‌కు గురయ్యాడు. బాధితుని కుటుంబ సభ్యులకు అవయవదానంపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించింది. దీంతో మస్తానయ్య అవయవ దానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. సమ్మతిని తెలియచేశారు. లివర్, కిడ్నీ, కళ్లను సేకరించారు. లివర్‌ను హైదరాబాదు గ్లోబుల్‌ఆసుపత్రికి, ఓ కిడ్నీని తిరుపతిలోని సిమ్స్‌కు, మరో కిడ్నీని నారాయణ ఆసుపత్రిలో ఉన్న రోగులకు అమర్చారు. కళ్లను మోడరన్ ఐ ఆసుపత్రి సేకరించింది.
- సంగం మండలానికి చెందిన బీ సుభాషిణి ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెత్‌కు గురైంది. నారాయణ సూపర్ స్పెషాలిటీలో చేర్చారు. కుటుంబ సభ్యులు ఆమె అవయవదానానికి అంగీకరించారు. ఆమె నుంచి లివర్ సేకరించి చెన్నై అపోలో, మధురై ఆసుపత్రులకు, ఓ కిడ్నీని తిరుపతి సిమ్స్‌కు, మరో కిడ్నీని నారాయణ ఆసుపత్రి తరలించారు. అనంతరం రోగులకు వాటిని అమర్చారు.
- నెల్లూరుకు చెందిన జక్కాల శ్రీను 2016 జూలై 3వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై నారాయణ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెత్‌కు గురయ్యాడు. బాధితుని కుటుంబ సభ్యుల అనుమతితో కిడ్నీలను సేకరించారు.
- దొరవారిసత్రం మండలం కొత్తపల్లి ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం నారాయణమ్మ మిద్దెపై నుంచి కింద పడి కోమాలోకి వెళ్లింది. బాధితురాలిని బొల్లినేని(కిమ్స్) సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె బ్రెయిన్‌డెత్‌కు గురికావడంతో అవయవ దానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. జిల్లాలో మొదటి సారిగా బాధితురాలి గుండె, ఊపిరితిత్తులను సేకరించి వెంటనే హెలికాప్టర్ ద్వారా చెన్నై పోర్టీస్ ఆసుపత్రికి తరలించారు. లివర్‌ను విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి, కిడ్నీలను కిమ్స్ ఆసుపత్రిలోని ఓ బాధితునికి, నారాయణ ఆసుపత్రిలోని మరో బాధితునికి అమర్చారు. నేత్రాలను మోడరన్ ఐ ఆసుపత్రి సేకరించింది.
- 2016 డిసెంబర్‌లో చిట్టమూరు గ్రామం బీసీ కాలనీకి చెందిన మల్లి చెంగమ్మ రోడ్డు ప్రమాదానికి లోనై బ్రెయిన్‌డెత్‌కు గురైంది. బొల్లినేని ఆసుపత్రిలో ఆమె గుండె, కిడ్నీ, నేత్రాలను సేకరించారు.
- ఒంగోలుకు చెందిన పిల్లేటి సుబ్బారెడ్డి 2016లో బ్రెయిన్ డెత్‌కు గురికావడంతో నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బాధితుని నుంచి గుండె, లివర్, కిడ్నీ, కళ్లను సేకరించారు.
- నెల్లూరుకు చెందిన విజయకుమార్ అదే ఏడాది రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెత్‌కు గురి కావడంతో నారాయణ ఆసుపత్రిలో ఆయన లివర్, కిడ్నీ, కళ్లను సేకరించారు. ● 2017 జనవరిలో శ్రీహరిసుబ్బారెడ్డి బ్రెయిన్‌డెత్‌కు గురి కావడంతో ఆయన నుంచి లివర్, కిడ్నీ, కళ్లను నారాయణ ఆసుపత్రి సేకరించింది.
- ఇదే ఏడాది జనవరిలో విజయ్‌కుమార్ తీవ్ర అనారోగ్యానికి గురై అపస్మారక స్థితికి వెళ్లారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు లివర్, కిడ్నీ, కళ్లను సేకరించారు.

గుండె వ్యాధులకు సంబంధించి ఏటా రెండు వేల మందికిపైగా మృత్యువాత పడుతున్నారు. లివర్ పూర్తిగా దెబ్బతిని అవయవాన్ని మార్పిడి చేయించుకోలేక ఏటా 1500 మంది మరణిస్తున్నారు. ఇక రెండు నేత్రాలూ దెబ్బతిని చూపు కోల్పోయిన వారి సంఖ్య వెయ్యి మందికిపైగానే ఉంది. అలాంటి వారంతా అవయవ దాతల కోసం ఎదురుచూస్తున్నారు.

● అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు

జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేస్తున్నారు. నాలుగేళ్లలో 78కిపైగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తిచేశారు. బొల్లినేని (కిమ్స్) ఆసుపత్రిలో ఇప్పటి వరకు 25 శస్త్ర చికిత్సలు చేశారు. లివర్ మార్పిడి శస్త్ర చికిత్స సదుపాయం జిల్లాలో లేదు. చెన్నై, హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉంది. కుటుంబ సభ్యులెవరైనా సగం లివర్ ఇస్తే ఈ చికిత్స చేస్తారు. ఇందుకు రూ.15-20 లక్షల ఖర్చు అవుతుంది. జిల్లాలో ఇప్పటి వరకూ గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరగలేదు. బ్రైన్‌డెత్, వెంటిలేటర్‌పై ఉన్న వారి అనుమతితో చెన్నై, ముంబై, ఢిల్లీలోని ఎయిమ్స్ లో మాత్రమే చేస్తున్నారు. నేత్ర మార్పిడి శస్త్ర చికిత్స నెల్లూరులోని మోడరన్ ఐ కంటి వైద్యశాలలో చేస్తున్నారు.

● జీవన్‌దాన్ సంస్థ అనుమతిస్తేనే..

విజయవాడలో ఉన్న జీవన్‌దాన్ సంస్థ అవయవ దానం మార్పిడికి అనుమతులు ఇవ్వాలి. ఈ సంస్థకు ప్రభుత్వ గుర్తింపు ఉంది. ఈ సంస్థలో ఇప్పటికే వేల సంఖ్యలో అవయవాల కోసం బాధిత రోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వారిలో ఎక్కువగా కిడ్నీల తర్వాత నేత్ర బాధితులు ఉన్నారు. ప్రజల్లో కొంత మేర చైతన్యం పెరగడంతో 30శాతం మందికి అవయవాల మార్పిడి జరుగుతోంది. గుండె, లివర్, బాధితుల్లో ఒక్క శాతం మందికే అవయవాలు అందుతున్నాయి.

● ఏయే సమయాల్లో అమర్చాలి..

శరీరం నుంచి సేకరించిన భాగాలను చల్లని ద్రావకమైన యూడబ్ల్యూయూ సొల్యూషన్ ఉంచి ఐస్‌బాక్స్‌లో భద్రపరుస్తారు. అనంతరం ఆయా ప్రాంతాలకు తరలిస్తారు. బ్రెయిన్ డెత్ అయిన వ్యక్తి నుంచి అవయవాలు తీసేందుకు సుమారు 3గంటలు పడుతుంది. గుండె, కిడ్నీలు తీసిన 3గంటల్లో వ్యాధిగ్రస్తునికి అమర్చాలి. లివర్‌ను 5 నుంచి 8 గంటలలోపు శస్త్ర చికిత్స ద్వారా మార్చాలి. కిడ్నీలను రూ.15 నుంచి 18గంటలలోపు అమర్చాలి. అలాగే నేత్రాలు వారంపాటు నిల్వ ఉంచుకునే వీలుంటుంది.

● ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

అవయవ దానం చేయాలనుకునే వారు ముందస్తుగా కుటుంబ సభ్యులకూ, బంధువులకూ, స్నేహితులకూ సమాచారం అందించాలి. దానివల్ల దాత చనిపోయాక అవయవ దానం చేసేందుకు వీలుంటుంది. ప్రభుత్వం 2014లో జీవన్‌ధాన్ అనే పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దాతలు ముందుగానే వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రభుత్వం వారికి ఆర్గాన్ డోనర్ కార్డును అందజేస్తుంది. ఈ వెబ్‌సైట్‌లోనే అవయవాలు కావాల్సిన వారు నమోదు చేసుకుంటే వారికి ఒక సీరియల్ నెంబర్ ఇస్తారు. ఆ ప్రకారం వారికి ఆయా అవయవాలను అమర్చుతారు.

కిడ్నీల మార్పిడి చేస్తున్నాం



కిడ్నీల మార్పిడి విధానం నెల్లూరు నగరంలోని నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతోంది. కుటుంబ సభ్యులు ఎవరైనా ముందుకు వస్తే పరీక్షించి ఒక కిడ్నీ రోగికి అమరుస్తున్నాం. ఇప్పటికే 78 కిడ్నీలను బాధితులకు విజయవంతంగా అమర్చాం. వారు పూర్తిగా కోలుకుంటున్నారు. అవయవ దానంపై ఇప్పటికే నారాయణ ఆసపత్రి ద్వారా అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాం. జిల్లాలో ఎంతో మంది కిడ్నీ మార్పిడికి ఎదురు చేస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలి. నారాయణ ఆసుపత్రిలో ఈ అవయవాల సేకరణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం.

- డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కిడ్నీ వైద్య నిపుణులు, నారాయణ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి

● మానవ అవయవాల మార్పిడి చట్టం

2011లో భారత ప్రభుత్వం మానవ అవయవాల మార్పిడి చట్టానికి నూతన సవరణలు చేసింది. అవయవాలు ఇచ్చి పుచ్చుకునేందుకు అనుమతులు జారీ చేసింది.

గుండె మార్పిడులు



గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు హైదరాబాద్‌లోని కేర్, గ్లోబల్, నిమ్స్ ఆసుపత్రులలోనే చేస్తున్నారు. బ్రెయిన్‌డెత్, రోగుల అనుమతితో ఇలాంటి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. ఇందుకు రూ. 20 నుంచి 25 లక్షలకు పైగా ఖర్చు అవుతోంది. నెల్లూరు నగరంలోని బొల్లినేని (కిమ్స్) ఆసుపత్రిలో కూడా గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేసేలా ఇప్పటికే అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నాం. అనుమతి వస్తే నెల్లూరులోనూ గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తాం. ప్రభుత్వం కూడా ఇందుకు సహకరించాలి.

- డాక్టర్ శ్రీనివాసరాజు, బొల్లినేని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, గుండె వ్యాధి శస్త్ర చికిత్స నిపుణులు

వరుస సెలవులు.. ఖాతాదారుల అవస్థలు



ఏటీఎం వద్ద రద్దీ

వరుస సెలవులతో బ్యాంకులు శనివారం మూతపడ్డాయి. రెండో శనివారం, ఆదివారం, సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర దినోత్సవం కావడంతో నాలుగు రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి. తిరిగి బుధవారం తెరుచు కోనున్నాయి. దీంతో ఖాతాదారులు ఏటీఎంల వద్ద బారులు తీరారు. శనివారం గూడూరు లోని ఓ ఏటీఎం వద్ద ఇలా క్యూలో ఉన్నారు.

- గూడూరు

ఆదర్శం

నిరుపేద బిడ్డ నేడు ప్రాణదాత

డాక్టర్ షఫీ వైద్యశాల



పేదల డాక్టర్

ఎంబీబీఎస్ పూర్తి కాగానే కేరళ వెళ్లి ఏడాది కాలం ప్రాక్టీస్ చేశాడు. ఆత్మకూరులోని బి.సుందరరామిరెడ్డి వైద్యశాలలో మూడేళ్లు సేవలందించాడు. అనంతరం వింజమూరుకు రాజీవ్ నగర్ వైద్యశాల ఏర్పాటు చేసుకుని 24 ఏళ్లుగా సేవలందిస్తున్నాడు.

నామమాత్రపు ఫీజు

కేవలం రూ.50లు నామమాత్రపు ఫీజుతో బాషా వైద్య సేవలందిస్తున్నామన్నారు. తక్కువ ఫీజులతోనే శస్త్రచికిత్సలు, స్కానింగ్ వంటివి చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి సమయంలోనైనా విసుగు లేకుండా వైద్యం అందిస్తారని పేరుపొందారు.

ప్రజల్లో అపోహలు



వైద్యులందరూ తమ వద్దకు వచ్చిన రోగి ప్రాణాలను కాపాడడానికి శాయశక్తులా ప్రయత్ని స్తారు. వైద్యం వ్యాపారమైందన్నది ప్రజల అపోహ మాత్రమే. కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిలో తక్కువ ఫీజుతో వైద్యం చేస్తారంటే, రోగులకు నమ్మకం కలగడం లేదు.

- షఫీబాషా



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న షఫీ



ఓపీలో వేచి ఉన్న రోగులు

వింజమూరు: వైద్యం వ్యాపారంగా మారిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో ఓ వైద్యుడు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాడు. పేదరికం కారణంగా తాను ఎదుర్కొన్న కష్టాలను మరచి పోకుండా సాయపడుతున్నాడు. తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా అంకిత భావంతో కృషి చేస్తున్నాడు. పొదలకూరుకు చెందిన గౌస్ మొహిద్దీన్, జిలేఖ దంపతుల కుమారుడు షఫీ బాషా. బేల్దారి మేస్త్రీగా పనిచేసే గౌస్‌మొహిద్దీన్ తన కుమా రుడు సమాజంలో మంచి పేరు సాధించాలని కలలు కన్నాడు. తన కలలను సాకారం చేసుకోవడంలో భాగం గా కుమారుడని క్రమశిక్షణతో పెంచడంతోపాటు, ఎన్ని కష్టాలు ఎదురైనా వెరవకుండా కూలి పనులతో వచ్చే పైసాపైసా కూడబెట్టి కొడుకు ఉన్నత చదువులకు వినియో గించాడు.

చురుకైన విద్యార్థి

షఫీబాషా పొదలకూరులో 1-10వ తరగతి వరకు చదివాడు. గూడూరు లోని ఎస్ఆర్‌కే ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. తర గతిలో చురుకుగా ఉంటూ ప్రథమ స్థానంలో నిలిచేవాడు. పేదలకు చేతనైనంత సాయం చేయాలన్న చిన్ననాటి తలంపు, మల్లెపువ్వులాంటి యూనిఫాం తో ప్రశాంతంగా కనిపించే వైద్యులను చూసినపుడు కలిగిన ఆకర్షణే ఆయ నను వైద్య విద్య వైపు అడుగులు వేయించాయి. ఆ కలలు సాకారం చేసు కునేందుకు నిరంతరం సాధన చేసి విజయం సాధించాడు.తల్లిదండ్రుల ఆశ లకు జీవం పోస్తూ, ఎస్వీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి, కోర్సు పూర్తి చేశాడు.

దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకే

ఇన్ఫినిటీ సైకిల్ రైడ్

- కావలికి చేరిన యాత్ర
- శరీరానికే కానీ.. మనసుకు వైకల్యం కాదంటున్న వైనం
- మెహతా ఫౌండేషన్ చేయూత



ఇన్ఫినిటీ రైడ్‌లో దివ్యాంగులు

కావలి(క్రైం): సరిహద్దు భద్రతా దళాల్లో పనిచేస్తూ విధి నిర్వహణలో కాళ్లూ చేతులు కోల్పోయిన వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు మెహతా ఫౌండేషన్ హైదరాబాద్ టు తిరుపతి ఇన్ఫినిటీ సైకిల్ రైడ్ పేరుతో దివ్యాంగుల సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సైకిల్ యాత్ర శనివారం కావలికి చేరుకుంది. దివ్యాంగులు కృత్రిమ కాలు సాయంతో సైకిల్ రైడ్‌లో పాల్గొని గంటకు 30 కిలోమీటర్లు ప్రయాణిస్తారు. ఈ నేపథ్యంలో కావలి పట్టణంలోని మద్దూరుపాడు గాయత్రి టవర్స్‌లో ఆగిన వారిని ఆంధ్రజ్యోతి పలుకరించింది. మెహతా ఫౌండేషన్ డైరెక్టర్ గంగా మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన వ్యాపారవేత్త ఆదిత్యా మెహతా 2007లో జరిగిన బస్సు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్నాడు. కొంతకాలం డిప్రెషన్‌లో ఉన్న ఆయన 2013లో కృత్రిమ కాలు అమర్చుకొని సైక్లింగ్ నేర్చుకున్నారు. పారా సైక్లింగ్‌లో జాతీయ క్రీడాకారుడిగా ఎదిగి ఢిల్లీలో జరిగిన పారాసైక్లింగ్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున సిల్వర్ మెడల్ సాధించాడు. అనంతరం దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపి వారికి క్రీడలలో ప్రోత్సాహం అందించేందుకు మెహతా ఫౌండేషన్ స్థాపించారు. దివ్యాంగ క్రీడాకారుల కోసం నిధులుసేకరణలో భాగంగా ఇన్ఫినిటీ రైడ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014లో ఆదిత్యామెహతా ఒక్కరే కృత్రిమ కాలుతో కాశ్మీర్ టు కన్యాకుమారి సైకిల్‌యాత్ర చేపట్టారు. అనంతరం దివ్యాంగ క్రీడాకారులతో 2015లో బెంగుళూరు నుంచి హైదరాబాదుకు, 2016లో మనాలి నుంచి కాశ్మీర్‌లోని కార్‌దుంగ్లా వరకు ఇన్ఫినిటీ రైడ్‌లు నిర్వహించారు. 2017లో ఆగష్టు 9వ తేదీ హైదరాబాదులో బయలుదేరి 13వ తేదీ తిరుపతికి చేరుకునేలా 50మందికి పైగా సైక్లిస్టులతో సైకిల్‌యాత్ర చేపట్టారు. ఆదిత్యా మెహతా ఫౌండేషన్‌కు చెందిన దివ్యాంగ క్రీడాకారులు అభిషేక్, దివిజ్, హరీందర్ సింగ్‌లు 2017లో బెహరీన్‌లో జరిగిన పారా ఏషియన్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో వరుసగా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ యాత్రకు సారథ్యం వహిస్తున్న బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రెహమాన్ వహించారు. ఇందుకు ఏపీ పోలీస్ డీజీపీ సాంబశివరావు సహాయ సహకారాలు అందించారని తెలిపారు.

మనసుకు వైకల్యం లేదు



వైకల్యం శరీరానికే కాని మనసుకు కాదు. 2012లో జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ సెక్టార్‌లో విధులు ప్రెటోలింగ్ విధులు నిర్వహిస్తుం డగా లాండ్‌మైన్ పేలి కాలు కోల్పోయాను. అనంతరం బీఎస్ఎఫ్‌లో స్టోర్ కీపర్‌గా మార్చారు. మెహతా ఫౌండేషన్ సహకారంతో పారా సైక్లింగ్‌లో అంతర్జాతీయ క్రీడాకారుడిగా అభివృద్ధి సాధించా. 2017 ఫిబ్రవరిలో బెహరీన్‌లో జరిగిన ఏషియన్ పారాసైక్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించా.

- హరిందర్‌సింగ్, అంతర్జాతీయ పారా సైక్లిస్ట్

తొలిపంటలో చెంగాళమ్మకు భాగం

- ఓ రైతు భక్తి భావం

సూళ్లూరుపేట : ఆ రైతు తన కష్టార్జితంలో చెంగాళమ్మకు భాగం పంచుతున్నాడు. తన పొలంలో ఏ పంటవేసినా తొలికాపులో కొంత అమ్మణ్ణికి సమర్పించుకోవడం ఆనవాయితీగా అనుసరిస్తున్నాడు. దొరవారి సత్రం మండలం మేలనాలత్తూరు గ్రామానికి చెందిన నాగేళ్ల చెంగయ్యకు 4.6 ఎకరాల పొలం ఉంది. ఆ పొలంలో వేసే ప్రతి పంటలో కొంత చెంగాళమ్మ తల్లికి భాగంగా ఇస్తాడా ఆ రైతు. అలా ఏడాది తన పొలంలో కొంత మేర కూరగాయలు సాగుచేశాడు. తొలికాపు చేతికొచ్చింది. వెంటనే ఆ తొలికాపు కాయగూరలతో శనివారం ఆలయానికి వచ్చి అమ్మణ్ణికి సమర్పించుకున్నాడు. ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, సిబ్బందికి వాటిని అందజేసి అన్నదానానికి ఉపయోగించాలని విన్నవించాడు. ఆ రైతు భక్తి భావాన్ని పలువురు అభినందించారు.



కూర గాయాలను అమ్మణ్ణికి సమర్పిస్తున్న దొరవారి సత్రం రైతు చెంగయ్య

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పౌడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పౌడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పౌడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఐఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)


పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively. If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P \times \left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow$ P = ₹1600
When interest compounded half-yearly,
$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$
$= 1600 \times \frac{34481}{160000}$ = ₹ 344.81
$S.I = \frac{1600 \times 2 \times 10}{100}$ = ₹ 320
∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81
2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25 \times \frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.
$\frac{x}{20} + 5\left(\frac{1}{20} + \frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20} + 5 \times \frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \quad \Rightarrow x = 11$ days
3. (1) Let the duration of Journey be x hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \quad \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour
4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11}$ = ₹ 42
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168} \times 20 \times 2.5$ = ₹ 12.5
5. (5) Required probality
$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$
$= \frac{6 \times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :
6. (1) No. of male who likes Physics
$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414} \times 100\right)\%$
= 57.48% ≈ 57%
7. (2) Required total
$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$
$= 1800 \times \frac{62}{100} = 1116$
8. (2) Total no. of students who like English and Physics together
$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342
9. (5) Required ratio
= 13 : 8
10. (3) No. of students who like Mathematics
$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459
11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for (t–3) hours
Distance travelled by first train
= 150t km
Distance travelled by second train
= 200 (t–3) km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM
12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.
13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P = $50000 \times \frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47{,}500 \times \frac{85}{100}$ = ₹40,375
and additional discount for cash payment
$= 40{,}375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75
14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6} + \frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10} + \frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15} \times \frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

పచ్చదనం, పరిశుభ్రతలపై అవగాహన ర్యాలీ

కొడవలూరు: నార్తురాజుపాళెంలోని వెంకటేశ్వరా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రతపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరుగుదొడ్ల వాడకం,పరిసరాల పరిశుభ్రత,దోమల నివారణ, మురుగునీరు వంటి అంశాలతో ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బాబూనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడంవల్ల వారికి సామాజిక స్పృహ కలుగుతుందన్నారు.

ముంచిన ఖరీఫ్

- ఎండుతోన్న వరిపైరు
- నీరందని మొక్కజొన్న
- రైతుల డోలాయమానం

కోవూరు: కనిగిరి రిజర్వాయర్ పరిధిలో రైతులు వరి సాగుచేయడంతో డోలాయమాన పరిస్థితికి చేరుకున్నారు. గతంలో రెండో పంటను కూడా మొదటి పంట లాగే రైతులు సాగు చేసేవారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు తలెత్తడంతో రైతులు దిక్కుతోచని స్థితికి చేరుకొన్నారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్తు మోటారు బోర్ల కింద రైతులు పంట వేసి నేడు ఆకాశం వైపు అయోమయంగా చూస్తున్నారు. రెండోపంట వేయవద్దని వ్యవసాయాధికారులు ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక ప్రకటించి గ్రామాల్లో ప్రచారం సాగించారు. ఎడగారు సీజన్‌లో పత్తి, పచ్చిరొట్ట పైర్లు వేసుకోమని వ్యవసాయ శాఖ ప్రచారం చేసినప్పటికీ రైతులు పట్టించుకోలేదు. విత్తనాలు ఆన్‌లైన్ ద్వారా పొందే సదుపాయం ఉన్నప్పటికీ రైతులు పెడచెవిన పెట్టారు. కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం మండలాల పరిధిలో ఎక్కువ సంఖ్యలో కౌలురైతులు ఉన్నారు. కౌలురైతులు వ్యవసాయశాఖ అధికారుల నుంచి కల్టివేషన్ సర్టిఫికేట్లు తీసుకోవాల్సి ఉంది. కొద్ది మంది మాత్రమే సర్టిఫికేట్లు తీసుకోగలిగారు. ప్రతికూల పరిస్థితుల్ని అధిగమించి రైతులు సాగుకు దిగారు.



పంటస్థానంలో వెంపలి

రెండో పంటకు కనిగిరి రిజర్వాయర్ నీరు లేకపోవడంతో మోటార్లపైనే ఆధారపడి పంట పండించారు. తీరా కోతకు వచ్చే సమయంలో విద్యుత్తు మోటార్ల నుంచి పలుచోట్ల నీరందకపోవడంతో పంటల్ని ఎండబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

విస్తారంగా వెంపలి....

నియోజకవర్గ పరిధిలోని రెండో పంట వేయని పొలాలన్నీ వెంపలి చెట్లతో నిండిపోయాయి. మూడు దశాబ్దాలుగా రెండో పంట సాగుచేయని పరిస్థితి ఈ సీజన్‌లోనే తలెత్తిందని పలువురు చెబుతున్నారు. సోమశిల, కనిగిరి రిజర్వాయర్‌ల్లో నీరు అడుగంటడం, కాలువల మరమ్మతుల కోసం రెండో పంటకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దీంతో ఎప్పుడూ పచ్చగా కళకళలాడే పొలాలన్నీ వెంపలితో విస్తారంగా కన్పిస్తున్నాయి.


కనికరించని వర్షం

సాధారణంగా ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు కురుస్తాయి. ఈ ఏడాది వర్షాన్ని నమ్ముకొని రైతులు పొలం పనులు ప్రారంభించారు. వందలాది ఎకరాల్లో వరి పైరు సాగుచేశారు. వర్షం కురవకపోవడంతో తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ఫిల్టరు పాయింట్లు పనిచేస్తున్నప్పటికీ భూగర్భజలం అడుగంటే పరిస్థితి నెలకొనడమే కారణంగా భావిస్తున్నారు.




ఎండుతోన్న వరిపైరు

ఎండుతున్న మొక్కజొన్న



పాటూరు, కోవూరు గ్రామాల పొలిమేరలో సాగుచేసిన మొక్కజొన్న పంట సాగునీరు అందకపోవడంతో ఎండిపోతోంది. విద్యుత్తు మోటార్లపై ఆధారపడి రైతులు పంటను సాగుచేశారు. పంటకు సరిపడ నీరు అందకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితికి చేరుకొన్నారు.

మొక్కజొన్న వేశా...



సాగునీరు అందకపోవడంతో ఎకరా పొలంలో మొక్కజొన్న పంటను వేశా. వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్నను ఎంచుకొన్నాను. మరో నాలుగు ఎకరాల్లో వరినాట్లు వేశా. వర్షం కురవకపోవడంతో దిక్కుతోచని స్థితికి చేరుకొన్నాను. వర్షం కోసం ఎదురు చూస్తున్నా.

- నీలి శ్రీనివాసులు నాయుడు, రైతు, కోవూరు

వర్షం కోసం..



మా పొలంలో . నెల్లూరు జిలకర వేశాం. నీటి సమస్య ఉన్నప్పటికీ ధైర్యంగా దిగాను. పంట బాగా పండింది. ఇప్పుడు బోరులో నీరందడం లేదు. వాన కోసం ఎదురుచూస్తున్నాను.

- గాదిరాజు సుధాకర్, రైతు కోవూరు

జొన్నపై దృష్టి



కోవూరు చెరువు సమీపంలోని పొలంలో మొక్కజొన్న వేశాను. చెరువులో నీరు ఇంకిపోవడంతో జొన్న సాగు కష్టమవుతోంది. ఫిల్టరు పాయింట్ల నుంచి నీటిని వాడుతున్నాం. ఫిల్టరు పాయింట్లు కూడా ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. వరుణ దేవుని కటాక్షం కోసం ప్రార్థిస్తున్నాం.

- ముసలి సుధాకర్, రైతు, కోవూరు

కార్యాచరణ ప్రణాళిక ప్రచారం చేశాం

ఖరీఫ్ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను అప్పట్లో గ్రామాల్లో బాగాప్రచారం చేశాం. రైతుల సమస్యలకు పరిష్కారం చెప్పాం. విద్యుత్తు మోటార్ల కింద రెండున్నర వేల హెక్టార్లల్లో వరిపైరు సాగుచేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఎన్ఎల్ఆర్ 34449, ఎంటీయూ 1010, జేజీఎల్ 1798,ఎన్ఎల్ఆర్ 4024 (శ్వేత) రకాల్ని సాగు చేసుకోమని రైతుల్ని కోరాం. రైతులు మా మాట పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం పంటల్ని వేశారు.

- కుప్పయ్య వ్యవసాయాధికారి, కోవూరు

పంటల్ని కాపాడుతున్న మేకాలమ్మ

- ఆదివారం ప్రత్యేక పూజ



ఆకట్టుకొంటున్న మేకాలమ్మ ఆలయం

కోవూరు: వందల సంవత్సరాల కిందట నుంచి కోవూరు పొలిమేరలో కొలువైన మేకాలమ్మను రైతులు పంటలు వేసే సమయానికి ముందే పూజిస్తారు. పూజ పూర్తయితేనే వ్యవసాయపు పనులకు దిగుతారు. పంటలకు రక్షణగా మేకాలమ్మ నిలుస్తోందని రైతు సోదరుల గాఢ నమ్మకం. పలువురు రైతులు ఆదివారం పెద్ద సంఖ్యలో మొక్కు తీర్చుకోనున్నారు. పట్టణానికి పడమర వైపు పొలాల్లో పూర్వీకులు రాతి శిలల్ని ప్రతిష్ఠించారు. భారీ మర్రిచెట్టు నీడలో మేకాలమ్మ సేద తీరుతోందని భావిస్తారు. ఆలయం వెలుపల సైనికుని ఆకారంలో ఓ శిల ఉంది. కోవూరు రైతులు మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ప్రతీ మంగళ, ఆదివారాల్లో పూజలు చేస్తున్నారు. మొక్కులు తీర్చుకొంటున్నారు. పచ్చని పంట పొలాల మధ్య కాలువ గట్లను దాటి ఆలయం వద్దకు వెళ్తుంటే కొత్తగా వెళ్ళే భక్తులకు ఆనందానికి హద్దే ఉండదు. ఇక్కడ ఓ వేప చెట్టును రావి చెట్టును కలిపి పెంచుతూ రైతులు పూజలు చేస్తున్నారు. మేకాలమ్మే తమ పంటల్ని కాపాడుతోందని ఆ ప్రాంత రైతుల విశ్వాసం. మేకాలమ్మను నమ్ముకొన్నందు వల్లనే సుమారు వందేళ్ళ నుంచి ఏలాంటి ఆటంకం లేకుండా పంటలు బాగా పండుతున్నాయని రైతుల నమ్మకం.

టీడీపీ బలోపేతానికి కృషి : కోటంరెడ్డి

కొడవలూరు: మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేఖర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర తన మీద నమ్మకముంచి తెలుగుదేశం పార్టీ కొడవలూరు మండల అధ్యక్ష పదవి ఇచ్చారని చెప్పారు. వారి నమ్మకాన్ని వమ్ముచేకుండా మండలంలోని పార్టీ కార్యకర్తలందనీ కలుపుకొని ముందుకు వెళుతూ పార్టీలకతీతంగా మండల ప్రజలకు సేవ చేస్తానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ఫలాలను ప్రజలకు అందేటట్లు కృషి చేస్తానన్నారు.ఎన్నడూ లేనివిధంగా కోవూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మారుమూల గ్రామాలలో సైతం మట్టి రోడ్లు లేకుండా ఉండే విధంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.అంతేకాకుండా రైతుల సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసిన ప్రసాదు, మండల ప్రధాన కార్యదర్శి పాటూరు రమేష్, తెలుగు యువత మండల అధ్యక్షుడు గరికపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి చేయూత

కొడవలూరు:మండలంలోని మిక్కిలింపేట గ్రామంలో పదేళ్లుగా వరలక్ష్మి పోలియో వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకొన్న వికసిని ఫౌండేషన్ సభ్యుడు ఆ మహిళకు రూ. 4000 వేలు విలువ చేసే ట్రై-సైకిల్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వికసిని ఫౌండేషన్ సభ్యుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అంగవైకల్యంతో ఇదే విధంగా చాలా మంది బాధ పడుతున్నారని అలాంటి వారికి సాయం చేసేందకుకు దాతలు ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సుదీప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



వరలక్ష్మికి ట్రై-సైకిల్‌ను అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

భార్యపై భర్తదాడి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని మినగల్లు గ్రామంలో భార్యపై ఓ భర్త దాడిచేసిన సంఘటనపై శనివారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పాత మినగల్లుకు చెందిన ఏటూరి మస్తాన్నమ్మపై భర్త రమేష్ దాడిచేసి గాయపరిచినట్లు బుచ్చిపోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇళ్లకు దరఖాస్తులు

ఇందుకూరు పేట : మండలంలో ఎన్టీఆర్ ఇళ్లకు తీవ్ర డిమాండ్ ఏర్పడింది. 2016-17కి 220 ఇళ్లు, 2017-18కి 180 ఇళ్లు, 2018-19కి మరో 180 ఇళ్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఇళ్లకు దరఖాస్తులు చేసుకుంటుండడంతో మండల కార్యాలయం కిక్కిరిసింది. దీంతోపాటు ఎస్సీ,ఎస్టీలకు మరో 66 ఇళ్లు ప్రత్యేకంగా మంజూరు కావడంతో ఇళ్ల సీజన్ మొదలైనట్లు సందడి వాతావరణం కనిపిస్తుంది.

చంద్రన్నబీమా అందజేత

సూళ్లూరు పేట : సూళ్లూరుపేట కోళ్లమిట్టవాసి కె. కృష్ణయ్య మృతి చెందటంతో చంద్రన్నబీమా కింద అతని భార్యకు శనివారం 5వేల రూపాయలను అందజేశారు. కౌన్సిలర్లు మేడా అమరజ్యోతి, వాయులూరు సరసమ్మ, సీవో ప్రభాకర్ పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరం

ఉదయగిరి రూరల్: మానవ మనుగడ కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం వనంమనం కార్యక్రమంలో భాగంగా స్థానిక అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల సకాలంలో వర్షాలు కురవడంతోపాటు వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటి వాటికి కంచెలు ఏర్పాటు చేశారు.

గణనాథుడి ప్రతిమలు విక్రయానికి సిద్ధం


ఉదయగిరి ఆనకట్ట వద్ద విక్రయానికి సిద్ధంగా వినాయక ప్రతిమలు

ఉదయగిరి: వినాయక చవితి పండుగ సందర్భంగా విక్రయించేందుకు ఉదయగిరిలోని ఆనకట్ట సమీపంలో సిద్ధం చేశారు. రూ.5 నుంచి రూ.25 వేల వరకు విలువ కలిగిన వివిధ రకాల విగ్రహాలను విక్రయించేదుకు వ్యాపారులు ప్రదర్శనకు ఉంచారు.

వర్షం కోసం ఎదురుచూపులు

వింజమూరు: ఉదయగిరి నియోజకవర్గంలో మినుము, పెసర, కంది పంటలను స్థాజికు రైతులు దుక్కులు సిద్ధం చేస్తున్నారు. గతేడాది సాగు విస్తీర్ణం అధికస్థాయిలో ఉండగా ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, భూగర్భజలాలు అడుగంటిపోవడంతో సాగు విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లోనైనా వర్షాలు కురిస్తే సాగుకు సమాయత్తం కావాలనే ఆలోచనలో ఉన్నారు. తుపాన్‌లు ఏర్పడితే వర్షం పడుతుందనే ఆశతో ఉన్న రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. వ్యవసాయాధికారులు మాత్రం అరకొరగా కురిసిన ఈ వర్షాలకు కంది పంట సాగు చేయవచ్చని కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఎంత చేసినా వర్షం కురిస్తేనే కదా అని రైతులు అభిప్రాయపడుతున్నారు.



దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేస్తున్న భూమి

వాన సందేహమే..


ప్రస్తుత సీజన్‌కు వర్షాలు కురుస్తాయనేది సందేహమే. ఇప్పటికీ పూర్తిస్థాయిలో దుక్కులు దున్నేందుకు అవకాశం లేదు. మంచి వర్షం కురిస్తేనే ప్రయోజనకరంగా ఉంటుంది.

-రమేష్, కాటేపల్లి

బ్యాంకులు రుణాలు ఇవ్వాలి


పంటల సాగుకు పెట్టుబడులకు ఇబ్బందులు పడుతున్న రైతులకు బ్యాంకులు రుణాలిచ్చి ఆదుకోవాలి. దుక్కులు దున్నేందుకు కూడా కష్టతరంగా ఉంది.

- మల్లికార్జున, వన్నూరప్పపాళెం

వర్షాలు కురిస్తేనే సాగు


ఈ సీజన్‌లో వర్షాలు కురిస్తేనే సాగు వీలవుతుంది. ఇప్పటివరకు వర్షాల్లేకపోవడంతో భూములు గట్టిపడ్డాయి. అందువల్ల వర్షాలు కురుస్తేనే దుక్కులు చేసేందుకు అవకాశముంది.

- రమణారెడ్డి, బుక్కాపురం

• ఇంటర్వ్యూ



విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థులకు ఉపయుక్తం

ధనుంజయ, డెమాన్‌స్ట్రేటర్

?. పరిశీలనాత్మక విజ్ఞానం అంటే ఏమిటి.

!. సృష్టిలో ఒక అంశం ఎందుకు జరిగింది. ఎలా జరిగింది. అందుకు కారణాలు తదితర అంశాలను గుర్తించడమే పరిశీలనాత్మక విజ్ఞానం. ఈ ప్రదర్శనలో 20 రకాల అంశాలను ప్రదర్శిస్తున్నాం

?. ఏఏ తరగతుల విద్యార్థులకు ఉపయోగపడుతుంది.

!. ముఖ్యంగా 8-10వ తరగతి విద్యార్థులకు సంచార విజ్ఞాన ప్రదర్శన ఉపయుక్తంగా ఉంటుంది.

?. ఏ ఏ అంశాలు ప్రదర్శిస్తున్నారు.

!. వర్ణాంధత్వం, దృష్టి భ్రమలు, జ్ఞాపకశక్తి, దూరదృష్టి, హ్రస్వదృష్టి, ధ్వని ప్రసరణ తదితర అంశాలను ప్రదర్శిస్తున్నాం

?. జిల్లాలో ఎక్కడెక్కడ ప్రదర్శించారు.

!. వెంకటగిరి, గూడూరు, నెల్లూరు, ఆత్మకూరు మండలాల్లో ప్రదర్శనలు నిర్వహించాం..

- ఉదయగిరి

రుణాల రికవరీపై దృష్టిపెట్టండి


సమీక్షిస్తున్న ఏరియా కోఆర్డినేటర్ రత్నమ్మ

ఉదయగిరి: పొదుపు సంఘాల రుణాల రికవరీపై దృష్టి పెట్టాలని ప్రాంతీయ సమన్వయకర్త గానుగపెంట రత్నమ్మ సూచించారు. శనివారం స్థానిక పొదుపు కార్యాలయంలో వింజమూరు, మర్రిపాడు, దుత్తలూరు, సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు మండలాలకు చెందిన వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. స్త్రీనిధి, మొబైల్ బుక్‌కీపింగ్, అవెన్యూ ప్లాంటేషన్, హార్టికల్చర్, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు కాంతారావు, వైనారాత్, రమణారావు, శ్రీనివాసరావు, రోజ్‌మేరీ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికపై బెట్టింగ్ జోరు?

ఉదయగిరి రూరల్: క్రికెట్ బెట్టింగ్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపి, కేసులు నమోదు చేసినా పంటర్ల తీరుమారడం లేదు. ప్రస్తుతం నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపోటములపై పది రోజుల నుంచి బెట్టింగ్ ప్రారంభమైంది. మా పార్టీ గెలుస్తుందంటే మా పార్టీ గెలుస్తుందని బెట్టింగ్ కాస్తున్నారు. ఓవైపు అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రచార జోరు పెంచడంతో ఉప ఎన్నికపై బెట్టింగ్ జోరు ఊపందుకుంటోంది. 2014 సాధారణ ఎన్నికల్లో సైతం ఈ ప్రాంతంలో బెట్టింగ్‌లో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ప్రస్తుతం 1:3 స్థాయిలో పందేలు కాస్తున్నారు.

బెల్టు దుకాణాల నిర్మూలనపై అవగాహన

ఉదయగిరి రూరల్: అప్పసముద్రం గ్రామంలో శనివారం ఉదయగిరి ఎక్సైజ్ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో మద్యం బెల్టుషాపుల నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్టుషాపులతో పల్లెల్లో ప్రశాంత వాతావరణం కరువవుతోందని, వాటి నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే 9440902522 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సర్పంచ్ బక్కా రామక్క, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఎక్సైజ్ సిబ్బంది, పొదుపు గ్రూపు సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ నరసింహారావు

రేపు పంచాయతీ కార్యదర్శుల సమావేశం

ఉదయగిరి: నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ సమావేశం జరుగుతుందని జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు గంగవరపు శ్రీధర్‌చౌదరి శనివారం తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు హాజరై భవిష్యత్ కార్యాచరణపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

తాగునీటికి తంటాలు

ఉదయగిరి: బండగానిపల్లిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తాయని గ్రామస్తులు శనివారం తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రామాలయం వద్ద ఉన్న బోర్లలో తాగునీరు అడుగంటడంతో నీరు రావడంలేదని, అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి


సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

వింజమూరు: వింజమూరులోని శ్రీచైతన్య, నారాయణ పాఠశాలల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్యలో పాఠశాల చిన్నారులు గోపికా కృష్ణుల వేషధారణతో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులున్నారు.

గిరిపుత్రుల కష్టాలు తీరుస్తాం

వింజమూరు: నల్లగొండ్ల ఎస్టీ కాలనీలో నివసిస్తున్న గిరిపుత్రుల కష్టాలు తీరుస్తామని ఐటీడీఏ పీవో కమలకుమారి తెలిపారు. శుక్రవారం రాత్రి ఆమె జడ్పీటీసీ సభ్యుడు పీవీ నారాయణరెడ్డితో కలిసి కాలనీని సందర్శించింది. శిథిలావస్థకు చేరుకున్న పక్కాగృహాలు, వారి పరిస్థితులను పరిశీలించారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఎల్.నరస్వతిని కోరారు. పాఠశాలలకు దూరమైన విద్యార్థులను తల్లిదండ్రుల సహకారంతో సంగంలోని గురుకుల పాఠశాలలో చేర్పిస్తామన్నారు.

అగ్నిమాపక కేంద్రంలో సమస్యల దరువు

ఉదయగిరి: విపత్తుల సమయంలో సేవలందించే ఉదయగిరి అగ్నిమాపక కేంద్రంలో సమస్యలు తిష్ట వేయడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. 1993లో పట్టణ శివారులో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విష సర్పాలు, అడవిపందులు లోనికి వస్తున్నాయని సిబ్బంది వాపోతున్నారు.సిబ్బందికి క్వార్టర్లు నిర్మించకపోవడంతో అధిక అద్దెలు చెల్లించి పట్టణంలో నివాసముండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీతోపాటు, సిబ్బందికి క్వార్టర్స్ నిర్మించాలని కోరుతున్నారు.

ముళ్ల పొదలతో మూసుకుపోయిన రహదారులు

ఉదయగిరి రూరల్: బండగానిపల్లి, బిజ్జంపల్లి, చెర్లోపల్లి, చెరువుపల్లి, సర్వరాబాదు, వీరారెడ్డిపల్లి, తిరుమలాపురం, అప్పసముద్రం తదితర గ్రామాలకు వెళ్లే రహదారుల వెంట ముళ్ల పొదలు ఏపుగా పెరిగి పోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మలుపుల వద్ద ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉందంటున్నారు. దీంతో ఆయా మార్గాల్లో ద్విచక్ర వాహనాల్లో వెళ్లాలంటే భయమేస్తోందని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్లను తొలగించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


రోడ్డును కమ్మేసిన కంపచెట్లు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఉదయగిరి రూరల్: శ్రావణ శనివారం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుర్రపల్లి, గండిపాళెం, లింగాలదొన, అయ్యవారిపల్లి, అప్పసముద్రం, గుడినరవ, సున్నంవారిచింతల గ్రామాలతోపాటు ఉదయగిరి పట్టణంలోని సంతానలక్ష్మి, కోదండరామస్వామి, సాయిబాబా ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. వినోదాల కోసం ఖర్చులు అధికం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇష్టానికి వీల్లేదు..

- ఉచిత ఇసుకపై స్పష్టమైన ఆదేశాలు
- ప్రాంతాన్ని బట్టి ధర నిర్ణయం
- నిల్వ చేసినా, అధిక రేటుకు విక్రయించిన కేసులే
- సరిహద్దులు దాటిస్తే కఠిన చర్యలు
- పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో కమిటీ

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): ఇసుక ఉచితం.. అనే మాట ఇప్పటివరకు కాగితాలపైనే.. కానీ క్షేత్రస్థాయిలోనే అమలు కావడంలేదు. ఇసుక తరలింపుపై కచ్చితమైన ప్రణాళిక అధికారుల వద్ద లేకపోవడంతో కొందరు రూ.కోట్లు దండుకున్నారు. ఇదే క్రమంలో సరిహద్దులు కూడా దాటిస్తున్నారు. దీంతో పేదలకు మాత్రం ఇసుక అందలేదు. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. దీన్ని గమనించిన ప్రభుత్వం ఉచిత ఇసుకపై నిర్దిష్టమైన ప్రణాళికను ప్రకటించింది. ఇసుక ధరలను నిర్ణయించి ఆ ధరలకే అమ్మాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. అదే విధంగా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీని నియమించింది.



ఇసుక ధరలు సూచిస్తున్న పట్టిక

● ఇష్టారాజ్యం ఇక చెల్లదు..

ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుకను డబ్బులకు అమ్మడానికి వీల్లేదు. కేవలం లోడింగ్, రవాణా చార్జీలను మాత్రమే వసూలు చేయాలి. ఇప్పటి వరకూ లోడింగ్, రవాణా చార్జీలకు హద్దులు ఉండేవి కావు. ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేసేవారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక రూ.4వేలు పైగానే వసూలు చేసేవారు. అయితే అక్రమాలకు తావులేకుండా లోడింగ్, రవాణా చార్జీలను ప్రభుత్వం ప్రకటించింది. ఒక ట్రాక్టర్‌కు ఇసుక(మూడు క్యూబిక్ మీటర్లు- ఒక యూనిట్)ను లోడ్ చేస్తే రూ.300 మాత్రమే తీసుకోవాలని ఆదేశించింది. అలాగే లారీ(మూడు యూనిట్లు)కు లోడింగ్‌కు రూ.900 వసూలు చేయాలి. ఇక రవాణా చార్జీల కింద ట్రాక్టర్‌కు 5 కిలోమీటర్లలోపు అయితే రూ.400 వసూలు చేయాలి. అదే 10 కిలోమీటర్లలోపు అయితే రూ.600, 30 కిలోమీటర్ల వరకు అయితే రూ.1200, ఆపైన దూరం దాటితే ఒక్కో కిలోమీటర్‌కు రూ.30 చొప్పున తీసుకోవాలని సూచించింది. ఇంతకు మించి ఒక్క రూపాయి కూడా వసూలు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

● డంప్ చేసినా నేరమే..

క్వారీల నుంచి ఇసుకను తీసుకెళ్లి ప్రైవేటు ప్రాంతాల్లో డంప్ చేయడానికి వీల్లేదని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఎవరైనా అలా నిల్వ చేసి అమ్మకాలు జరుపుతుంటే దాన్ని నేరంగా పరిగణిస్తారు. వారిపై మైనింగ్ చట్టం కింద కేసులు కూడా పెట్టే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారికి రూ.2 లక్షలు జరిమానా విధించడంతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదు. కాగా అధిక మొత్తం డిమాండ్ చేస్తున్నా, ఇసుకను డంప్ చేస్తున్నా టోల్ ఫ్రీ నెంబర్ 1100కు ఫిర్యాదు చేయవచ్చని ప్రభుత్వం పేర్కొంది.

● ప్రాంతాన్ని బట్టి రేటు

జిల్లాలో మొత్తం 28 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. నెల్లూరు తర్వాత నాయుడుపేటలో ఇసుకకు డిమాండ్ ఎక్కువగా ఉంది. అక్కడ ఒక్క రీచ్ మాత్రమే ఉంది. మరో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం ఆత్మకూరులో ఇసుక తక్కువ ధరకు లభించనున్నది. నాయుడుపేట, కావలిలో గరిష్ట ధర పలుకుతుంది. ట్రాక్టర్ ఇసుక ఆత్మకూరులో రూ.1000గా ఉంటుంది. అదే నెల్లూరులో రూ.1200గానూ, గూడూరులో రూ.1500గానూ, నాయుడుపేట, కావలి ప్రాంతాల్లో రూ.1800గానూ ప్రభుత్వం నిర్ణయించింది.

● పర్యవేక్షణకు కమిటీ

ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కలెక్టర్ ముత్యాలరాజు చైర్మన్‌గా ఏర్పడే కమిటీలో మైనింగ్ ఏడీ కన్వీనర్ కాగా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, డీటీసీ శివరామ్‌ప్రసాద్, జలవనరుల శాఖ ఈఈ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఇకపై ప్రతి నెలా సమావేశమవుతుంది. నిర్ణీత ధరలకు ఇసుక అమ్మకాలు జరుగుతున్నాయా? లేక అధిక ధరలకు అమ్ముతున్నారా? అన్నది సమీక్షిస్తుంది. మండల స్థాయిలో ఉచిత ఇసుక పాలసీ సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు మండల కమిటీలను ఏర్పాటు చేసే బాధ్యత కలెక్టర్‌కు అప్పగించింది.అలానే జిల్లాలో కొత్త క్వారీలకు అనుమతినిచ్చే అధికారం కూడా కలెక్టర్‌కు అప్పగించింది ప్రభుత్వం. కాగా ఎస్పీగా రామకృష్ణ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో కొంత వరకూ అదుపులోకి వచ్చింది. అయితే సిలికా మాటున చెన్నైకు ఇంకా ఇసుక తరలుతూనే ఉంది. కానీ ఇప్పుడు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడంతో ఇకపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.



నెల్లూరు రూరల్ మండలం పొట్టెపాలెం రీచ్‌లో ఇసుక లోడింగ్ చేస్తున్న కూలీలు

చెక్కులు పంపిణీ చేసిన కలెక్టర్

నెల్లూరు (కలెక్టరేట్): నగరంలోని పొర్లుకట్టలో గత ఏడాది డిసెంబరు 31న బాణసంచా పేలుడు ఘటనలో మృతి చెందిన 14 మంది కుటుంబ సభ్యులకు 70 లక్షల విలువచేసే చెక్కులను కలెక్టర్ ముత్యాలరాజు శనివారం తన బంగ్లాలో పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతగా రూ.70 లక్షలు అందించామని, మిగిలిన పరిహారాన్ని ఈ రోజు ఇచ్చామన్నారు. కుటుంబ సభ్యులకు నగరపాలక సంస్థలో పొరుగు సేవల ఉద్యోగాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటసుబ్బయ్య, ఐటీడీఏ పీవో కేఎం. కమలకుమారి, నెల్లూరు తహసీల్దారు ముత్యం నరసింహులు, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల దశరధరామయ్య, ఉపాధ్యక్షుడు చేవూరి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు కేపీ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

నెల్లూరు (సాంస్కృతికం) : నగరంలోని ఎస్‌పార్క్ హోటల్‌లో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జీఎస్టీపై అవగాహన సదస్సు జరుగుతుందని నెల్లూరు జిల్లా కామర్స్‌అండ్ ట్రేడ్ ఫెడరేషన్ అధ్యక్షుడు దాసా లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఆడిటర్లు జీఎస్టీ సేవాకేంద్రం నిర్వాహకులు వ్యాపారులకు జీఎస్టీపై సలహాలు, సూచనలు అందచేస్తారని పేర్కొన్నారు.

వ్యవసాయశాఖ
ఏవోలు, ఏడీలకు పదోన్నతులు

గుంటూరు (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జోన్‌లోని వ్యవసాయశాఖ ఏవోలు, ఏడీలకు పదోన్నతులు కల్పిస్తూ ఆ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ ఆదేశాలు ఇచ్చారు. మండల వ్యవసాయశాఖఅధికారులుగా పని చేస్తున్న గుంటూరుజిల్లాకు చెందిన ప్రవీణ (అచ్చంపేట), శ్రీనివాసరావు (చిలకలూరిపేట), నెల్లూరుజిల్లాలో పని చేస్తున్న దేవసేనమ్మ, అనిత, కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న జయకృష్ణకు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లుగా పదోన్నతులుకల్పించారు. వీరిలో చిలకలూరిపేటలో పని చేస్తున్న శ్రీనివాసరావు మినహా మిగిలిన వారు ఏడీలుగా బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా బల్లికురవలో పని చేస్తున్న రవిబాబు, ఒంగోలు జేడీ కార్యాలయంలో పని చేస్తున్న సునీతలు ఏవోల నుంచి ఏడీలుగా పదోన్నతులు పొందుతున్నారు.

రేపు విద్యుత్ మీటర్ రీడర్స్ జిల్లా సదస్సు

నెల్లూరు (వేదాయపాళెం) : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ జిల్లా సదస్సు సోమవారం నగరంలోని బాలాజీ నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో జరుగుతుందని ఏపీ ఎస్‌పీడీసీఎల్ మీటర్ రీడర్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ హజరత్‌వలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో జిల్లాలోని మీటర్ రీడర్లందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,784
సవర (8 గ్రాములు)	-	22,272
వెండి కిలో ధర	-	42,100
వెండి గ్రాము ధర	-	42.10

చికెన్ ధరలు



వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	76
లేయర్	82
స్కిన్ చికెన్	126
స్కిన్‌లెస్ చికెన్	149
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	82
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	134
స్కిన్‌లెస్	158
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: 1200 రూపాయల నుంచి 2200 వరకు
పండ్లు: 800 రూపాయల నుంచి 1200 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:		78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:		6.283 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :		------------
అవుట్‌ఫ్లో	:	200 క్యూసెక్కులు
ఆవిరి	:	49 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం	: -------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	-------------
నెల్లూరుచెరువుకాలువ :	------------



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం





పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.

ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.


జంతర్‌మంతర్

1. కా్రపారం ▸............................
2. ఆయంల ▸............................
3. కరంర్పూ ▸............................


జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸......................
2. YRAE ▸......................
3. TECU ▸......................

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: విలోమం జంతర్‌మంతర్: 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్: 1. WOOL 2. YAER 3. CUTE

బుకీల నుంచి
కీలక సమాచారం

- ఆ ఐదుగురి నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు
- నేతల జాబితా సిద్ధం
- అజ్ఞాతంలోకి ప్రముఖులు
- బెట్టింగ్‌పై బిగుస్తున్న ఉచ్చు

నెల్లూరు (క్రైం) : క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఇప్పటికే ప్రధాన బుకీలు తొమ్మిది మంది, 21 మంది సాధారణ బుకీలు, 85 మంది పంటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో పలు కీలక అంశాలు, ఎవరెవరి పాత్ర ఎంత ఉందో తేలాల్సి ఉంది. దీంతో ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ కోర్టు అనుమతితో ప్రధాన బుకీలైన దేవళం కృష్ణసింగ్, షేక్.షంషీర్, ఉట్టుకూరు వెంకటరమేష్ అలియాస్ డీటీఎస్ రమేష్, తిన్నేరు రమేష్‌కుమార్, అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డిలను కస్టడీలోకి తీసుకున్నారు. వీరిని రహస్య స్థావరంలో విచారిస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక అంశాలు వెల్లడయ్యాయన్నది సమాచారం. ఈ బెట్టింగ్ వ్యవహారంలో ఇంకెంతమంది కీలకంగా వ్యవహరించారు..ఎంత మంది నేతలకు దీనిలో భాగస్వామ్యం ఉందన్న అంశాలు, పోలీసుల పాత్రపైన కూడా విచారణలో తెలిసిందంటున్నారు. బుకీలకు గతంలో ఉన్న ఆస్తులేమిటి, ప్రస్తుతం ఎక్కడెక్కడ, ఏ స్థాయిలో ఆస్తులు కూడబెట్టారన్న విషయాలను సేకరిస్తున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న బీవీనగర్‌కు చెందిన పంటర్లు కొండూరు అనిల్‌బాబు, షేక్ అక్బర్ పలు కీలకమైన విషయాలు తెలిపారు. కస్టడీలో ఉన్న ఐదుగురు బుకీలు కూడా ఇదే తరహా సమాచారం ఇవ్వడంతో ఈ బెట్టింగ్ వ్యవహారంలో వందలకోట్ల లావాదేవీలు జరిగినట్లు రూఢీ అవుతోంది. కొంతమంది రాజకీయ నాయకులు పోలీసు అధికారులకు లక్షల్లో నగదు అందించినట్లు విచారణలో తేలడంతో వారి జాబితా కూడా సిద్ధం చేశారన్నది సమాచారం. దీనికోసంగా న్యాయ నిపుణులను సంప్రదించి ఆస్తులతో పాటు కీలక వ్యక్తులను అదుపులోకి తీసుకునే అంశాలపై చర్చిస్తున్నారు. విచారణకు తీసుకున్న మూడు రోజుల్లోగా ఈ బెట్టింగ్ వ్యవహారంపై ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉందని తెలిసింది. జిల్లాలోని బుకీలతో పాటు వీరు ఇతర ప్రాంతాల్లో లావాదేవీలు నిర్వహించిన బుకీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. వీరిని కూడా ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలోనే విచారిస్తారని తెలిసింది. ఈ బెట్టింగ్ వ్యవహారం రాష్ట్రమంతా వ్యాపించడడంతో ఆయా జిల్లాల్లోని ప్రధాన బుకీలందరినీ అదుపులోకి తీసుకుంటున్నారు. సీఎం చంద్రబాబునాయుడు సైతం ఎస్పీ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించి ఈ కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరైనా సరే ఉపేక్షించవద్దని, కేసును పూర్తిస్థాయిలో విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. దీంతో ఇప్పటి వరకు తాము తప్పించుకున్నామనుకున్న నేతలు, పలువురు ఎమ్మెల్యేలలో ప్రకంపనలు మొదలయ్యాయి. ఈ కేసులో నుంచి తప్పించుకునేందుకు ఇప్పటికే వారు పైరవీలు ప్రారంభించినట్లు సమాచారం. అయితే ఎస్పీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరినీ వదిలేది లేదని, దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని ఇప్పటికే స్పష్టం చేశారు. కస్టడీలో ఉన్న నిందితుల విచారణ పూర్తయితే కేసు మూలాలు బహిర్గతమయ్యే అవకాశం ఉంది.

విద్యార్థి సంఘాల నేతలనూ విచారించాలి

నెల్లూరు (వేదాయపాళెం) : జిల్లాలో సంచలనంగా మారికి క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థి సంఘాల నేతలనూ విచారించాలని ఏపీ ప్రత్యేక హోదా విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డీ అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక అంబేద్కర్ భవన్‌లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పక్కదోవ పట్టించి కొన్ని కార్పొరేట్ పాఠశాలల మద్దతుతో కొన్ని విద్యార్థి సంఘాల నేతలు క్రికెట్ బెట్టింగుకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అటువంటి వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, ఆదినారాయణ, రమేష్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నాయుడుపేట: శ్రీ చైతన్య విద్యా సంస్థలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



వెంకటాచలంలో బాలకృష్ణుడు

రారా కృష్ణయ్య..!

● స్కూళ్లలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

బాల కృష్ణుల ముద్దుగొలిపే మాటలు.. గోపికల అల్లరి చేష్టలు... శ్రీకృష్ణాష్టమి ముందే వచ్చిందా అన్న రీతిలో జిల్లావ్యాప్తంగా స్కూళ్లలో వేడుకలు జరిగాయి. ఆదివారం నుంచి మూడు రోజులపాటు వరుస సెలవుల నేపథ్యంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శనివారం స్కూళ్లలో వేడుకలు జరిగాయి. పిల్లలందరూ శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో స్కూళ్లకు చేరు కున్నారు. పూజలనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

– ఆంధ్రజ్యోతి బృందం



ఆత్మకూరు : ఎంతమంది బాలకృష్ణులో..



నెల్లూరు : రుత్విక్‌ఎన్‌క్లేవ్‌లోని కిషోర్ రత్నం స్కూలులో ఉట్టి కొడుతూ..

తరగని భక్తి భావం..
తగ్గని భక్తజనం

కమలానంద భారతి స్వామికి భక్తుల బ్రహ్మరథం

డక్కిలి : హిందూమత పరిరక్షణ కోసం గ్రామ దేవాలయ సందర్శన రథయాత్రకు శ్రీకారం చుట్టిన హిందూదేవాలయ ప్రతిష్ఠాపన పీఠం పీఠాధిపతి కమలానంద భారతి స్వామి రథయాత్రకు ఊరూవాడా భక్తజనం బ్రహ్మరథం పడు తున్నారు. ఈ నెల 9వ తేదీన ప్రముఖ పుణ్య క్షేత్రం దేవునివెల్లంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి సన్నిధిలో ప్రారంభమైన రథయాత్ర భక్తజన జనసందోహం నడుమ వైభవంగా సాగుతోంది. గ్రామాల్లోకి కమలానంద స్వామి రథం ప్రవేశించగానే భక్తులు మేళతాళాలు, భజన బృందాలు ఆయనకు స్వాగతం పలుకు తున్నాయి. రథంనుంచి స్వామి నేరుగా గ్రామంలోని గుడిని సందర్శించి హిందూ ధర్మం గురించి భక్తులకు వివరిస్తున్నారు. శనివారం గ్రామ సందర్శన రథయాత్ర మండలంలోని సంగనపల్లి ఎస్టీకాలనీ, యల్లావజ్జల పల్లి, కమ్మపల్లి రోడ్డు సెంటరు, డక్కిలి, కందులవారిపల్లి, నరసనాయుడుపల్లి, వెంపటివారిపల్లి గ్రామాల్లో సాగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, ఆసుపత్రి సలహా కమిటీ ఛైర్మన్ చెలికం భాస్కరరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మేరిగరామయ్య, సుర్తాని కొండయ్య, గడ్డం వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



డక్కిలి ఎస్టీకాలనీలో సాయిబాబా మందిరంలో స్వామికి పూజలు నిర్వహిస్తున్న కమలానంద భారతి స్వామి



పైపులో దూరి సెల్ మాట్లాడుతున్న యువకులు

'సెల్లు' బంధం

సెల్‌ఫోన్‌కి మనిషికి నేడు విడదీయరాని బంధం ఏర్పడింది. నీవు లేక నేను లేనంటూ దాంతో మాట్లాడనిదే ఏ పనిచేయని స్థితికి మనిషి చేరుకున్నాడు. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్ర పోయేవరకు అది పక్కనుండాల్సిందే. ఈ బంధంతో అసలు బంధాలు, అనుబంధాలు కనుమరుగవుతున్నాయి. ఎక్కడా మాట్లాడటానికి వీలు లేదన్నట్లుగా ఇదిగో.. ఈ యువకులు ఇలా పైపులైన్లలో దూరేసి చరవాణిలో సంభాషిస్తున్నారు. ఈ దృశ్యం నెల్లూరు పొదలకూరు మార్గంలోని నగర శివార్లలో కనపించింది.

– ఫొటోలు :జకీర్

రూ.25 లక్షలతో మత్స్యసొసైటీ కార్యాలయం

● సాగరం చెరువు వద్ద స్థల పరిశీలన

అనంతసాగరం: అనంతసాగరం చెరువు వద్ద మత్స్యకార సొసైటీ కార్యాలయాన్ని నిర్మించేందుకు మత్స్యశాఖాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.25 లక్షలతో మత్స్య సొసైటీ కార్యాలయం, స్టాక్ రూమ్, సమావేశ మందిరం నిర్మాణానికి చెరువుకు ఎడమ వైపున మంచాలపల్లి సమీపంలో స్థల పరిశీలన చేశారు. సొసైటీ సమావేశాల నిర్వహణకు భవన సము దాయం నిర్మిస్తున్నట్లు మత్స్యశాఖాధికారులు పేర్కొన్నారు.

● ఇంటర్వ్యూ



బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

బాచిరెడ్డి, ఎస్ఐ

?. బెల్టుషాపుల నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

!. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నాం.

?. లైసెన్సులేకుండా వాహనాలు నడిపితే ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

!. మండలంలోని ప్రధానకూడళ్లలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం. లైసెన్సు లేని వాహనదారులకు జరిమానా విధిస్తున్నాం.

?. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదవుతున్నాయా

!. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఇప్పటికే పలు కేసులు నమోదు చేసి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం.

?. కోడిపందేలు, పేకాట స్థావరాలపై దాడులు చేస్తున్నారా?

!. వారానికోసారి వీటిపై ప్రత్యేక నిఘా పెడుతూ, అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపడుతున్నాం. అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చర్యలు తప్పవు.

- చేజర్ల

పక్కా ఇళ్ల లబ్ధిదారులకు వెసులుబాటు

● డీడీల చెల్లింపునకు గడువు పెంపు
● ఆగస్టు 19 వరకు గడువు పెంపు

,ఆత్మకూరు: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - ఎన్టీఆర్ నగర్‌లకు లబ్ధిదారులు తమ వాటాను చెల్లించేందుకు ఈ నెల 15 తుది గడువు కావడం, వరుస సెలవుల నేపథ్యంలో అయోమయం నెలకొంది. ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంక్‌లకు సెలవు ఉండడంతో డీడీలు చెల్లించే వెసులు బాటు లేక పక్కాగృహాలు రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. దాంతో అధికారులు మరో నాలుగు రోజుల పాటు గడువును 19వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఆ లోగా డీడీలు చెల్లిస్తే ఇళ్లకు అర్హత సాధించిన వారవుతారని కమిషనర్ వి.శ్రీనివాస రావు తెలిపారు.

100 మందే డీడీల చెల్లింపు

ఆత్మకూరు మున్సిపాలిటీలో 1028 మంది లబ్ధిదారులకు ఇల్లు కేటాయించారు. ఇప్పటివరకు కేవలం 100 మంది లబ్ధిదారులు మాత్రమే డీడీలు చెల్లించారు. తుది గడువు పొడిగించిన నేపథ్యంలో మరో వారం రోజుల్లో మిగిలిన లబ్ధిదారులు డీడీలు సమర్పించాలి. అయితే లబ్ధిదారులు ఆచితూచి స్పందిస్తున్నారు. కావున అధికారులు పక్కాగృహాల నిర్మాణాలపై లబ్ధిదారుల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తే గడువు లోగా డీడీలు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది.

డ్రైవింగ్ లైసెన్సు లేకుంటే కేసుల నమోదు

అనంతసాగరం: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. శనివారం ఆయన పాతదేవ రాయపల్లి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. సరైనపత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనాలకు జరిమానా విధించారు. లైసెన్సులు తప్పనిసరి అని, లేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముస్తాబవుతున్న గురుకుల పాఠశాల భవనం



ప్రారంభానికి సిద్ధమవుతున్న భవనం

అనంతసాగరం: సోమశిలలోని గిరిజన గురుకుల బాలుర పక్కా భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబవుతోంది. మూడేళ్ల క్రితం రూ.4.98 కోట్లతో గురుకుల పాఠశాల భవనం పనులు ప్రారంభమయ్యాయి. కాంట్రాక్టర్ పనులు అర్ధాంతరంగా ఆపివేయడంపై ప్రారంభానికి ముందే నిరుపయోగంగా మారుతున్న పక్కాభవనం అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఐటీడీఏ అధికారులు స్పందించారు. త్వరితగతిన పాఠశాల భవన పనులు పూర్తి చేసి పక్కాభవనంలో పాఠశాల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో పనులు పూర్తి చేసి రెండు నెలల్లో పాఠశాలను పక్కాభవనంలోకి మార్చేందుకు చర్యలు తీసుకున్నారు. పాఠశాల భవన సముదాయంలో పూర్తి చేయాల్సిన డార్మెటరీ, తాగునీటి పథకం, హాస్టల్ గదుల్లో ఫ్లోరింగ్, విద్యుత్ కనెక్షన్ పనులు అసంపూర్తిగా ఉండడంతో ప్రారంభోత్సవం ఆలస్యమయ్యేట్లు తెలుస్తోంది. అధికారుల పర్యవేక్షించి త్వరితగతిన నూతన భవనంలోకి పాఠశాలను మార్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

భక్తి శ్రద్ధలతో గో పూజ



గోపూజలో పాల్గొన్న గ్రామస్థులు

సంగం: సంగం ఆర్యవైశ్య బజార్‌లోని రామాలయంలో గీతా జ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమంలో భాగంగా శనివారం గోపూజ నిర్వహించారు. మహిళలు గోవు చుట్టు కోలాటం వేస్తు భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, పెంచలయ్య, పండరి భజన గురువు ఊయ్యాల కృష్ణయ్యదాస్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ని కృష్ణుని వేషధారణలో అలరించిన చిన్నారులు

సంగం: మండలంలోని దువ్వూరు ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూలు యాజమాన్యం ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులను కృష్ణుని వేషంలో అలంకరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉట్టి ఉత్సవం నిర్వహించారు. చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్యభామ రుక్మిణీ సమేత శ్రీకృష్ణులకు పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులను కృష్ణుడు, గోపికలుగా అలంకరించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కేవీ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న చిన్నారి

బోరు బాగు చేయించండి సారూ...



మరమ్మతులకు గురైన బోరు

సంగం: తరుణవాయి గిరిజన కాలనీలోని బోరుకు మరమ్మ తులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. గిరిజన కాలనీలో సుమారు 40 కుటుం బాలున్నా యి. కాలనీలో పంచాయితీ కొళాయిలతో పాటు. ఒక చేతి పంపు ఉంది. విద్యుత్ సమస్యల కారణంగా కొళాయిలకు సరిగా నీరు రాకపోవడంతో, బోరే దిక్కయింది. కొన్ని రోజుల క్రితం ఈ బోరు కూడా చెడిపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చేతిపంపును బాగు చేయించాలని కోరుతున్నారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు: 2017-18 విద్యా సంవత్సరానికి ఏపీఓఎస్ఎస్ ద్వారా ఒకే సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శ్రీషిర్డీసాయిరాం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎన్ రాజు తెలిపారు. ఈ కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులవుతారన్నారు. ఆసక్తి కలిగిన వారు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9440540910, 73821 43893 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రేపు గ్రామ కార్యదర్శుల సమావేశం

ఉదయగిరి: నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ సమావేశం జరుగుతుందని జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు గంగవరపు శ్రీధర్‌చౌదరి శనివారం తెలిపారు.

స్ఫూర్తి ప్రదాతలు

● నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం



అవయవదాత సుభాషిణి (ఫైల్)



అవయవదాత ఐతా కిరణ్‌కుమార్‌రెడ్డి, (ఫైల్)

సంగం: అవయవ దానం పలువురికి ప్రాణభిక్ష పెడుతుంది. అమూల్యమైన అవయవాలను, చనిపోయిన తరువాత దానం చేసేందుకు ముందుకువచ్చిన వారు ప్రాణ దాతలుగా మిగిలిపోతారు. ఈ కోవకు చెందిన వారే సంగం గ్రామానికి చెందిన బత్తూరు సుభాషిణి, పడమటిపాళెం గ్రామానికి చెందిన ఐతా కిరణ్‌కుమార్‌రెడ్డిలు, వీరిరువురూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి శాశ్వతంగా కోమాలోకి వెళ్లారు. అయితే వీరి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో కూడా , సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని ఎందరికో స్ఫూర్తినిచ్చారు. ఆగస్టు 13 ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా వారిని జిల్లా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

సంగం గ్రామానికి చెందిన బత్తూరు చిన్నా, సుభాషిణిలు నిరుపేద చేనేత కుటుంబం. వీరికి ఇద్దరు సంతానం. చేనేతతో జీవనం భారం కావడంతో చిన్నా ఆటో డ్రైవర్‌గా మారాడు. 2016 జనవరి 20న ఆటోలో కుటుంబ సభ్యులందరూ కలిసి నెల్లూరు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో సుభాషిణి తీవ్రంగా గాయపడి శాశ్వతంగా కోమాలోకి వెళ్లింది. ఆమె జీవించడం కష్టమని వైద్యులు నిర్ధారించారు. ఎటువంటి అవగాహనలేకున్నా ఆమె భర్త చిన్నా అవయవదానానికి అంగీకరించారు. సుభాషిణి నుంచి సేకరించి గుండె, మూత్రపిండాలు, కాలేయం, నేత్రాలు వంటి అవయవాలను చెన్నై, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు తరలించి ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి అమర్చారు. సుభాషిణి అవయవాలతో సుమారు ఆరుగురి ప్రాణాలు నిలిచాయి.

కిరణ్‌కుమార్‌రెడ్డి అవయవాలతో నలుగురికి ప్రాణభిక్ష

పడమటిపాళెం గ్రామానికి చెందిన ఐతా కిరణ్‌కుమార్‌రెడ్డి బైక్‌పై నెల్లూరు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లాడు. అతను బతికే అవకాశాలు లేవని తెలుసుకుని తల్లిదండ్రులు తల్లడిల్లారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నా కుమారుడి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో చెన్నై వైద్యులు అతని అవయవాలను సేకరించి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేశారు

ఉద్యాన పంటలకు

ఊపిరి పోసిన వర్షం



ఇటీవల కురిసిన వర్షాలకు చిగురించిన నిమ్మచెట్లు

చేజర్ల: ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు చెప్పడంతో రైతుల ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. జూన్‌లో కొద్దిగా వర్షాలు కురవడంతో వివిధ రకాల ఉద్యానవన పంటలను రైతులు సాగు చేశారు. తర్వాత మేఘాలు ముఖం చాటేశాయి. వర్షాలు కురవకపోవడంతో బలమైన గాలులకు భూమిలో తేమ ఆరిపోయింది.. వర్షాలు లేకపోవడంతో నిమ్మ, పత్తి తదితర పంటలు ఎండుదశకు చేరుకున్నాయి. ఒకానొక నిమ్మచెట్లపై ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో నాలుగు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులతో వాడుదశలో ఉన్న మొక్కలకు ప్రాణం పోసినట్లయింది. ఈ వర్షంతో మెట్ట రైతులు దుక్కులకు సన్నద్ధమయ్యారు.

వర్షం ఊరటనిచ్చింది

నిమ్మపంట ఆధారంగానే కుటుంబం గడుస్తోంది. ఎండ ఎక్కువ కావడంతో బోర్లు ఎండిపోయాయి. నీరు లేక చెట్లు ఎండుదశకు చేరుకున్న తరుణంలో కురిసిన తేలికపాటి వర్షాలు మేలు చేకూర్చాయి.

- గోపాల్, చేజర్ల

ప్రాణం పోసిన చిరుజల్లులు

ఉష్ణోగ్రతలు అధికం కావడంతో నిమ్మచెట్లు ఎండుముఖం పట్టాయి. బోర్లలో నీరు అడుగంటడంతో ఆశలు వదులుకున్నాం. అయితే గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షంతో కొంతమేర ఊరట కలిగింది .

- భాస్కర్, చిత్తలూరు

అంతర పంటలకు లాభం

నిమ్మ తోటలో దోస పంట అంతరపంటగా సాగు చేస్తున్నాం. ట్యాంకర్ల సాయంతో తడులందించినా ఫలితం లేకపోయింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం అంతరపంటలకు ఊరట నిచ్చింది.

- శివ, చిత్తలూరు

బ్యాంకులకు వరుస సెలవులు

- ఏటీఎంలు పని చేయకపోతే తప్పని తిప్పలు
- ఖాతాదారుల ఆందోళన

ఆత్మకూరు: బ్యాంక్‌లకు ఈ నెలలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా సెలవులు రానున్నాయి. 20 రోజుల వ్యవధిలో రెండు విడతలుగా వారం పాటు వరుస సెలవులు వస్తున్నాయి. సాధారణంగా బ్యాంకులకు రెండు రోజులు మించి సెలవులు రాకుండా చూస్తుంటారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మూడవ రోజు వస్తుంది. దాని వల్ల ఖాతాదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారు. ఈ నెల రోజుల వ్యవధిలో ఒక విడత ఏకంగా నాలుగు రోజులు, మరో విడత మూడు రోజులు వరుసగా సెలవులు వస్తున్నాయి. ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు, 25 నుంచి 27వ తేదీ వరకు సెలవులు ఉన్నట్లు బ్యాంకింగ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

ప్రతి నెల రెండవ శనివారం, నాల్గవ శనివారం బ్యాంకులకు పూర్తి సెలవులు ఇస్తున్నారు. ఆ ప్రకారం ఈ నెల 12న రెండవ శనివారం, 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి, 15వ తేదీన స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా సెలవులు ఉన్నాయి. గతంలో కృష్ణాష్టమి రోజున బ్యాంకులు పని చేసినా, గత ఏడాది ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించిన విషయం విదితమే. ఈ నెల 25న వినాయకచవితి, 26న నాల్గవ శనివారం, 27న ఆదివారం కావడంతో మూడు రోజులు సెలవులు వచ్చాయి. దీంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశాలున్నాయి. ఏటీఎంలు సక్రమంగా పని చేయకపోవడం, అవసరమైన మేరకు నగదు అందక ఇప్పటికే ప్రజలు అవస్థలు పడుతున్నారు. దానికితోడు వరుస సెలవులు, ఏటీఎంలు పని చేకపోతే ప్రజల అవస్థలు వర్ణనాతీతమే. కావున బ్యాంక్ అధికారులు సెలువు రోజుల్లో ఏటీఎంలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన మేర ఏటీఎంలలో నగదు ఉండేలా చూడాలని ఖాతాదారులు కోరుతున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు: స్థానిక మున్సిపల్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆత్మకూరు నాయకులు ఖాజారసూల్ ఎస్‌ఎఫ్‌ఐ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మూలి వెంగయ్య, ఆత్మకూరు నాగయ్య, నాగేంద్ర, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బాలకృష్ణ, ఆత్మకూరు గణేష్, హరికృష్ణ, గంగాధర్, నాగవినీత్, చిన్నబాబు, శ్రీకాంత్, జీవన్, బాలాజీ, మహీద్, శివప్రసాద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తప్పుచేస్తే చర్యలు తప్పవు

ఏఎస్‌పేట: అంగన్‌వాడీకార్యకర్తలు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి హెచ్చరించారు. శనివారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన అంగన్‌వాడీ అంకెల గారడీ అనే కథనంపై స్పందించిన ఆమె కావలియడవల్లి గ్రామంలోని జీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి పౌష్టికాహారం పంపిణీపై విచారించారు. రికార్డుల్లో తప్పులు ఉన్నట్లు గుర్తించామని, దీంతో అంగన్‌వాడీ కార్యకర్త జెనమ్మకు మెమో ఇచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకమీదట అంగన్‌వాడీకేంద్రాల్లో అవకతవకలు జరగకుండా హాజరుపట్టిక, పౌష్టికాహారం పంపిణీపై దృష్టిసారిస్తామన్నారు.

గ్రంథాలయ శాస్త్ర రూపశిల్పి రంగనాథన్



ఏఎస్‌పేట: రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న వికాస్ కళాశాల సిబ్బంది



ఆత్మకూరు: నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్ శ్రీనివాసరాజు, తదితరులు

అనంతసాగరం: గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ ఆదర్శప్రాయుడని గ్రంథాలయ అధికారి నారాయణ పేర్కొన్నారు. ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గ్రంథాలయాల అభివృద్ధికి ఎస్ఆర్ రంగనాథన్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులు, డైరెక్టర్ జిలానీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు: గ్రంథాలయ శాస్త్రపితామహులు పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 125వ జయంతిని పట్టణంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు అధ్యక్షతన నిర్వహించారు. విశ్రాంత గ్రంథాలయ పాలకుడు ఎ.గోవింద రెడ్డి తదితరులు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రంగ నాథన్ రచించిన వర్గీకరణ, సూచీకరణ, గ్రంథాలయ పంచ సూత్రాలను వివరించారు. ప్రభుత్వం 1957లో ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని తెలిపారు.

నంద్యాల ఉప ఎన్నికపై

బెట్టింగ్ జోరు?

ఉదయగిరి రూరల్: క్రికెట్ బెట్టింగ్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపి, కేసులు నమోదు చేసినా పంటర్ల తీరుమారడం లేదు. ప్రస్తుతం నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపోటములపై పది రోజుల నుంచీ బెట్టింగ్ ప్రారంభమైంది. మా పార్టీ గెలుస్తుందంటే మా పార్టీ గెలుస్తుందని బెట్టింగ్ కాస్తున్నారు. ఓవైపు అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రచార జోరు పెంచడంతో ఉప ఎన్నికపై బెట్టింగ్ జోరు ఊపందుకుంటోంది. 2014 సాధారణ ఎన్నికల్లో సైతం ఈ ప్రాంతంలో బెట్టింగ్‌లో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ప్రస్తుతం 1:3 స్థాయిలో పందేలు కాస్తున్నారు.

బెల్టు దుకాణాల నిర్మూలనపై అవగాహన

ఉదయగిరి రూరల్: అప్పసముద్రం గ్రామంలో శనివారం ఉదయగిరి ఎక్సైజ్ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో మద్యం బెల్టుషాపుల నిర్మూలనపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్టుషాపులతో పల్లెల్లో ప్రశాంత వాతావరణం కరువవుతోందని, వాటి నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే 9440902522 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సర్పంచ్ బక్కా రామక్క, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఎక్సైజ్ సిబ్బంది, పొదుపు గ్రూపు సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ నరసింహారావు

మొక్కుబడి పారిశుధ్యం

- గ్రామాల్లో పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

ఆత్మకూరు: రహదారి పక్కనే ఉన్న పేడదిబ్బలు... సమీపంలోనే నివాస గృహాలు. వర్షం పడితే దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి. దానికితోడు దోమల ఉధృతి. రోడ్డుకు ఇరువైపులా ఖాళీస్థలంలో చెట్లు పెంపకం చేపట్టాల్సిన అధికారులు, పేడదిబ్బలను వేస్తున్నా చూస్తూ ఊరుకోవడంతో నిరుపేదప్రజలు ఎవరిరి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. దానికితోడు పారిశుధ్యం పనులు మెరుగుపరచకపోవడంతో అంటురోగాల బెడద పొంచి ఉంది.

వర్షాకాలం ప్రారంభం కావడంతో వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి. వాటి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన స్థానిక సంస్థల పాలకుల్లో చలనం రావటం లేదు. మొక్కుబడిగా పారిశుధ్య నివారణ చర్యలు చేపడుతున్నారు. దోమల నివారణకు సాధారణ, ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేసుకొనే అవకాశం ప్రభుత్వం క ల్పించింది. నిధులు ఖర్చయిపోతున్నా దోమల నివారణ సాధ్యం కావడం లేదు. ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో మురుగుకాలువలు సక్రమంగా లేకపోవడం, ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయటం వల్ల పారిశుధ్యం క్షీణించి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో, కాల్వల్లో చెత్త వేయటం వంటి కారణాలతో కూడా దోమలు పెరిగిపోతున్నాయి. దోమల నివారణ కు చేపట్టాల్సిన చర్యలపై స్థానిక సంస్థలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నాయి. వాస్తవానికి దోమల నివారణకు కాల్వల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా నిరంతరం పూడికతీత పనులు చేపట్టాలి. మలాథియన్ ఆయిల్ బాల్స్, వేస్ట్ ఆయిల్ వేయాలి. మరుగుదొడ్ల ట్యాంకుల గొట్టాలకు వలలు కట్టడం, కాల్వల్లో దోమల లార్వాలు చనిపోయేందుకు బైటెక్స్, నువాన్ తదితర రసాయనాల చల్లాలి. దోమలు చనిపోయేందుకు ఫాగింగ్ చేయాలి. నీరు నిల్వ ఉండేచోట గంబూషియా చేపలు విడిచిపెట్టాల్సి ఉంది. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా నిరతరం చర్యలు తీసుకోవాలి. ఇలాంటి పనులు చేపట్టాల్సిన పంచాయతీలు మొక్కుబడి పనులతో సరిపెట్టుకుంటున్నాయి. దోమల నివారణకు, స్థానిక సంస్థలకు జనరల్ ఫండ్, ఆర్థిక సంఘాల నిధులు ఖర్చుచేసే వెసులుబాటున్నా, నిధులు దుర్వినియోగం అవుతున్నాయే తప్ప ప్రయోజనం కానరావడం లేదు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు సర్పంచులు, కార్యదర్శులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



దేపూరులో రోడ్డుపక్కనే పేడదిబ్బలు

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

పేడ దిబ్బలను తొలగించేందుకు ఏడు వారాల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. రావులకొల్లు, వాశిలి, నల్లపరెడ్డిపల్లి గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలుప్రారంభించాం దశల వారీగా అన్ని గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.

-నిర్మలాదేవి, ఎంపీడీవో, ఆత్మకూరు

నేడు అమ్మవారికి ప్రత్యేక పూజలు

గూడూరు(రూరల్): నేడు గూడూరు గ్రామ దేవత తాళమ్మకు ప్రత్యేక పూజలు, పల్లకి సేవ వైభవంగా నిర్వహించనున్నట్లు తాళమ్మ దేవస్థాన పాలక మండలి సభ్యులు తెలిపారు. శనివారం స్థానిక రాజావీధిలోని కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక బజారు వీధిలోని వాయిగుండ్ల సుబ్బారావు కుటుంబ సభ్యులు అమ్మవారికి మొక్కులు తీర్చుకునే క్రమంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు. అదే విధంగా అమ్మ వారికి ప్రత్యేక అలంకరణలో ఉంచి వైభవంగా పల్లకి సేవను జరపనున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు కమ్మిటి రఘురాం గౌడ్, తిరకాల నాగేశ్వరరావు, చెంచయ్య, రంగయ్య, బలరామయ్య, అర్జునయ్య, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలక మండలి సభ్యులు

అభాగ్యుల ఆకలితీరుస్తున్న అన్నదానాలు



వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న అన్నదానం

గూడూరు(రూరల్): అన్ని దానాలలోకి అన్నదానం గొప్పదని పెద్దలు చెబుతుంటారు. మనకు ఉన్నంతలో ఆకలిగా ఉన్న వారికి కడుపునిండా అన్నం పెడితే పుణ్యం వస్తుందని నమ్మకం. దీంతో పట్టణంలో నిరాదరణకు గురైన వారికి, భిక్షాటన చేసే వారికి, పేదలకు పలు ఆలయాలు, స్వచ్ఛంద సంస్థలు క్రమం తప్పకుండా అన్నదానం చేస్తున్నాయి. అభాగ్యుల కడుపు నింపుతున్నాయి. ఆకలి తీరుస్తున్నాయి. ప్రధానంగా గూడూరు రైల్వే జంక్షన్ కావడంతో పలు రాష్ట్రాలకు చెందిన రైళ్లు గూడూరు రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి. దూర ప్రాంతాల నుంచి ఎంతో మంది నిరాదరణకు గురైన వారు, భిక్షగాళ్లు, మతిస్థిమితం సరిగా లేని వారు గూడూరుకు చేరుకుంటారు. వీరు పట్టణంలో భిక్షాటన చేసుకుంటూ దొరికింది తింటూ రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండు, పాత బస్టాండు, బస్‌షెల్టర్లు తదితర ప్రాంతాలలో తలదాచుకుంటూ ఉంటారు. వీరి బాధలను గుర్తించిన పలు ఆలయాల నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు దాతల సహకారంతో వారి ఆకలిని తీర్చేందుకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానిక వీరభద్ర స్వామి ఆలయంలో ప్రతి మంగళవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తారు. అంతేకాకుండా దివ్యాంగులు, నడవలేని వృద్ధులకు సైతం వాహనం ద్వారా ఆహార పొట్లాలు అందజేస్తున్నారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రతి గురువారం క్రమం తప్పకుండా పేదలకు అన్నదాన కార్యక్రమం జరుపుతున్నారు. అదేవిధంగా స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిరాదరణకు గురైన వారికి, పేదలకు అన్నదానం చేపడుతున్నారు. ఆలయాలలోనే కాకుండా పలు స్వచ్ఛంద సంస్థలు తమకు తోచిన విధంగా ఆహార పొట్లాలను అందజేస్తూ ఆకలి తీరుస్తున్నారు. ఎంఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రతి ఆదివారం స్థానిక అంబేద్కర్ భవనం సమీపంలో పేదలకు ఆహారపొట్లాలను అందజేస్తున్నారు. అదేవిధంగా రెడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా దివ్యాంగులకు పల సరకులను అంద జేయడంతో పాటు ప్రతి రోజూ రాత్రి వేళల్లో మతిస్థిమితం లేనివారికి, నిరాదరణకు గురైన వారికి ఆహార పొట్లాలను అందజేస్తున్నారు. మైఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఎక్కడైనా ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి పేదలకు పంచిపెడుతూ వారి ఆకలిని తీరుస్తున్నారు. ఉన్నంతలో సేవచేసే వారిని పలువురు అభినందిస్తున్నారు.



చెన్నకేశవస్వామి ఆలయంలో అన్నదానం

సేవలను వీలైతే మనమూ చేద్దాం.. సాటి మనుషులకు అండగా నిలుద్దాం..



అన్నదానం చేస్తున్న ఎంఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు



అన్నదానం చేస్తున్న మైఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు



ఆహారం పొట్లాలు అందజేస్తున్న రెడ్ సేవా సంస్థ సభ్యులు

ఉపాధి పనుల రికార్డుల పరిశీలన

చిల్లకూరు: మండల పరిధిలోని తిప్పగుంటపాళెం గ్రామంలో శనివారం డ్వామా ఏపీడీ గోపి ఉపాధి పనులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులలో కేంద్ర బృందం ఉపాధి పనుల సంబంధించి మండల స్థాయి, గ్రామ స్థాయిలో రికార్డులను పరిశీలించనున్నారు. అందుకు సంబంధించి ముందుగా తమ సిబ్బందితో కలసి గ్రామస్థాయి రికార్డులను పరిశీలించామన్నారు. ఏపీవో గిరిబాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ప్రమాదకరం

గూడూరు(టౌన్): స్థానిక పూల తోట నుంచి బాలాజీ నగర్‌కు వెళ్లే ప్రాంతంలో ఉన్న కల్వర్టు ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వర్టుకు మధ్యలో రంధ్రం ఏర్పడింది. అధికారులు కల్వర్టును అభివృద్ధి పరచి ప్రమాదాలను నియంత్రించాలని కోరుతున్నారు.



ధ్వంసమైన కల్వర్టు

కోతులు, కుక్కలు, పందుల బెడద

గూడూరు: పట్టణంలో కుక్కలు, కోతులు, పందులు బెడదతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో మున్సిపల్ అధికారులు కోతులను పట్టి వేరే ప్రాంతాలకు తరలించారు. కుక్కలకు గర్భనిరోధక ఇంజక్షన్లు చేయించారు. అయినా విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కలు పెరిగిపోయి రోడ్లపై సంచరిస్తున్నాయి. రాత్రి సమయంలో ట్యూషన్ల నుంచి వెళ్లే విద్యార్థులు, పనులు ముగించుకొని అలాంటి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతులు పెరిగిపోవడంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. ఇళ్లల్లోకి, దుకాణాల్లోకి కోతులు ప్రవేశించి వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. తినుబండారాలను తీసుకెళ్లిపోతున్నాయి. అడ్డుకుంటే పైకి దూకి కరుస్తున్నాయి. పందుల బెడద మరీ ఎక్కువగా ఉంది. ఇప్పటికే దోమలు ప్రబలి అంటువ్యాధులు సోకుతున్నాయి. మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలు ఎక్కడ సోకుతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏయే రెడ్డి స్టేడియం రోడ్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కుక్కలు, కోతులు, పందుల బెడద నుంచి పలువురు పట్టణ ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



గోడల మీద కోతుల గుంపులు



వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

చిట్కాలు పాటిస్తే బోధన సులభం

కోట : ఉపాధ్యాయులు కొన్ని చిట్కాలను పాటిస్తే బోధన సులభతరమవుతుందని తమిళనాడుకు చెందిన ప్రముఖ పుస్తక రచయితలు బాలమురుగన్, రూబెన్ అన్నారు. కోటలోని ప్రగతి విద్యాసంస్థల్లో శనివారం ఆంగ్ల బోధనచేసే ఉపాధ్యాయులకు సులభతర బోధనపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల మురుగన్, రూబెన్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ మార్పులకు అనుగుణంగా విద్యా బోధన జరగాలన్నారు. దీనిదృష్టిలో ఉంచుకొని సబ్జెక్టులపై ప్రత్యేక అవగాహన కలిగి ఉంటే సులభతరం బోధన చేయవచ్చని వివరించారు. ఇందుకు సంబంధించిన కొన్ని పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. వాటిని అధ్యయనం చేయాలని తెలిపారు. పాఠాలు బోధించే విధానాన్ని ప్రయోగాత్మకంగా బోధనచేసి ఉపాధ్యాయులకు సూచించారు. మంచి సమాజనిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రచయిత బాలమురుగన్

వైభవంగా శోభాయాత్ర


శ్రీకృష్ణుడి వేషధారణలలో చిన్నారులు


రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు

గూడూరు: వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శనివారం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా స్థానిక డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో శ్రీకృష్ణవేషధారణ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో పట్టణంలోని ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి. వివేకానందపాఠశాల, సరస్వతీ శిశు మందిర్, గ్రీన్‌వ్యాలీ, రవీంద్రభారతి, నారాయణ తదితర పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. చిన్నారులు వేషధారణలలో పోటీలలో పాల్గొనగా, న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేశారు. అనంతరం ట్రాక్టర్లపై వివిధ రకాల సెట్టింగ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో శోభాయమానంగా యాత్ర నిర్వహించారు. శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని తెలిపేలా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఈ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ యాత్ర డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలు నుంచి ఐసీఎస్ రోడ్డు, ఆసుపత్రి రోడ్డు, గాంధీబొమ్మ, రాజావీధి, కోనేటిమిట్టల మీదుగా సాగి తిరిగి డీఎన్ఆర్ వద్దకు చేరుకుని ముగిసింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు మల్లెమాల మురళీరెడ్డి, మరుళీ నాయుడు, నవీన్‌జయకుమార్, పేరం శ్రీలక్ష్మీ, ప్రసాద్‌రెడ్డి, మురళీరాజు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, మనోజ్‌కుమార్, రమణారెడ్డి, కృష్ణంరాజు, కార్యకర్తలు, వివిధ పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, డీన్ రబ్బానీ, ఉపాధ్యాయుడు శేఖర్ తదిరులు పాల్గొన్నారు.


శ్రీకృష్ణుడి వేషధారణలో విద్యార్థులు

వైసీపీ తీర్థం పుచ్చుకున్న దశరథరామిరెడ్డి

కోట : కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి శనివారం నంద్యాలలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు జగన్‌మోహన్‌రెడ్డి దశరథరామిరెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గూడూరు సమన్వయకర్త మేరిగ మురళీ, కోట ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ నాయకులంతా నంద్యాలలో వైసీపీలో చేరారు. దశరథరామిరెడ్డితోపాటు ఆయన సోదరుడు రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిశేషారెడ్డి, రాజేష్‌రెడ్డి, సతీష్, భరత్‌రెడ్డి తమ అనుచరులతో పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషిచేస్తామని వివరించారు.

పెంచలకోన ముస్తాబు

రాపూరు: పెనుశిల లక్ష్మీ నృసింహ క్షేత్రంలో మంగళ వారం కృష్ణాష్టమి వేడుకలకు శ్రీవారి ఆలయం ముస్తాబవుతోంది. కృష్ణాష్టమి సందర్భంగా శేషవాహనంపై స్వామివారు కృష్ణావ తారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 9గంటలకు నవకలశ స్నపన తిరుమంజనం, సాయంత్రం 5గంటలకు ఉట్టి మహోత్సవం, రాత్రి 7గంటలకు శేషవాహన సేవ జరగనుందని ఆలయ ఈవో శనగవరం శ్రీరామమూర్తి తెలియజేశారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ సృష్టికర్త చంద్రబాబే: ఎమ్మెల్యే

కోట : నిరుపేద బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకునేందుకుగాను మొట్టమొదటిసారిగా బ్రాహ్మణకార్పోరేషన్ ప్రవేశపెట్టిన ఘనత ఒక్క సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని విద్యానగర్‌లో శనివారం 40 లక్షల రూపాయల విలువతో నిర్మించనున్న బ్రాహ్మణ భవన్‌కు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేద బ్రాహ్మణుల పట్ల ఏ రోజూ శ్రద్ధ చూపిన దాఖలాలు లేవన్నారు. బ్రాహ్మణుల స్థితిగతులను తెలుసుకున్న సీఎం చంద్రబాబునాయుడు వారికోసం రాష్ట్రంలో నేరుగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. నియోజకవర్గంలోని ఈ కార్పొరేషన్ల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు.


కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే

ఈ కార్పొరేషన్‌కు ప్రభుత్వం నుంచి మరెన్ని నిధులు తెప్పించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పేదలపట్ల దాతృత్వం చాటుకొని ప్రస్తుత రోజుల్లో లక్షల రూపాయలు విలువ చేసే భూమిని బ్రాహ్మణభవన్ నిర్మాణానికి దాతృత్వంగా ఇచ్చిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి అభినంద నీయుడన్నారు. అలాంటి దాతలు ఎంతోమంది ముందుకొచ్చి ఈ బ్రాహ్మణ భవనానికి విరాళాలు రూపంలో కానుకలు అందజేసి సహకరించాలన్నారు. ఇక్కడ నిర్మించబోయే భవనానికి తనవంతు లక్ష రూపా యలను విరాళంగా ఇస్తున్నానని ఎమ్మెల్యే ప్రకటించారు.

ప్రత్యేక హోమాలు : బ్రాహ్మణ భవనం నిర్మించబోయే ఇక్కడి స్థలంలో స్థానిక పట్టాభిరామ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఈ హోమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థలదాత పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి దంపతులు విశేష పూజలు చేశారు. పట్టాభిరామ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులతోపాటు టీడీపీ కన్వీనర్ సర్వోత్తమ రెడ్డి, జడ్పీటీసీ ప్రసాద్‌గౌడ్‌లతోపాటు పలువురు నాయకులు, దాతలు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

కోట : మండల పరిధిలోని విద్యానగర్ బాలభారతీ, ఆదిశంకర టెక్నోస్కూల్, కోటలోని ప్రగతి విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు కర్రా శ్రీనివాసమూర్తి, పసుపులేటి కిషోర్, ప్రిన్సిపాల్ ఉషారాణిల ఆధ్వర్యంలో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో నృత్య ప్రదర్శనలు చేశారు. భగవద్గీత శ్లోకాలు, తెలుగుపంద్య పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పలువురు చిన్నారులు అద్భుతమైన నృత్యాలు చేయడంతో కళాశాల యాజమాన్యం అభినందించి మెమెంటోలు బహుకరించారు. అనంతరం స్థానిక ఆదిశంకర పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉట్టి మహోత్సవం నిర్వహించారు.



ఆదిశంకర టెక్నో స్కూల్‌లో శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

విద్యార్థి గణనపై జిల్లా కో- ఆర్డినేటర్ సమీక్ష

కలువాయి : విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న విద్యార్థి గణనపై శనివారం ఎస్ఎస్ఏ సహిత విద్యా జిల్లా అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ యు.సుధాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జిల్లా విద్యాశాఖ ఇచ్చిన 568 మంది పిల్లలపై సర్వే నిర్వహించగా వారిలో బడిలో నమోదు-159, వలసలు-121, వయస్సు పైబడిన వారు -196, మరణం-6, వయస్సు తక్కువ వారు-7, ఇతర ప్రదేశల్లో చదివేవారు-34, వివాహమైన వారు- 15, బడి బయట పిల్లలు-29, అసలు గ్రామంలో లేనివారు-1గా సర్వేలో తేలినట్లు ఆయన వివరించారు. ఈ నివేదికను ఈనెల 16వతేదీ నాటికి జిల్లా విద్యాశాఖకు పంపాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ యానాదయ్య, సీఆర్పీలు నాగేశ్వరావు, శ్రీహరి, మహేష్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, ఆనంద్, ఏవీ. కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

చూడ రండమ్మా.. వచ్చాడమ్మా కృష్ణుడు..

పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



ఉట్టి కొడుతున్న చిన్నికృష్ణుడు



కృష్ణుడి కోసం గోపికల ఎదురుచూపు

ముద్దుముద్దు గోపికలు, మధ్యలో కృష్ణుడు ఇలా చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ముందస్తు కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల్లో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఉట్టి మహోత్సవం నిర్వహించారు. కృష్ణుడి వేషధారులు ఉట్టి కొట్టేందుకు ఉత్సాహం చూపించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి రవీంద్రబాబు, ఏజీఎం శ్రీకాంత్, డీన్ శ్రీనివాసరావు, ఏవో దాసరి ప్రభాకర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్రీదేవి, దివ్య, పీడీలు సంతోష్, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

- నాయుడుపేట

యువకుడికి గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్

సూళ్లూరుపేట : మాంబట్టు సెజ్‌లోని అపాచీ కర్మాగారంలో ఇంటర్వ్యూకు వెళ్తున్న ఓ యువకుడు ప్రమాదం భారీనపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. మండల పరిధిలోని డేగావారికండ్రిగకు చెందిన గొల్ల రమేష్ (25) అపాచీ కర్మాగారంలో శనివారం ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ఉదయాన్నే బయలుదేరాడు. ఓ ఆటోలో ఉచ్చూరుకు వెళ్లి అక్కడ అపాచీకి వెళ్లే బస్సులో ఎక్కబోయాడు అయితే ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. 108 సిబ్బంది పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపచేశారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

పేటలో ట్రాఫిక్ 'పద్మవ్యూహం'

● పాఠశాలల సమయంలో మరింత జఠిలం ● విస్మరించిన ఆటో.. భారీ వాహనాల పట్టణ ప్రవేశ సమయం



పిళ్లారిగుడివీధిలో నిలిచిపోయిన ట్రాఫిక్

నాయుడుపేట : నాయుడుపేట ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. 19.4 కిలోమీటర్ల పట్టణ వైశాల్యంలో విద్యాలయాలు, వాణిజ్యాలు, బ్యాంకులు కేంద్రీకృతమై ఉండటంతో ట్రాఫిక్ మరింత జఠిలంగా తయారైంది. గతంలో పట్టణంలో పాత రోడ్లే ఇప్పటికి విస్తరణ లేకుండా ఉండటం ఉన్న రోడ్డు కూడా ఆక్రమణలకు కుచించుకుపోవడంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. పట్టణంలో దాదాపు 65వేల మంది జనాభా, దాదాపు 7వేల మోటారు సైకిళ్లు, దాదాపు 2,500 ఆటోలు, కార్లు 500, ఎడ్లబండ్లు 70, ప్రతి రోజు పట్టణంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇవే కాకుండా పరిసర ప్రాంతాల నుంచికాకుండా వాహనాలు, లారీలు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తాయి.

భారీ వాహనాల పట్టణ ప్రవేశం : పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గతంలో పోలీస్ అధికారులు సమీక్షించి ప్రధానంగా పాఠశాలల సమయాలలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు భారీ వాహనాలను, ఆటోలను, లారీలను, ఎడ్లబండ్లను నిషేధించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద, గాంధీమందిరం వద్ద పోలీసులు బారికేడ్‌లను ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆయా సమయాలలో ఆ పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా వెళ్లేవారు. ఆటోలు పట్టణంలో రాకపోకలు సాగించేందుకు కొన్ని ఆటోలకు పోలీసు నెంబర్లను ఇచ్చి ఉన్నారు. అవి మాత్రమే పట్టణంలో రాకపోకలు సాగించాల్సి ఉంది. అయినప్పటికి నేడు ప్రతి ఆటో పట్టణంలోని అన్ని వీధుల్లో స్పీడ్‌తో రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం నిషేదించిన వాహనాల సమయం అందరూ పూర్తిగా మరచిపోవడంతో ఆ వాహనాలు ఇష్టారాజ్యంగా పట్టణంలో రాకపోకలు సాగిస్తుండటంతో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు హడలెత్తిపోతున్నారు.

తల్లిదండ్రుల భయం : తమ పిల్లలు పాఠశాలల రాకపోకలకు ఉన్న ట్రాఫిక్‌తో వారు భయందోళనకు గురవుతున్నారు. గతంలో భారీ వాహనాలు, నిషేధించిన ఇతర వాహనాలు పాఠశాలల రాకపోకల సమయంలో పటిష్ఠంగా నిషేధిస్తే ట్రాఫిక్ సమస్యలు తీరడంతోపాటు విద్యార్థులు ప్రశాంతంగా పాఠశాలలకు వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తితే చిన్నదర్గావీధి, ఆంధ్రాబ్యాంక్‌వీధి, పిళ్లారిగుడివీధి, వెల్‌కం సెంటర్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉండదు.



చిన్నదర్గావీధిలో..

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు వద్ద 8వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన లారీపై కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు పట్టణానికి చెందిన నవీన్ నెల్లూరు నుంచి శ్రీకాళహస్తికి వెళ్తుండగా మార్గ మధ్యలో నాయుడుపేట శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు వద్ద లారీ - మోటారు సైకిల్‌ను ఢీ కొనడంతో మోటారు సైకిలిస్టు నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఉన్నత వైద్య సేవలకై చెన్నైకు తరలించారు. ఈ ప్రమాదానికి కారణమైన లారీపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవినాయక్ తెలిపారు.

మన్నారుపోలూరులో ఆయుర్వేద వైద్య శిబిరం



ఉచిత ఆయుర్వేద శిబిరానికి హాజరైన రోగులు

సూళ్లూరుపేట : తిరుపతి ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ శనివారం మన్నారుపోలూరు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మన్నారుపోలూరు ఆమె స్వగ్రామం కావడంతో ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి పలువురిని పరీక్షించి ఉచితంగా మందులు సైతం పంపిణీ చేశారు. పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

పచ్చదనంపై అవగాహన ర్యాలీ

కొడవలూరు: నార్తురాజుపాళెంలోని వెంకటేశ్వరా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రతపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల వాడకం,పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, మురుగు నీరు వంటి అంశాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

సూళ్లూరుపేటలో చంద్రన్నబీమా అందజేత

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట కోళ్లమిట్టవాసి కె. కృష్ణయ్య మృతి చెందటంతో చంద్రన్నబీమా కింద అతని భార్యకు శనివారం 5వేల రూపాయలను అందజేశారు. తెల్లరేషన్‌కార్డులు ఉన్నవారు కేవలం 15 రూపాయలు చెల్లిస్తే వారికి 5 లక్షల రూపాయల వరకు చంద్రన్నబీమా ద్వారా అందుతుందన్నారు. కౌన్సిలర్లు మేడా అమరజ్యోతి, వాయులూరు సరసమ్మ, టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి, సీవో ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబీకులకు అందజేస్తున్న నగదు

'గంగాబత్తిన'కు ఘన సన్మానం

పెళ్లకూరు : మండల పరిధిలోని తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకుడు గంగాబత్తిన రామకృష్ణ ఆ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా ఎంపికకావడంతో బీసీ నాయకులు ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలతోపాటు శాలువాలను కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన భాస్కర్‌లతోపాటు తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కైకాలసంఘం అధ్యక్షులతోపాటు సభ్యులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.

టీడీపీ బలోపేతానికి కృషి : కోటంరెడ్డి

కొడవలూరు: మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేఖర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర తన మీద నమ్మకముంచి తెలుగుదేశం పార్టీ కొడవలూరు మండల అధ్యక్ష పదవి ఇచ్చారని చెప్పారు. వారి నమ్మకాన్ని వమ్ముచేకుండా మండలంలోని పార్టీ కార్యకర్తలందనీ కలుపుకొని ముందుకు వెళుతూ పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తానన్నారు.

నాలుగు ఆటోలు, రెండు మోటారు సైకిళ్ల స్వాధీనం

ఓజిలి : ఓజిలికి సమీపంలో జాతీయ రహదారిపై శనివారం స్పెషల్‌పార్టీ పోలీసులు జరిపిన దాడుల్లో నాలుగు ఆటోలు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్పెషల్ టీమ్ స్వాధీనం చేసుకున్న వాహనాలను ఓజిలి పోలీసులకు అప్పగించారు. జాతీయ రహదారిపై స్పెషల్ పార్టీ పోలీసులు జరుపుతున్న దాడులపై సమాచారం అందుకున్న వాహన చోదకులు హడలిపోయి జాతీయ రహదారి వదిలిపెట్టి పలు వాహనాలను ఆర్‌అండ్‌బీ రోడ్లమీదుగా మళ్లించారు.

సినిమాగైడ్

నాయుడుపేట

సీఎస్‌తేజ : జయ జానకి నాయక
మురారి : లై
శ్రీవెంకటేశ్వర : నేనే రాజు..నేనే మంత్రి

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి : ఫిదా
ఎన్‌వీఆర్ : నేనే రాజు..నేనే మంత్రి

నేడు ఉచిత వైద్యశిబిరం

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం తిమ్మాజికండ్రిగ గ్రామంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రినిటీ ఆసుపత్రి ఛైర్మన్ నాగూరయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకే శిబిరం ప్రారంభమై చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధులకు, ఎముకలు, కీళ్లు, సంబంధించిన వ్యాధులకు వైద్యసేవలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసీజీ, స్కానింగ్, రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఫ్లైఓవర్ వంతెన పక్కన అధ్వానరోడ్డు



అనాథరోడ్డు

సూళ్లూరుపేట : మనుషుల్లో అనాథలు ఉన్నట్లే రోడ్లలో కూడా అనాథరోడ్లు ఉన్నాయి. అందుకు ఈ రోడ్డే సాక్ష్యం. సూళ్లూరుపేట ఫ్లైఓవర్ వంతెన పక్కన ఉందీ ఈ రోడ్డు. సూళ్లూరుపేట హోలిక్రాస్ సెంటర్ వద్ద జాతీయ రహదారి నుంచి షార్‌కు వెళ్లే విక్రమసారాబాయి మార్గ్‌లో సాయినగర్ నుంచి కోళ్లమిట్ట వరకు ఈ ఫ్లైఓవర్ వంతెన ఉంది. రైల్వే గతంలో ఈ మార్గంలో రైల్వే గేట్ ఉండేది. షార్ ఫ్లైఓవర్ వంతెన నిర్మించడంతో ఈరోడ్డును వదిలేశారు. దాంతో ఈ రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. షార్‌కు వెళ్లేవారు, రైల్వే పట్టాలకు తూర్పు ప్రాంతానికి వెళ్లేవారు ఈ ఫ్లైఓవర్ వంతెనపై వెళ్తుంటారు. అయితే సాయినగర్ ప్రాంతం, నెర్రికాలువ గట్టుపై నివాసులు ఈ రోడ్డు ద్వారా గవండ్లవీధి మీదుగా పేట పట్టణంలోకి వెళ్తుంటారు. అలాగే ఈ వంతెన పక్కనే రైతు సేవాసహకారసంఘం ఉండటంతో మండలంలోని రైతులు ఎరువుల కొనుగోలుకు, రుణాలకు ఈ రోడ్డుపై వెళ్లాల్సి వస్తుంది. ఇలా ప్రజలకు ఉపయోగపడే ఈ రోడ్డును అటు షార్‌యాజమాన్యం, ఫ్లైఓవర్ వంతెన ఉన్నప్పుడు ఈ రోడ్డు మాకెందుకంటూ పట్టించుకోవడం మానేశారు. మున్సిపాలిటీ వారు ఈ మార్గం షార్ ఆధీనంలో ఉన్నందున దీనిబాగోగులు మా పరిధిలోకి రావంటూ వదిలేశారు. దీంతో ఈ రోడ్డు ఇలా అనాథరోడ్డుగా మారి అధ్వానంగా తయారైంది. చిన్న వర్షం వచ్చినా అడుసుతో కాలుపెట్టలేని విధంగా తయారైపోయింది. ఇలా ప్రజలకి ఇబ్బంది కలిగిస్తున్న ఈ త్రిశంకురోడ్డును మున్సిపాలిటీగాని, షార్ యాజమాన్యంకాని పట్టించుకొని మరమ్మతులు చేసి ప్రజల అవస్థలు తప్పించాల్సి ఉంది.

నారాయణమ్మా..వందనాలమ్మ!

● 8మందికి అవయవ దానం ● పుట్టెడు దుఃఖంలోనూ భర్త మానవత్వం ● ఆ కుటుంబానికి చేయూతనివ్వని ప్రభుత్వం



నారాయణమ్మ (ఫైల్)

దొరవారిసత్రం: ఆ కుటుంబం కడు నిరుపేద కుటుంబం... కాని వారి దొడ్డ మనస్సు ఎనిమిది జీవితాలలో వెలుగు నింపింది. పేదింటి ఇల్లాలు ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి అచేతనవస్థకు చేరింది. దీంతో ఆ ఇల్లాలి అవయవాలు దానం చేసి పదిమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఇంత విషాదంలోనూ భార్య అవయవాలను దానం చేసేందుకు భర్త అంగీకరించాడు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకకాలంలో 8మందికి అవయవ దానం చేసిన ఘనత కూడా ఆ ఇల్లాలిదే. ఆమె నారయణమ్మ... ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆ ఇల్లాలి గురించి అవయవ దానం దినోత్సవం సందర్భంగా మరోమారు గుర్తు చేసుకొందాం..!

అవయవ దాత నారాయణమ్మ.. ఈ పేరు జిల్లా ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండిపోయే పేరు. తాను తనువు చాలిస్తూ ఏక కాలంలో 8 మందికి తన అవయవాలను దానం చేసింది. జిల్లాలోని దొరవారిసత్రం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గడ్డం నారాయణమ్మ 24 ఏళ్ల పేదింటి ఇల్లాలు. భర్త వెంకటయ్య, కుమారులు జశ్వంత్(5), భానుప్రకాష్ (3)లతో ఉన్నంతలో సంసారం సాఫీగా సాగిపోయేది. ఈ క్రమంలో 2016 జూన్ ఒకటివ తేదిన ప్రమాదవశాత్తు నూతన నిర్మాణంలో ఉన్న తమ ఇంటిపైన దుస్తులు ఆరవేస్తూ చేపట్టు గోడ విరిగి నారాయణమ్మ కింద పడిపోయింది. తలకు బలమైన గాయమైంది. నెల్లూరులోని కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రిలో చికిత్సలు పొందిన నారాయణమ్మ అచేతనావస్థకు చేరిపోయింది. బ్రెయిన్ డెడ్ అయింది. బతికే అవకాశాలు లేకపోవడంతో ఆమె అవయవాలు దానం చేయాలని కిమ్స్ వైద్యులు నారాయణమ్మ భర్తకు నచ్చజెప్పారు. తన భార్య చనిపోతూ మరికొంతమంది జీవితాల్లో వెలుగులు నింపుతుందని భావించిన నారాయణమ్మ భర్త వెంకటయ్య అవయవాలదానానికి అంగీకరించారు.

8మందికి అవయవాల దానం

నారాయణమ్మ కుటుంబ సభ్యుల నుంచి పూర్తి అంగీకారం తీసుకున్న కిమ్స్ వైద్యులు 2016 జూన్ 3వతేదిన ఆమె అవయవాలను తీసి ప్రాణదానం చేసేందుకు సిద్ధమయ్యారు. రెండుగంటల పాటు ఆపరేషన్లు జరిపి ఆమె గుండె, నేత్రాలు, కిడ్నీలు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయాన్ని సేకరించారు. ప్రత్యేక బాక్సులలో ఉంచి గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలను ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా చెన్నైకి తరలించారు. కిడ్నీలు నెల్లూరులోని కిమ్స్‌లోని ఒక రోగికి, నారాయణ వైద్యశాలలో మరో రోగికి సమకూర్చారు. నేత్రాలను మోడరన్ ఐ ఆసుపత్రికి తరలించారు. ఇలా ఏకకాలంలో 8మందికి అవయవ మార్పిడి చేశారు. ఇది రాష్ట్ర చరిత్రలో తొలిసారి కావడం విశేషం.

● నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

అవయవ దాత కుటుంబాన్ని విస్మరించిన ప్రభుత్వం

8మందికి వెలుగు నింపిన ఆ పేదింటి ఇల్లాలి కుటుంబం మాత్రం నిత్యం విషాదంలో మునిగిపోయింది. అసలే నిరుపేద కుటుంబం కావడంతో కష్టాలలో ఉంది. భర్తకు చేదోడుగా ఉంటూ కుటుంబ పోషణలో భాగస్వామ్యంగా వ్యవహరించే నారాయణమ్మ లోటు తీర్చలేనిదిగా మారింది. అవయవ దాత కుటుంబానికి ప్రభుత్వం నుంచి సాయం అందలేదు. ఇద్దరు బిడ్డలను చదివించు కోవడం కోసం ఆటో నడుపు కొనే వెంకటయ్య కూలీపనులకు వెళుతు న్నాడు. పిల్లలను బాగా చదివించాలన్న నారాయణమ్మ కల కోసం దొరవారి సత్రంలోని ఓ కాన్వెంట్‌లో చేర్పించాడు. ఫీజులు కట్టేందుకు సైతం ఇబ్బంది పడుతున్నాడు. కొందరు దాతలు బియ్యం, పప్పులు ఇవ్వడంతో నారాయ ణమ్మ అంత్యక్రియలు జరిపించేశాడు. కోట్లు వెచ్చించినా దొరకని తన ఇల్లాలి గుండెను దానం చేసిన భర్త వెంకటయ్య బతుకు జీవనం కోసం దారి చూపించమని ప్రాధేయపడుతున్నాడు.



నారాయణమ్మ పిల్లలు

ఉద్యోగం ఇస్తే పిల్లలను కాపాడుకుంటా..



చనిపోతున్న నా భార్య మరో 8మంది జీవితాల్లో వెలుగు నింపుతుందని వైద్యులు చెప్పడంతో అవయవదానం చేశాను. ఆ సమయంలో వైద్యులు, ప్రభుత్వ అధికారులు చెప్పిన మాటలు ఏమీ నెరవేర్చలేదు. పేదవాడినైన తనకు ప్రభుత్వం చొరవ చూపి ఉద్యోగం ఇప్పిస్తే నా బిడ్డలను చదివించుకుంటాను. పిల్లలను మంచి విద్యావంతులను చేయాలన్నది నా భార్య కోరిక, అది నెరవేరాలంటే నాకు ఉద్యోగం అవసరం. ప్రభుత్వ పెద్దలు కరుణించాలి. నా బిడ్డలను ఆదుకోవాలి.

- గడ్డం వెంకటయ్య

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

దొరవారిసత్రం: మండలంలోని గొల్లపాళెం గ్రామంలో మసీద్ వీధిలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. నడి వీధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫీజ్‌క్యారియర్ పిల్లలకు సైతం చేతి కందే దశలో ఉంది. తరచూ మంటలు చెలరేగే ఈ ఫ్యూజ్‌క్యారియర్ వద్ద ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు హడలిపోతున్నారు. ఫ్యూజిక్యారియర్ వద్ద వైర్లు వేలాడుతూ, ఆ వైర్లకు ఫ్యూజ్ వస్తుండడంతో ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ఫ్యూజ్ కార్యరియర్ ఎత్తున్న పెంచాల్సి ఉంది. అలాగే వైర్లు కాకుండా, ఫ్యూజ్ క్యారియర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలి. వీలైతే ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామం చివరిలో ఏర్పాటు చేయాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు.



చేతికందే ఎత్తులో ఉన్న ఫ్యూజ్‌క్యారియర్స్

కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం



రాజారెడ్డిని అభినందిస్తున్న మాజీ ఎంపీపీ జయబాబు



టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతల అభినందన

నాయుడుపేటరూరల్ : తెలుగుదేశంపార్టీలో కష్టపడి పనిచేసేవారికి ఎల్లవేళలా సముచితస్థానం ఉంటుందని మాజీ ఎంపీపీ, ప్రముఖ పారిశ్రామికవేత్త పెసల జయబాబు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డిని శనివారం ఆయన అభినందించారు. తెలుగుదేశం పార్టీ అవిర్భావం నాటి నుంచి పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తుండటంతో అధిష్ఠానం గుర్తించిందన్నారు. అదేవిధంగా టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు, టీడీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, పనబాక గంగాధర్, కోటేశ్వరరావు, అవదానం సుధీర్, రత్నం తదితరులు ఉన్నారు.

దివ్యాంగురాలికి చేయూత

కొడవలూరు: మిక్కిలింపేట గ్రామంలో పదేళ్లుగా వరలక్ష్మి పోలియో వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకొన్న వికసిని ఫౌండేషన్ సభ్యుడు ఆ మహిళకు రూ. 4000 వేలు విలువ చేసే ట్రై-సైకిల్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వికసిని ఫౌండేషన్ సభ్యుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధ పడుతున్నారని అలాంటి వారికి సాయం చేసేందకుకు దాతలు ముందుకురావాలన్నారు.

వాటర్ టెంపో, ఆటో ఢీ

● ఇద్దరికి తీవ్ర గాయాలు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట సమీపం వట్రపాళెం క్రాస్‌రోడ్డు వద్ద శనివారం తెల్లవారుజామున ఓ వాటర్‌టెంపో ఆటో ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సూళ్లూరుపేట వైపు వస్తున్న ఆటో మన్నారుపోలూరు నుంచి వస్తున్న వాటర్ టెంపో ఢీ కొనడంతో ఆటోలో ఉన్న ఆలపాటి రాజ (50), ఎస్. బత్తెయ్య (25) లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్సల అనంతరం వీరిని తిరుపతికి తరలింపచేశారు.



తీవ్ర గాయాలపాలైన రాజ

ఆలయంలో రేపు కృష్ణాష్టమి వేడుకలు

మనుబోలు: ఈ నెల 14న నిర్వహించబోయే శ్రీ కృష్ణాష్టమి వేడుకలపై మండల యాదవ సంఘం శనివారం మనుబోలులో సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కోదండరామపురం కూడలి వద్దనున్న వైఎస్ విగ్రహం వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. యాదవ సంఘం సభ్యులు చెందులూరు శ్రీనువాసులు, ఓసూరయ్య, నలగర్ల వెంకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోర్టు పీఆర్ హెడ్ వేణుగోపాల్

ముత్తుకూరు: మండలంలోని రొయ్యలపాళెంలో మహాలక్ష్మమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆలయ శంఖుస్థాపన కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్టు పీఆర్ హెడ్ వేణుగోపాల్ పాల్గొన్నారు. అర్చకులు వేదమంత్రాల నడుమ హోమం జరిపారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు దువ్వూరు నిరంజన్‌రెడ్డి, తేజరెడ్డి, ధనుంజయరెడ్డి, వేణుగోపాలరావు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు లేకుంటే మానవ మనుగడ లేదు



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

వెంకటాచలం: మొక్కలు లేకుంటే మనిషి మనుగడ కష్టమని వెంకటాచలం అక్షర విద్యాలయ ప్రిన్సిపాల్ కుముద అన్నారు. పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు చేపట్టిన వృక్షో రక్షతి, రక్షితః కార్యక్రమంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రమంగా పెరుగుతున్న జనాభా వల్ల వారి అవసరాల కోసం చెట్లను నరికేయడం ఎక్కువైందన్నారు. తద్వారా వాయు కాలుష్యం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అందరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలన్నారు. అంతేకాకుండా మొక్కలను పరిరక్షించేందుకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. తమ విద్యార్థులు రానున్న ఆరు నెలల్లో 2 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు ప్రసాద్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కే పాఠశాలలో కృష్ణాష్టమి

వెంకటాచలం: సర్వేపల్లి ఎస్ఆర్‌కే ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు రాధా కృష్ణుల వేషధారణలు వేయించారు. కృష్ణుడి పుట్టుక, ఆయన చేసిన అల్లరిని, లోకానికి ఆయన ఇచ్చిన భగవద్గీత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు అనంతరం చిన్నారులు ఉట్టి మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దినేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పట్టికలు ఏర్పాటు చేయాలి

కావలిరూరల్: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్టికలు ఏర్పాటు చేయాలని టీడీపీ కావలి మండల ప్రధాన కార్యదర్శి ప్రళయకావేరి భాస్కర్ కోరారు. ప్రకాశం జిల్లా కందుకూరులో శనివారం జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాన్నారు. అనంతరం గుంటూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సాంబశివరావు, కందుకూరు జడ్పీటీసీ శ్రీకాంత్ చౌదరి సర్టిఫికెట్లు అందజేశారు.

ఇష్టారాజ్యంగా షేర్ ఆటోలు


అధిక లోడుతో వెళ్తున్న ఆటో

- ఆటోల దూకుడుకు బ్రేక్ పడేనా!?
- పెరిగిన పోలీసు దాడులు
- ఆగని ప్రమాదాలు

పొదలకూరు: మండలంలో జిల్లా రవాణాశాఖాధికారులు, పోలీసులు, ఆర్టీసీ అధికారులు వేర్వేరుగా దాడులు జరిపినా, ఉమ్మడిగా తనిఖీలు చేపట్టినా ఆటోల దూకుడుకు బ్రేక్ పడటం లేదు. ఆటోల ప్రయాణం ప్రమాదకరమని తెలిసినా పలువురు ఆటోల్లోనే ప్రయాణిస్తున్నారు. ఆటోల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది... అదే సమయంలో ఎలాంటి అర్హతలు, అనుమతులు లేనివారు కూడా ఆటో డ్రైవర్ల అవతారం ఎత్తుతున్నారు. ఫలితంగా ఎందరో రోడ్డు ప్రమాదాల్లో బలైపోతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన పదిలో ఆరు ప్రమాదాలు ఆటోల వల్లే ఏర్పడినవే ఉంటున్నాయి. లైసెన్సులు లేకపోవడం, డ్రైవర్ల నిర్లక్ష్యం, పరిమితిని మించి ప్రయాణికులకు ఎక్కించుకోవడం లాంటి కారణాలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయే వాళ్లు కొందరైతే... కాళ్లు చేతులు పోగొట్టుకునే వాళ్లు మరెందరో. మండలంలో సుమారు 300 ఆటోలు ఉన్నాయి. మండలంలోని అన్ని పల్లెల నుంచి నాలుగైదు ఆటోలు పొదలకూరుకు రాకపోకలు సాగిస్తుంటాయి. చుట్టుపక్కల మండలాలైన చేజర్ల, కలువాయి, రాపూరు, సైదాపురం, మనుబోలు, నెల్లూరురూరల్, వెంకటాచలం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పొదలకూరు మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ ఆటోల్లో సగం మందికి పైగా లైసెన్సులే లేవంటే అతిశయోక్తి కాదు. ఆటో డ్రైవర్లలో 25 శాతం మంది 15-17 ఏళ్ల మధ్య ఉన్న వారే. చిన్న వయస్సులోనే ఆటో డ్రైవర్లగా మారడానికి వివిధ రకాల కారణాలు కనపడుతున్నాయి. ఆర్థిక పరిస్థితుల్లో కొందరు. పాఠశాలల్లో, కాలేజీల్లో చదివే విద్యార్థినులకు ట్రాప్ చేసేందుకు మరికొందరు ఆటో స్టీరింగ్ పట్టుకున్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం, ముగిసే సమయాల్లో అక్కడ పరిశీలిస్తే ఆటోల బాగోతం బయట పడుతుంది. అభం..శుభం తెలియని ఆడపిల్లలను ఆటో డ్రైవర్లు ప్రేమ పేరుతో మోసం చేసిన ఉదంతాలు గతంలో చాలానే ఉన్నాయి... అధికారుల దాడులు జరిగే సమయాల్లో కొన్ని మాత్రమే పట్టుబడుతున్నాయి. దాడుల సమాచారం అందుకున్న ఆటోల డ్రైవర్లు అడ్డదారుల్లో రాకపోకలు సాగిస్తూ తప్పించుకుంటున్నారు. స్థానిక రామ్‌నగర్ సెంటర్‌లో ఈ వారంలో మూడు సార్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు జరిపారు. అయితే అనుమతులు లేని కొన్ని వాహనాలు మాత్రమే పట్టుబడ్డాయి.. మిగిలినవి తప్పించుకొని తిరుగుతూనే ఉన్నాయి. రవాణాశాఖ నిబంధనలను కఠినతరం చేసినా ఆటో డ్రైవర్లు మాత్రం లెక్కలేనట్లు ప్రవర్తిస్తున్నారు. ఒక ఆటోలో డ్రైవర్‌తో కలిసి నలుగురు మాత్రమే ప్రయాణించాల్సి ఉంది. అలాంటిది ఒక ఆటోలో 15 నుంచి 20 మంది దాకా ప్రయాణిస్తున్నారు. స్థానికల పోలీసులు ప్రత్యేకించి ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు, ఆటో డ్రైవర్లకు తగు సూచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ప్రమాదమని తెలిసినా..

ఎమ్మార్ టీకాల లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

- డీఎంహెచ్‌వో వరసుందరం

ముత్తుకూరు: జిల్లాలో మీజిల్స్-రూబెల్లా టీకాల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని డీఎంహెచ్‌వో వరసుందరం తెలిపారు. ముత్తుకూరు పంచాయతీ చలివేంద్ర గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 50 శాతం పైగా చిన్నారులకు ఎమ్మార్ టీకాలు వేశామన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంత వెనుకబడి ఉన్నామన్నారు. ఈ ప్రాంతాల్లో అవగాహన పెంచి వంద శాతం లక్ష్యం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కాలనీలు, దళితవాడల్లో పర్యటించి అందరికీ టీకాలు వేసేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. చలివేంద్రలో జ్వరాలు అధికంగా ఉన్నాయన్న గ్రామస్థుల ఫిర్యాదుతో గ్రామంలో పర్యటించారు. ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని కోరారు. జ్వరాలు తగ్గేంతవరకు చలివేంద్రలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారి శశికళకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వరసుందరం

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బిట్రగుంట: బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీలోని గిరిజన కాలనీకి చెందిన దేవరకొండ చినపెంచలయ్య కూతురు ఏప్రిల్‌కు 14 సంవత్సరాలు నిండాయి. కావలి రూరల్ మండలం రుద్రకోటకు చెందిన పాలకీర్తి మోహన్‌రావు కుమారుడు రమేష్‌కు ఈ నెల 16న వివాహం జరగనున్నట్లు సమాచారం తెలియడంతో శుక్రవారం ఏనుగుల బావి గిరిజన కాలనీలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తల చేత మొదట విచారణ జరిపి పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాత జిల్లా చైల్డ్ వెల్ఫైర్ అధికారి విద్యా, స్థానిక సర్పంచ్ ఏలూరి శేషయ్య, తిప్ప పోలీసులు బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని సూచించారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

తోటపల్లిగూడూరు: మండలంలోని నరుకూరు గ్రామ పంచాయతీలో ని శ్రీసాయి ద్వారక మందిరంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కర్త గట్టుపల్లి అనీల్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు గట్టుపల్లి శివకుమార్, గుడుపల్లి గోపాలకృష్ణశర్మ, గొబ్బిళ్లపాటి పవన్‌కుమార్‌శర్మ, ఈదర పవన్‌కుమార్‌శర్మ, రెంటచింతల పూర్ణచంద్రశేఖర్‌శర్మ, చామర్తి గోపాలకృష్ణశర్మ, ఈదర రాధాకృష్ణశర్మ, గట్టుపల్లి శ్రీధర్‌శర్మ, అడిదం అరుణ్‌సత్యసాయి కుమార్‌శర్మ పాల్గొని వేదమంత్రాల మధ్య సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు సాయంత్రం 6గంటలకు శాంతి కల్యాణం నిర్వహించారు. రాత్రి 8గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తూ గ్రామోత్సవాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు గట్టుపల్లి అనీల్‌శర్మ, శివకుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


యాగం నిర్వహిస్తున్న వేదపండితులు


భక్తులకు అన్నదానం

ఆంధ్రజ్యోతి వెంకటగిరి
ఆదివారం, 13 ఆగస్టు 2017
13
వెంకటగిరి । రాపూరు । బాలాయపల్లి । డక్కిలి । సైదాపురం । కలువాయి

ఎర్రచందనాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

డక్కిలి : విలువైన ఎర్రచందన వృక్షసందను కాపాడుకోవాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుపతి ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ అధికారి రామకృష్ణ తెలిపారు. శనివారం ఎర్రచందన వృక్షసంపదపై అముడూరు గ్రామంలో టెలివిజన్ ప్రదర్శనతో స్థానికులకు అవగాహన కల్పించారు. వృక్షాల పరిరక్షణపై గ్రామస్థులకు వివరించారు. ఎర్రచందనం తరిస్తుంటే సమచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారి మాదవరావు, సిబ్బంది మస్తాన్, మౌలాలి పాల్గొన్నారు.

స్కూల్‌పై విద్యుత్ తీగల తొలగింపునకు చర్యలు

వెంకటగిరి: వెంకటగిరి రూరల్ మండల పరిధిలోని పాలకొండ సత్రం గ్రామంలోని పాలకొండ సత్రంలోని ప్రాథమిక పాఠశాలపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశించారు. ఆ మేరకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులను పట్టి పీడిస్తున్న విద్యుత్ తీగల సమస్యను ఆదివారం పరిష్కరించేందుకు ట్రాన్స్‌కో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ తీగల తొలగింపు సందర్భంగా పాలెంకోట ఫీడర్ కింద ఉన్న పాళెంకోట, లాలాపేట, సోమసానిగుంట, పాలకొండ సత్రం, మొక్కలపాటు, దాచెరువు, టీబీ కండ్రిగ, సిద్ధవరం, ఆర్ఎస్ కండ్రిగ 9 గ్రామాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ జయకృష్ణ తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

పరీక్షల నిర్వహణ పరిశీలన



పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఎంఈవో

వెంకటగిరి: పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు పాఠశాలల్లో ప్రతి శనివారం నిర్వహించే కెరీర్ ఫౌండేషన్ పరీక్షల నిర్వహణను ఎంఈవో వెంకటేశ్వర్లరావు పరిశీలించారు. పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఆర్వీఎం ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ రెండు పాఠశాలల్లో 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకునేందుకు ఈ పరీక్షలు ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికి ఈ వారంతో సహా 8 వారాలు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో విద్యార్థులకు వచ్చే మార్కుల ఆధారంగా విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఆయన వెంట మండల కో-ఆర్డినేటర్ పార్థసారథి తదితరులు ఉన్నారు.

విద్యార్థి గణనపై జిల్లా కో- ఆర్డినేటర్ సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కో-ఆర్డినేటర్ సుధాకర్

కలువాయి : విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న విద్యార్థి గణనపై శనివారం ఎస్ఎస్ఏ సహితవిద్యా జిల్లా అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ యు.సుధాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జిల్లా విద్యాశాఖ ఇచ్చిన 568 మంది పిల్లలపై సర్వే నిర్వహించగా వారిలో బడిలో నమోదు-159, వలసలు-121, వయస్సు పైబడిన వారు -196, మరణం-6, వయస్సు తక్కువ వారు-7, ఇతర ప్రదేశాల్లో చదివే వారు-34, వివాహమైన వారు- 15, బడి బయట పిల్లలు-29, అసలు గ్రామంలో లేనివారు-1గా సర్వేలో తేలినట్లు ఆయన వివరించారు. ఈ నివేదికను ఈనెల 16వతేదీ నాటికి జిల్లా విద్యాశాఖకు పంపాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ యానాదయ్య, సీఆర్పీలు నాగేశ్వరావు, శ్రీహరి, మహేష్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, ఆనంద్, ఏవీ. కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మార్ వ్యాక్సినేషన్

- 7.23లక్షల మంది చిన్నారులు లక్ష్యం
- 5,784 కేంద్రాల ద్వారా టీకాలు

నెల్లూరు (వైద్యం) : జిల్లాలో ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులను నివారించే ఎంఆర్ టీకా కార్యక్రమం జోరుగా సాగుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులలోనూ చిన్నారులకు ఈ టీకా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో జరుగుతున్నది. 2020 నాటికి పల్స్‌పోలియో తరహాలో ఈ రెండు వ్యాధులను నిర్మూలించేలా పథకాన్ని కేంద్రం రూపొందించింది. గత ఏప్రిల్‌లో తొలి విడతగా ఐదు రాష్ట్రాల్లో ఈ టీకాను అందుబాటులోకి తెచ్చింది. రెండవ విడత ఏపీతో పాటు ఎనిమిది రాష్ట్రాల్లో దీన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో ఆగష్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ టీకాను వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనికి అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ ఈ టీకా కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతుంది.

- 2.50 లక్షలకు చేరిక

జిల్లా వ్యాప్తంగా 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులు 7.23 లక్షల మంది చిన్నారులు మీజిల్స్, రుబెల్లా టీకాకు అర్హులుగా వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. వీరందరికీ టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ లక్షాన్ని సాధించేందుకు కలెక్టర్ ముత్యాలరాజు పర్యవేక్షణలో వైద్య శాఖతో పాటు విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూశాఖ, ప్రత్యేక చర్యలు తీసుకున్నాయి. దీనికి అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 2.50లక్షల మందికి పైగా చిన్నారులకు ఈ టీకాను వేశారు.

- 5,784ల కేంద్రాల ద్వారా అమలు

దాదాపు నెలరోజులపైగా అమలు చేసే ఈ ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకా అమలు కోసం జిల్లా వ్యాప్తంగా 5,784 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రాలలో మొత్తం 23వేల మందికిపైగా ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో పర్యవేక్షణలో ఈ టీకాలను అమలు చేస్తారు. 1928 సూపర్‌వైజర్లు వీటిని పర్యవేక్షిస్తారు. ఒక్కో కేంద్రంలో నలుగురు సిబ్బంది ఈ టీకాలను అమలు పరుస్తారు. ఇప్పటికే జిల్లాకు 8.30లక్షల డోసుల వ్యాక్సిన్ చేరుకోవడంతో వీటి పంపిణీ వేగంగా జరుగుతోంది. అన్నీ కేంద్రాలకు ఈ వ్యాక్సిన్‌ను పంపిణీ చేస్తున్నారు.



విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

గుర్తించిన చిన్నారులకు టీకా వేస్తున్నాం

గుర్తించిన ప్రతి చిన్నారి మీజిల్స్, రుబెల్లా టీకా తప్పనిసరిగా వేయించుకునేలా ప్రత్యేక కృషి చేస్తున్నాం. ఈ రెండు ప్రాణాంతక వ్యాధులు తమ చిన్నారులకు రాకుండా వెంటనే ఈ టీకాను ఉపయోగాన్ని గుర్తించాలని పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాం. ప్రస్తుతం స్వచ్ఛందంగా తల్లిదండ్రులు తమ చిన్నారులకు టీకా వేయించుకునేందుకు ముందుకు వస్తున్నారు.

- డీఎంహెచ్‌వో డాక్టర్ వరసుందరం



పెంచలకోన ముస్తాబు

రాపూరు: పెనుశిల లక్ష్మీనృసింహ క్షేత్రంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలకు శ్రీవారి ఆలయం ముస్తాబవుతోంది. కృష్ణాష్టమి సందర్భంగా శేషవాహనంపై స్వామివారు కృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 9గంటలకు నవకళశ స్నపన తిరుమంజనం, సాయంత్రం 5గంటలకు ఉట్టి మహోత్సవం, రాత్రి 7గంటలకు శేషవాహన సేవజరగను న్నాయని ఆలయ ఈవో శనగవరం శ్రీరామమూర్తి తెలిపారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశామని వివరించారు.

రాపూరులో..

రాపూరు మద్దెలమడుగు సెంటర్‌లోని కృష్ణమందిరం, డిగ్రీ కళాశాల సమీపంలోని కృష్ణమందిరాలు కృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబయ్యాయి. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నాట్లు నిర్వాహకులు ప్రకటించారు.

దేవునివెల్లంపల్లిలో వైద్య శిబిరం

డక్కిలి : మండలంలోని దేవునివెల్లంపల్లి గ్రామంలో శనివారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెయిన్‌బో, బొల్లినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పెద్దఎత్తున రోగులు వైద్యసేవలు పొందారు. వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు ఎన్‌టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ విజయభాస్కర్ తెలిపారు. ఈ వైద్యశిబిరానికి 209 మంది రోగులు హాజరయ్యారు. ఈ శిబిరంలో జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, ఆసుపత్రి సలహాకమిటీ ఛైర్మన్ చెలికం భాస్కరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని పల్లె ప్రగతి

- కనీస వసతి కల్పనలో కానరాని ముందడుగు
- పట్టించుకోని అధికారులు
- అవస్థల్లో ప్రజలు

వెంకటగిరిటౌన్: మండలంలోని పంచాయతీల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి తయారైంది. గ్రామాల్లో కనీస అవసరాల అందించడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. అభివృద్ధి ఛాయలు కనుచూపు మేరలో కనిపించలేదు. కనీసం పారిశుధ్యం లేక పల్లె ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వచ్చిన వర్షల కారణంగా పారిశుద్యం క్షీణించి చాలా మందికి విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మంచి నీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు తీసుకోకపోవడంతో వీధుల్లో మురుగు ప్రవహిస్తోంది. పలుచోట్ల కనీసం వీధిదీపాలు వెలగడం లేదు. ఇటీవల వచ్చిన 13, 14 ఆర్థికసంఘం నిధులు వచ్చినా అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇటీవల 22అంశాలలో తమ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అవి అమలకు నోచుకోలేదు.

మొక్కుబడిగా పనులు..

గ్రామాల్లో కార్యదర్శుల పాత్ర కీలకమైంది. అయితే వారు మొక్కుబడిగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సినవారు సొంత పనుల్లో నిమగ్నమై ఉన్నారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల పాలన గాడిలో పడుతుంది. అది జరిగేనా అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపైన నిలిచిపోయిన వర్షపు నీరు

మంచినీటి సమస్యలపై దృష్టి పెట్టాలి

గ్రామాల్లో మంచినీటి సమస్య ఉంది. పాలకులు దృష్టి పెట్టాలి. కనీస వనరులు లేక అవస్థలు పడుతున్నాం.

శ్రీనివాసులు

పారిశుధ్యం క్షీణించింది

పంచాయతీల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. సర్పంచులు మారిన మార్పు రాలేదు. అనేక చిన్న చిన్న సమస్యలు కూడా ఎవరూ పట్టించుకోవడం లేదు.

- నాగరాజు

పర్యవేక్షణలో ఉంచాం

మండలంలోని 72గ్రామాలను పర్యవేక్షణలో ఉంచాం. సమస్యలను వెంటనే పరిష్కరించేందు అధికారులు చొరవ తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

- ఎంపీడీవో నాగమణి



పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

రాపూరు: రాపూరు మాదవ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుడి విగ్రహం ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు రాధాకృష్ణ వేషధారణలో అలరించారు. ఉట్టి మహోత్సవం కోలా హలంగా నిర్వహించారు.

నేడు అమ్మవారికి ప్రత్యేక పూజలు

గూడూరు(రూరల్): నేడు గూడూరు గ్రామ దేవత తాళమ్మకు ప్రత్యేక పూజలు, పల్లకీ సేవ వైభవంగా నిర్వహించనున్నట్లు తాళమ్మ దేవస్థాన పాలక మండలి సభ్యులు తెలిపారు.

ఆర్టీసీ వేళలు

వెంకటగిరి నుంచి..

- శ్రీశైలంకు రాత్రి 7.30
- హైదరాబాద్‌కు రాత్రి 7.00
- బెంగళూరుకు రాత్రి 10.30
- తిరుమలకు ఉదయం 4.30, 6.00, 7.15, 3.00, 4.00, 5.00గంటలకు

రాపూరు నుంచి..

- హైదరాబాదుకు సాయంత్రం 5
- చెన్నైకు ఉదయం 5.30
- విజయవాడకు ఉదయం 6.45, మధ్యాహ్నం 1.30గంటలకు
- బెంగుళూరు రాత్రి 8 గంటలకు

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని: లై
జ్యోతిమహల్: నేనే రాజు నేనే మంత్రి
భ్రమరాంబ : జయ జానకి నాయక

రాపూరు

శ్రీనివాసమహల్: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వరమహల్: జయ జానకి నాయక